శ్రీ

బహుళాశ్వచరిత్రము.

అనునీప్రబంధము

దామరల వెంగళభూపాలవిరచితము.

(సరస్వతీపత్రికనుండి పునర్ముద్రితము)

మొదటికూర్పు 500.

కాకినాడ:

సరస్వతీముద్రాక్షరశాల.

1906.

రంకుశోపాఖ్యానము దీని ననుసరించెను. ఈతఁడు గ్రంథాంత గద్యమందును వంశావతారమునందలి పద్యములయందును విశేషముగఁ బ్రభుత్వముఁ గనఁబఱచుకొనియెను.

మాకీగ్రంథము తప్పులకుప్పలతో నిండిన తాటియాకుల ప్రతియొకటిమాత్రమే గోకివాడ నివాసులగు మ॥రా॥ మంచికంటి గున్నారావుగారి మూలముగా దొరకినది. అందలియొక్క పద్యమేనియుఁ గవితావాసనయు నాంధ్ర గీర్వాణభాషా వివేకంబును లేనివారు చదువుటకు వలను గాకున్నయది. కొన్నిచోట్ల నట్టివారికిని దుర్లభములైన ఘట్టములుగలవు. అయినను నాభాగములు మాస్వశక్తికొలఁది సంస్కరించితిమి. కాని తెలియనిచోట్ల దిద్ది మాకవిత్వముమాత్రము చొనుపకయాభారమును జదువరులకే వదలినారము. అర్థజ్ఞానము లేని లేకరులు వ్రాసినచో నెంతయుత్తమ గ్రంథముల గతి యేనియునిట్టిదేయగును. కావుననే “యూహదెలియంగల లేఖకపాఠకోత్తముల్ దొరకినఁ గాకయూరకకృతుల్ రచియింపుమటన్న శక్యమే” అని పెద్దన్నగారు నుడివిరి. ఏవెట్టిమొట్టి వ్రాతయో యొక ప్రతివ్రాయుట చేతనే కదా ఖిలమైపోకుండ బయటఁబడుటకుఁ గారణమయినది. కావున మేమాలేకరి నభినందించుచునేయున్నాము. ఈగ్రంథమును సంపాదించి మాకిచ్చిన మ॥ గున్నారావుగారికిఁ గృతజ్ఞులము.

ఇట్లు

శ్రీ కో. రామచంద్ర వేంకట కృష్ణ రావు,

శ్రీసరస్వతీ పత్రికాధిపతి.

శ్రీరస్తు.

బహులాశ్వచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీమద్భూమితనూభవాకబరభూశ్రీమంత సీతాలలం
తీముక్తామణిపేరివిత్తునకు జ్యోత్స్నాకాంత కాంతిచ్ఛటా
భూమంబుం బయిఁజిల్కఁ దళ్కునునుఁజూపు ల్పొంచు శ్రీరాముఁడీ
దామర్లాన్వయవేంకటాద్రివిభునిన్ ధన్యాత్ముఁగాఁ జేయుతన్.

చ. వసుధను నింపుగా నజభవప్రియ మావరయుక్తిఁ గాంచి తా
నసదృశలీల రాజగురుఁ డౌ జనకు న్వెలయింపఁజేసి యా
య్యాసమశరాత్మసంభవసమూహల్ప్రగుణం [illegible]
రసకరవేంకటాద్రి విభురత్నగృహంబున నిల్చి గాపుతన్.

శా. దుర్గాధ్యక్షుఁడ వైతి విష్ణుడణిమాదుల్గాంటి వే మందు నా
శీగ్గాధ ల్వచియింప నేరిచెద మోౘ్ఛ్రీకంత యంచు న్మను
ల్గర్గాదుల్గిరిపుత్రి పెండ్లి నన వేడ్కం జూచు చూడ్కం గను
న్భర్గుం డాహవభీము వేంకటమహీపాలున్ దయాశీలునిన్

చ. అమరనదీసమేతకమలాస్త్రభవారుచి శీతభూధరా
త్తమరమణీయనీలజలదద్యుతివైఖరి వెల్లదీవిపై
నమరిన సింధురాజతనయాధిపదీపితదీప్తి మీఱుచున్
రమణుని యర్ధదేహమున రంజిలు గౌరి శుభంబు లీవుతన్.

శా. వాణీపాణివిపంచికాకలకలక్వాణాప్తికిం జొక్కి వా
క్ప్రాణేశుం డెద వీణకాయ కుచవిభ్రాంతి న్నఖంబొత్తి బ్ర
హ్మాణీహాసముఁ గాంచి కచ్ఛపిసమాఖ్యం దానిపైఁ బ్రాయు గీ
ర్వాణజ్యేష్ఠుఁడు ప్రోచు వేంకటనృపప్రద్యుమ్ను నెల్లప్పుడున్.

మ. జగము ల్మెచ్చ విపంచి మీటితివి నీసంగీతసాహిత్యము
ల్పొగడ న్నేర్చునె యొక్కరుండు కఠినంబు ల్తత్పరీపాకము
ల్మగఁ డొక్కింత యెఱుంగ సేర్చు నను బ్రహ్మాణీసు సద్భక్తికి
న్నగుచుం బయ్యెదఁ జక్కఁజెక్కికొను వీణాపాణిఁ బ్రార్థించెదన్.

మ. నిజవంతప్రసవంబు హస్తమధుపోన్మేషంబు హారావళీ
భుజగవ్రాతలతాసమేతము మదాంభోవారమారందము
న్భుజశాఖాశ్రుతిపత్రము ల్లక్షఫలంబుం గల్గి సొంపొందు నా
గజరాజాననకల్పభూజమొసఁగుం గల్యాణసాఫల్యమున్. ౭

చ. తిరముగ వింట వేవెలుఁగుదేవునిఁ గన్గొని వట్టియాస ని
ర్భరముగ నేగి చేఁగడిమిఁ బట్టిన లావరి నేలచెల్వకూఁ
తురిచెలువంపు తేనియొనతుందుడు కెల్లను దీర్చినట్టి యా
కటువలిపట్టి నాడుమదిఁ గల్గినకోరిక లెల్ల నీవుతన్ 8

సీ. ఘననాకుభవభుజంగప్రయాతం బెన్ని శుకతాతబింబసంశుద్ధి వొగడి
యలకాళిదాసుని యార్యసన్నుతిచేసి దండి వంశస్థవృత్తము గణించి
యిలమయూరకుమారు లలితసంగతి మెచ్చి బాణపుష్పితలతఁ బ్రస్తుతించి
భవభూతి శశికళాభాసురత్వం బెన్ని మఱి ధనంజయువసుమతి నుతించి
ప్రౌఢిఁ గాంచు కవిత్రయీప్రణవమహిమ, సార్వభౌముని పృథ్వి భాస్కరునికాంతి
భీమమత్తేభబలమును సోమహరిణి, నటుల నమరేశ్వరుని వజ్రపటిమఁ దలఁతు. 9

సీ. శబ్దదరిద్రుఁడై శారదాభ్రముఁబోలుఁ బ్రాసంబు విడిచి సంత్రాసిఁ బోలు
నపహృతాన్యాలంక్రియతఁ దస్కరునిఁ బోలుఁ బృథులార్థదూరుఁడై పేదఁ బోలు
విగళితౌజస్కుఁడై పగలింటి నెలఁబోలు నవిదితధ్వనికుఁడై చెవిటిఁబోలు
పద్యావభిజ్ఞతాభంగిఁ బంగవుఁ బోలు భిన్నమాధుర్యుఁడై పిప్పిఁబోలు
ముక్తసూక్తప్రసాదుఁడై మూర్ఖుఁబోలు, జీర్ణపాదతనదియోర చెట్టుఁబోలు
లుప్తసముదాయభావుఁడై లోభిఁబోలు, సుకవివాసరధవదివాంధకవి కుకవి. 10

ఉ. అంగడియంగడిం దిరుగులాడుటకుం బలువిత్తు లిష్టతిం
బొంగుచుఁ గాసుగప్పరకుఁ బోవుచుఁ బెక్కుపదార్థముల్ గ్రహిం
పంగొఱగాక రోఁతలకుఁ బాల్పడి బిట్టుడికింప వ్రోఁత లె
ల్లంగను కూరగాయకవుల న్సరకించుక సేతురే కవుల్. 11

మ. ఉపమానైపుణిఁ గాళిదాసు లఖిలార్థోత్పాదనాభారవు
ల్సుపదస్థాపనరూఢి దండికవిరాజు ల్జాతివార్తారళో
ర్వ్యపదోజ్జృంభణశబ్దగుంభనక శ్రీనాథులే కాక యే
కపదభ్రామ్యదసంప్రదాయకవులా ఘూర్ణింప మాబోఁటులన్. 12

వ. అని యిష్టదేవతాప్రణుతియు సుకవిసంస్తుతియుఁ గుకవినిరాకృతియుం గావించి

బహులాశ్వచరిత్రప్రబంధనిబంధనంబు సేయసమకట్టి యున్నచో నొక్కనాఁడు
మదీయస్వప్నంబున. 13

సీ. అలమించు నలయించు కళనించు దుష్పటిఁ గట్టువాఁడు బలీంద్రు మెట్టువాఁడు
వక్రంబు నక్రంబు చక్రంబుచేఁ ద్రుంచు కరమువాఁ డసురభీకరమువాఁడు
కందంబు చందంబు నందంబు గావను మేనివాఁడు భవంబు లేనివాఁడు
లలిఁ గ్రమ్ము వెలిదమ్ములను జిమ్ము కనుదోయి వాలువాఁ డవనిజ నేలువాఁడు
తేజరిల్లెడు నక్కల తేజివాఁడు, చూపులను భక్తులకు పిదు ల్బాపువాఁడు
రామభద్రుండు కారుణ్యరససముద్రుఁ డావరంబున నిట్లని యానతిచ్చె. 14

ఉ. దామరవేంకటప్రభువతంసుని వెంగళభూప మాపయున్
శ్రీమెఱయంగఁ గృష్ణకథఁ జెప్పితి విప్పుడు నీదుతండ్రియున్
స్వామికభక్తుఁ డాతనికి మాకును భేదము లేదు గాన నీ
వామహిమాఢ్యు పేర బహులాశ్వచరిత్రముఁ జెప్పు మొప్పుగన్. 15

క. అని పలికి చనిన మేల్కని, మనమపు డానందరసనిమగ్నముగా న
జ్జనకుఁ డగు వేంకటేంద్రుని, యనఘుని వంశావతార మభివర్ణింతున్. 16

క. ధునిఁ గనియె స్ఖలితయయు, నిక్కనిఁ గొనియె న్ఫణిఫణామణీఘృణి ఘుసృణా
ప్తిని మనియె న్మునిపెండ్లికిఁ, బనివినియె న్హరిపదంబు భవ్యము గాదే. 17

క. ఆచరణాంబుజమున నా, రాచరణాచరణచలితరాజన్యుఁడు వా
చాచణయాచకఖేచర, నైచికి శ్రీపాదమనుజనాథుఁడు పుట్టెన్. 18

క. శ్రీపతి పదపద్మమున ఘృ, ణాపటిమ జనించి పద్మనాయకమణియై
ధీపాండితి నేపారిన, శ్రీపాదప్రభున కబ్బనృపతి జనించెన్. 19

క. ఉబ్బఁడు లిబ్బులు గలవని, రెబ్బఁడు రిపురాజుఁ గాని రేఖలవలరా
యబ్బఁడు పరభామినికై, యబ్బఁడు శ్రీపాదజుని యబ్బఁడు ధాత్రిన్. 20

క. అబ్బనృపాలాగ్రణికిం, బిబ్బోకవతీవతంసబిసరుహవిశిఖుం
డిబ్బలియుఁ డనఁగ నీవుల, నబ్బలి యన ధర్మనృపతి యతఁడు జనించెన్. 21

శా. కర్మణ్యావనబద్ధకంకణుఁడు కంఖాణాశ్వరింఖావళీ
ద్దుర్మత్తద్విపదుత్కరుండు కరుణాధుర్యుండు ధైర్యాఘనా
భర్మాహార్యము నీతికార్యమురభిత్పర్యంక మార్యాప్తుఁ డా
ధర్మక్ష్మాపతి ధర్మమర్మవిదుఁ డేతన్మాత్రుఁడే ధారుణిన్. 22

క. అధర్మనృపతి కుధరము, హాధృతి వెలిగోటిబిమ్మయప్రభుసత్పు

శ్రీతన్వి వెంగళాంబిక, గాధానిధి ధర్మపత్నిగా నుతికెక్కెన్. 23

వ. ఆవెంగళాంబికయందు. 24

సీ. వరదయాదాక్షిణ్య వరదయాదవభర్త వరదయాధీశ్వరవజ్రపాణి
యంగలాటకళింగవంగలాలితకీర్తి వెంగళాధిపపంచవిశిఖమూర్తి
రఘుమ్మయానకరవాసమ్మగయాస్యవిరోధి తిమ్మయావనితలాధీశమౌళి
దీనయాచకచయాధీనయాచ్ఞవితీర్ణి కోనయాఖ్యనృపాలకువలసఖుఁడు
నలుగు రుదయించి రరవిందవంపసాన, నాంబుజంబులబలెనె ధర్మాధిపునకు
పట్టి ధర్మధురీణుఁగు ధైర్యాంబుధులకు, దాశరథు లాచతుర్యగాధీశు లెనయె. 25

క. వారలలో వెంగళనను, ధారమణుఁడు ధాత్రియేలె ధాటీపటహో
దారధణంధణనిధ్వని, ధారంధర్యాద్రిదావధానద్రిపుఁడై. 26

సీ. తనపదాతిశయంబు తనపదాతిశయంబుకరణి నాళీకసంగతి నటింపఁ
దనసువృగ్గరిమంబు తనసువృగ్గరిమంబుగతిఁ గౌముదీప్రసంగంబు నిలుపఁ
దనవిగ్రహోన్నతి తనవిగ్రహోన్నతికైవడి నసమాస్త్రకలన దెలుపఁ
దనకరస్ఫురణంబు తనకరస్ఫురణంబు ప్రఖ్యాతి నగరవైభవము పూనఁ
బరిఘవిల్లుశరద్విపత్సరివృషప్ర, గాఢభుజపీఠకురశాఖికాభిదావి
ధాకత్రీరకుఠారికాంధగ్మజుండు, నృపతిదామర్ల వెంగళోర్వీధరుండు. 27

సీ. వనధిజ యొనవచ్చుఁ దనగృహశ్రీయన్నకరమున కందిచ్చి మురియకున్న
సతిఁ బ్రతి యనవచ్చుఁ బతి మాఱుమాటాడి సవతికిఁ గ్రిందయి వనయకున్న
వాణి నీ డనవచ్చు వరుమొగంబున వ్రేలియును బెక్కుబాసలుఁ గొనకయున్న
నింద్రాణి సరివచ్చు నెలమిమైఁబలుగాకివగలబిడ్డని గని వగవకున్న
నచలగతిపూర్ణచాపమితానులాప, సుస్థిరప్రాభవంబుల సొంపుమీఱు
వెంగళక్షోణిపాలు నర్థాంగలక్ష్మి, యైన లక్ష్మాంబికాపయోజాక్షి కరయ. 28

ఉ. శర్మసునుండ్రు వెంగళరసాతలభర్తకు లక్ష్మమాంబకున్
ధర్మనృపాలమౌళి వరదప్రభుచంద్రుఁడు వేంకటేంద్రుఁడుం
దిర్మలశౌరి నల్వురు జనించిరి శ్రీహరిబాహులట్ల చా
తుర్ముఖవక్త్రిముఖ్యలెఁ జతుర్నిగమంబులచంద మొంపఁగన్. 29

శా. ధర్మానర్మవిధిజ్ఞభావవిలసద్గాత్రీ బుధశ్రేణికా
శీర్మర్యాదలు గన్న దామరల మాశ్రీవేంగళేంద్రాత్మభూ
ధర్మానాయనిపూర్ణ సాయని సుహృద్గానంబు వర్ణించనో

ధర్మాత్మాయని జాలయాచకులు గాథల్గాథను మ్రెత్తురే. 30

మ. శరదంబై శరదంబుదద్యుతరుచ్యంబై జితాఖండల
ద్విరదంబై మురదర్పభేదిచరణద్వీపిన్యుదారప్రభా
వరదంబై వరదంతివైరి బలె తేనస్వాంగ శేంద్రాత్మభూ
వరవక్షోవరదర్పకార్జితయశోవ్యగ్రంబుదగ్రంబగున్. 31

క. దామరల వేంకటేంద్రుం, డేమఱఁడు మురారిచరణహితవిస్ఫారణం
బేమఱఁడు వితరణంబున, సామరసన్నాహశత్రుసంహరణమునన్. 32

క. వేంగళవిభు తిమ్మప్రభుఁ, డంగజనిభుఁ డధికసుబలభుఁ డహిమాంశునిభుం
డంగత్రిలింగవంగక, ళింగంబుల నీడుజోడు లేరు వదాన్యుల్. 33

మ. భయవిభ్రాంతి విజాపురీశుఁ డరిగాం బన్నాలకు న్మల్కయుం
బయిఁగోవం బడిమొన్ని జామం చనియె న్మక్కాపురక్షోణికిన్
గయకు న్వెళ్లుడె నాగరానగరభూకాంతుం డు దామర్ల తి
మ్మయదంతావళఘోటికాభటసముద్యద్ధాటిసామాన్యమే. 34

చ. తనుజ యైనలోకహితధర్మవిశంకట వేంకటాంబికం
గదనకిరీటి యాచవిభుకస్తురిరంగనృపాలవర్యుఁ డిం
పొదవ ధరించి కాంచె విభవోజ్జ్వలు రంగయయాచభూవరు
న్విదితగుణాఢ్యు సింగపృథివీవరచంద్రుని నక్కమాంబికన్. 35

సీ. ఉత్తరమల్లూరి యొద్దదావలపాప విభునిగొట్టిననాఁటి విజయకలన
తిరుమలచేరిధాత్రిని మన్నెరాజులఁ బాఱఁద్రోలిననాఁటి బాహుబలము
చెంగలిపట్టువీక్షించి లగ్గలుపట్టి యాక్రమించిననాఁటి విక్రమంబు
పాలెంబుకోట వెల్పట నాజి యతిరాజు జరగఁజేసిననాఁటి శౌర్యపటిమ
మున్నె తోపూరు జగ్గరాణ్ముఖులనెంచి, మధురదొర చెంజిమన్నీని మదమడంచి
తిరిచెనాపలిచోఁరదోలు తేజముగల, మేటి వెలిగోటి యాచనిసాటిగలరె. 36

క. ఈమన్నీలం గనుకాం, తామణిపుట్టినిలు దానధర్మదయాల
శ్రీమహిమల పుట్టిల్లఁట, దామర్లాన్వయముఁ బొగడఁ దగదే ధాత్రిన్. 37

ఉ. ఏచతురుండు సాటి మనయేచనృపాలుని మేనమామ యు
ర్వీచిరకీర్తి దామరలవెంగళభూవిభు వేంకటాద్రి హే
మాచలధన్విమామ ధృతి నంగజుమామ రుచి న్వితీర్ణిఁ బ
ద్మాచణవక్షుమామ యభిమన్యునిమామ గుణాగుణాదులన్. 38

సీ. అంచ తేజీ నెక్కి యాడు వాగ్బింబోష్ఠిఁ దాతసాతి యటంచు బాతులాడు
నచ్ఛప్రసూనగుళుచ్ఛకల్పకవల్లి నంబనోద్భవయంచు నవ్వులాడు
భోగీంద్రశయనాంఘ్రిభూతవాహినిఁ బితామహుని చెల్లెలటంచు మఱియుఁ గేరు
శుభ్రాంశులోనున్న సుధఁ గాంచి జనకమాతృసహోదరి యటంచుఁ దెగడఁ జూచు
దామరల వేంగళక్షమాధవవతంస, నందనుఁడు వేంకటక్షమానాథచూళి
ధేనుధనధాన్యకన్యకాధికవదాన్య, తానియతిఁ గొన్నయసపుబిత్తరి ధరిత్రి. 39

సీ. కడలుద్రొక్కఁగనిమ్ము వెడలుటల్దింతుఁబో యలపరాంగనపొందుఁ దలఁపకున్న
వలకులోఁగఁగనిమ్ము వెలకు రానిత్తుఁబో యలపంది దగఁ జెంది నిలువకున్న
వలసిన ల్లాడనీ కలసి వఱలంతుఁబో బహుభుజంగిక్రీడఁ బరఁగకున్నఁ
గూర్మి వేఁడ్లాడనీ పేర్మినాటింతుఁబో తిరుకుళంబులవారిఁ బొరయకున్న
ననుచుఁ గరిఁ గిరి ఫణిఁ గూర్మమును వ్యజించి, ధరణితరుణీశిరోమణి తరణితేజు
దామరలవెంగళక్షమాధవతనూజు, భోజనిభు వేంకటక్ష్మాబిడౌజుఁ జేరె. 40

సీ. దాని యన్మాట మాత్రమె కాని వివరింప దెసలకుఁ జేచాచు దిగ్గజంబు
ఘనసంపదల నింపు గనునమటయు కాని నేలదున్నక తినుఁ గోలభర్త
పడగలెత్తెన నెడు ప్రఖ్యాతియే కాని గాలివట్టించు నాగకులనేత
కచ్ఛపేశ్వరరూఢిఁ గాంచి మించుటె కాని యానుఁబానీయంబు లాదికమఠ
మేటినిడ కేటిసౌకర్య మేటిభోగ, మేటికూర్మియటంచు నాపాటి రోసి
దామరల వేంగళక్షమాధవవతంసు, వేంకటేంద్రునిఁ జేరె నుర్వీసధూటి. 41

సీ. అలరోహిణేయగుర్వనఘద్యుతుల మంచు ప్రోదినీధారివాహరుచి మించు
తారకోదారసత్కాంతిపూరముఁ జించు విశదాబ్జదీధితి వెస హరించు
నతనుశరద్యోతు లనిశంబును జయించు నమరనాగేంద్రధామము హసించు
పంచాస్యశోభాప్రపంచముఁ ద్యజియించు దారదార్ఢ్యులమీఁద నీరసించు
బలశశిసురాశ్వనృపరౌప్యభసితపద్మ, దరకుసుమకాశశేష దిగ్దంతిసింహ
శంభుఘనసారవాణులు జంటలైన, సరియె వేంకటఘనుకీర్తిజాతఘృణికి. 42

సీ. శ్రీసతీశ్వరవాహభాసురశ్రీఁ గేరి కమనీయశరజాతగరిమమీఱి
వెలయు ననంతభావిద్రుమాభలఁ బోరి శుచిభానువైఖరిసొంపుదేఱి
రమణీయతరమహారజతకాంతులఁ జీఱి గౌరమణిశ్రేణిసారెదూఱి
హంసమండలసముద్యద్దీప్తిఁ బొల్పారి హరిచక్రవిస్ఫూర్తి నలముఁ గోరి
ధాత్రిఁ దనకీర్తి తారుణ్యధామమహిమ, రహివహింపంగ మించుసంగ్రామభీము
వేంగళేంద్రుని వేంకటోర్వీలలాము, భాగ్యసుత్రాము సన్నుతింపగవశమె. 43

నవగ్రహరత్నరసనిధానసీసము

పద్మరాగార్కప్రభాభయానకమయి హిమకరతారాద్భుతము ఘటించి
నీలాప్త గురుచక్రనిభశౌద్రగతిమించి శంఖవజ్రోత్తమోజ్జ్వలితనవ్వి
విద్రుమాళిముకుంపవీరకేతువు మీఱి కుంపతారామందగోపమూని
రక్తాంగవరపుష్యరాగబీభత్సమై కవివిదూరజనూత్రకచ్ఛపాసి
వక్త్రరుచులను గరుణించి వసుధ వెలయు, తనప్రతాపయశంబులఁ దనరువిబుధ
నుతమహాపద్మ గోమేధికతరళశ్రస, గంగశృంగారుఁ డగు వేంకటాద్రివిభుఁడు. 44

గీ. దామరల వేంకటప్రభుదారమణులు, గుణధరణి యయ్యమాంబిక గురువమాంబ
కేసమాంబికయును సతులుల్బాసమాన, లై సమాఖ్యానిధానంబు లైరి జగతి. 45

సీ. తనసహోదరునభ్యుదయమునకు మొగంబు ముడుఁచు పద్మినులపొం దెసానసేని
నధిపుపై సుమనోమయాంబకవ్రాతంబు నించ నల్లునిఁ బ్రతిష్ఠించ దేని
గలహంబె కూడుగా మెలఁగెడు దేశద్రిమ్మరి పట్టి ఘాతకత్వంబు మాన్ప నేని
దను నుద్ధరించు భూదారునీశుని డించి బలవంతులను గూడఁ దలఁచ దేని
శ్రీసతిసతిసరస్వతిక్షితియువతినిఁ, బ్రతియనఁగవచ్చు నాజగన్నుతచరిత్ర
కనుచు సాధ్వులు వినుతింప నవని వెలయు, ననుపమగుణావలంబ శ్రీయయ్యమాంబ.

సీ. అలరులకొలఁకుఁగా నన్నదమ్ములకుఁ గయ్యంబిడు సత్యసత్యయె తలంప
విభునితో నేకీభవించియు నతనిపై జలము మాన్పనిసతి సతియె యరయ
నగ్రజుఁ డొప్పని యతివంచకునికి నాలయిన సుభద్ర భద్రయె గణింపఁ
బతిసమ్మతింపని వ్రత మొనరించు సుశీల సుశీలయె క్షితి మతింప
ననుచు వారల చర్యల నపహసించి, సకలబంధు జనంబులు సన్నుతింపఁ
దనరుఁ బతిభక్తి నలయరుంధతి యనంగ, భవ్యగుణపేటి గురువమాంబావధూటి. 47

చ. స్థిరమతియైన యయ్యమకుఁ జెన్నమహీశుఁడు కేసశౌరియున్
హరితరుణీసమానగురువాంబకు వెంగళభూమిభర్తయున్
వరదనృపాలమౌళి మఖవప్రమదాసమ కేసమాంబకున్
గిరిధృతికృష్ణధీరుఁడు జనించిరి కల్పకపంచకం బనన్. 48

సీ. తనభుజాభుజగప్రతాపానలమునకుఁ బ్రత్యర్థికీర్తి పారదము గాఁగఁ
దన ధాటికారటత్పటహాగర్జ కరాతిపార్థివావళి హంసపటలి గాఁగఁ
దనగంధసింధురోత్తమముల కరిమస్తకంబు లంబుజకోరకములు గాఁగఁ
దనపదాంగదపురందరనీలమణికి విద్వేషిభూషణములు తృణము గాఁగ

ఎఱులు దామర్లవంశపావనచరిత్రుఁ, డామానకిరీటి యర్థిదైన్యాంధతమస
భాస్కరుఁడు శోభమానయశస్కరుండు, చెన్నభూపాలుఁ డరిరాజసన్నుతుండు.

శా. ఘోరాజిం దన తేజిఁదోలి విమతక్షోణీతలాధీశులన్
నారాజిం దెగటార్చి వీరభట సన్నాహంబుతోఁ జేరు నా
నారీజాగజమస్తమున్నఱకి నానావస్తువుల్గొన్న యా
నారీజాలమనోజు దామరల చెన్నక్ష్మాపు నెన్నందగున్. 50

గూఢపంచమ సీసము.

చాపారిజయధైర్య సత్కృపాధర్మము శరజారిధరహారిస్ఫురణమించ
ఘనకీర్తిధామవాక్కాంతిగాంభీర్యము ల్సన్మిత్రగురురత్నసరణి మెఱయ
వితరణనైర్మల్య విభవధీపితృభక్తులభ్రగంగేంద్రాత్మజాఖ్యానమర
బలభూతిశాంతిరూపపరాక్రమంబులు మరుపేశ్వరకుమారమహిమ వెలయ
మహినిఁ జెన్నొందు నాహిమక్ష్మాధరేంద్ర, మలయనగమధ్యమహితభూమండలాధి
పత్యనిత్యశుభావాప్తిఁ బ్రణుతికెక్కు, వేంకటేంద్రుని చెన్నభూవిభువరుండు. 51

సీ. ఇనచంద్రములుగాని యినచంద్రములుగారు జోడు సుధామయశోమహిమల
నచలేశ్వరులుగాని యచలేశ్వరులుగారు సరి సమున్నతధైర్యశౌర్యములను
గోపవృషుల్గాని గోపవృషుల్గారు పురుడు దయాగణ్యపుణ్యములను
జనకమనుల్గాని జనకమనుల్గారు సాటిసన్నయకృత్యసత్యములను
నేఘనునకనఁ బొగడొందు నాఘనాఘు, నస్ఫురద్దాననిమ్నగాన్వహావివాహ
నిరుపమానంద సన్మాననీయవనధి, వేంకటేంద్రుని చెన్నభూవిభువరుండు. 52

సీ. తనకీర్తి విధునిరీతినిఁ బోల్పఁగనుటనో కలశవారాశితోఁ గలసి మెలఁగుఁ
దనసాంద్రధామంబు తరణితీ రగుటనో ద్వీపాంతరంబులఁ దిరుగుచుండుఁ
దనవిక్రమము జిష్ణునను పుసమనుటనో యెపుడు సుధర్మాప్తి నింపుగాంచుఁ
దనయీగి సురభిచందమున వర్తిలుటనో సుమనోమనోహారస్ఫురణమించు
ననుచు జను లనుదినమును వినుతిసేయ, రాయసింహాసనసముద్ధరణధురీణ
శ్రీదామర్ల వేంకటక్షితితలేంద్ర, తనయుఁ డైనట్టి చెన్నభూధవుఁడు వెలయు. 53

సీ. చేగలవాఁ డంచుఁ జెప్పులవింటయే కాని నాగేంద్రునకు సువర్ణంబులేదు
కాంచనకటకంబు గలవాఁడనుట కాని గతిలేనివాఁడు నగప్రభుండు
కోలముల్మత్స్యాలు గూర్చునంటయ కాని కిటిపాలంబున గింజగ్రొటకదుగు
ఘనసరంబులవాఁడు కమఠుం డనుట కాని శిశుపోషణకె చింతసేయుచుండు

ననుచువారల దిగనాడి యవనికన్య, సకలవైభవసుత్రాము సార్వభౌము
దామరలవేంకటాద్రీంద్రతనయసోము, చెన్నభూపాలు భుజపీఠిఁ జెన్నుమీఱె. 54

సీ. మునుమున్న యేరాజు మున్నలిబైళ్ళను వేలూరిలింగభూవిభునిఁ గొట్టెఁ
బంచవన్నియడాలు వట్టించె నేరాజు పరవీరభద్రేభపటలి రెబ్బి
ధీరతఁ బూషలాతూరిలో నేరాజు శాత్రవబలముల సంహరించె
శుక్రవారమునాఁడె చొరఁబాఱి యేరాజు పాండీనిబలముల భంగపఱచె
నతఁడు సామాన్యుఁడే దామరాన్వవాయఁ, కలశవారాశిపూర్ణరాకాశశాంకుఁ
డనఁగ గడికోటమల్లశుభాంకయుతుఁడు, వేంకటేంద్రునిచెన్నభూవిభువరుండు 55

మ. పరిఘాశాథగభీరతోన్నతులచే బల్లాయిడిం జెందియుం
దరియం జాలరు పన్నగామరు లన న్నాభసిల్లునాదిప్రవ
ప్రరము న్వేలురిరాజధానిని దృణప్రాయంబుగాఁ గొన్నయ
న్నరనాథాగ్రణిఁ జెన్నభూపమణి నెన్నన్ శక్యమే యేరికిన్. 56

క. ఇలవెలయు నేచభూవరు, చెలియలి నల యక్కమాంబఁ జెన్నక్షోణీ
తలపతి పరిణయమయ్యెం, జలనిధిసుతఁ బెండ్లియైన శౌరియ పోలెన్. 57

ఉ. శ్రీసతిగీము దామరలచెన్ననృపాలునిసోదరుండు మా
కేసన కీర్తివాసనలకేసరి కేసరి సౌరనిమ్నగా
గ్రేసరి యాసరిద్వరధరించిన మేటియు వాగ్వధూటి ము
క్ష్మాసరి యాసరీసృపజగత్పతియున్ ధరలోన నెన్నఁగన్. 58

సీ. చదువుపద్యమునఁ దా సంఘటించిన శంక కవికోటులకు జిగుర్గండి గాఁగ
గమకింపఁ దాఁ గడకంటఁ జూచినచూడ్కి హస్తినీశ్రేణికి నలుగు గాఁగఁ
గలని కేతేరఁగాఁ గనిపించుహుంకార మరులకుఁ జంద్రోదయంబు గాఁగ
నవరసంబులకు దానిన దానజాలంబు సరసులకును నైన వరవ గాఁగ
గురువమాంబామణీగర్భశరధిశుభ్ర, కరుఁడు ప్రతిపాదనప్రథాధరితకల్ప
తరుఁడు వేంకటభూజానితనయపంచ, శరుఁడు దామర్ల వేంకటేశ్వరుఁడు వెలయు. 59

సీ. తనమేధచక్రి దాదంభసంభ్రమమున మెండొడ్డు కుండలిఁ గుండలించుఁ
దనప్రతాపము తిర్యగనుపమఘృణికైతవమున భానుని భువి వైచి విడుచుఁ
దనదానపటిమంబు వనహాపరణమిషోద్ధురత నైె నుడుపతిఁ దుడుపుపెట్టుఁ
దనకీర్తితమి చతుర్థప్రహారవ్యాజగతిబుభుక్షువర్గము గ్లపి పెట్టుఁ
దనగుణము వెట్టులేఖిక వశచెలంగ, నొక్కయొక్కకచోటుల నుక్కుమిగిలి

విబుధవిబుధాధిపతి గాఁడె వేంకటేంద్ర, సుతుఁడు దామర్ల వేంగళక్షోణిధవుఁడు 60

సీ. బహులాబ్దములవాఁడు మహిదారతిలకంబు చేలత్రోవక్కుడులనె జిగిఁదొలంకె
ఘనవర్ణములవాఁడు గహ్వరీధరమౌళి కప్పుగండెములనె గరిమ దొరలె
ద్విరదనంబునవాఁడు కరియూధనాథుండు మురిపెంపు నడలనె మురువుపడలె
ముసలిదై తనువాఁడు మును సరీసృపనేత తెలిగోరసిగలనె తెలివి గలఁగె
రదకవృద్ధులలోఁ బెద్దమొదల కమఠ, మూర్మికలనేగొనబు వారి నెల్లనను మ
వసుధ దామర్ల వేంకటేశ్వరకుమారుఁ, బంచశరనిభు వేంగళప్రభువరించె. 61

సీ. సత్కులంబును సుప్రజము గొన బుధజాల మునకిచ్చి క్రమ్మఱఁ గొనెడువాని
తను వేఁడు సుమనఃప్రభునికక్కిఁ గైకొని పీడుకు పీడొదవించువాని
సర్వజ్ఞుఁ డగునాత్మసఖునకు దుర్వర్ణ మగువాస మొసఁగిన యట్టివాని
గోత్రవర్గములచేఁ బత్రము ల్గొని యప్పు లిచ్చుటకై చరియించువాని
రాజు రారాజు చెలియును రాజరాజు, ఘనుఁడునను టెట్టులంచు నకారణోప
కారముగ నర్థ మొసఁగునధీరతతికి, మనుజమాత్రుండె వేంగళక్ష్మావరుండు. 62

మ. కలనైనం దర మింత పూనకడకింకై యొగ్గఁ డొక్కింత క్షో
కలు బంగారముచేసికోఁ బదికినం గాంచింగరంబస్తిగా
నిలకుం దెల్పఁగఁబోఁడు కంచివరదుం డెట్లోపు దామర్ల వేం
గళభూనాయకు వేంకటాద్రివరదక్ష్మానాథుతోఁ బోలఁగన్. 63

శా. కృష్ణాగౌతములం బ్రసిద్ధములు లోకిబాంధవప్రోద్భవా
కృష్ణాకారనికారణప్రకటములు కృష్ణార్వగర్వచ్ఛిదల్
కృష్ణాపదరదోర్ధరాభిమతము శ్రీవేంకటాధీశు మా
కృష్ణాధీశ్వరుకీర్తిచంద్రికలు చంద్రీభూతఖద్యోతముల్. 64

క. ఈపుత్రులఁ గను వేంకట, భూపాలకుఁ డతఁడు వెలయుఁబుడమిని నుద్య
చ్చాపలతారోపళతా, టోపహతారాతిభుజపటుప్రాభవుఁడై. 65

క. ఏతాదృశశుభచర్యున, కాతతభుజశౌర్యనమమహౌదార్యునకున్
నాతాశన జాతాసన, జాతాభినవప్రతాపచాతుర్యునకున్. 66

క. సంధాభృగునందనునక, బింధనగంధసహబంధుహితతేజోని
ర్గంధితగంధాంధరిపు, స్కంధావారాంబునిధికిఁ గవిసేవధికిన్. 67

క. శ్రీలక్ష్మీపతి సేవా, శీలునకున్మదవిపక్షశిక్షణకలనా
లోలునకుపదయాళునకు, వ్యాలూరీపురపతికి నవారితధృతికిన్. 68

క. జడరాశిగభీరునకు, న్బడబానలకీలసదృశబాహుమహునకున్
గడిగోటమల్లబిరుదున, కుడుపరివృఢకీర్తితతికి నూర్జితమతికిన్. 69

క. ఘోరమహోవారమహో, దారమహోన్నతవిరోధిహతిచణునకుమం
దారవనీగౌరవనీ, హారవనీ వంచికీర్తిహారగుణునకున్. 70

క. నాభాగనిభున కంబుజ, నాభాగమబోధధుర్యునకు దశదిఙ్నా
నాభాగతతయశస్సు, నాభాగరిమాతిశయున కధికజయునకున్. 71

క. ఆంధ్రధరానాథునకుం, రంధ్రీపాంచాలునకుఁ గరకృపాణాలగ
త్కంధ్రపరిపంధిపార్థివ, రంధ్రితదినమణికి మతిధురంధరఫణికిన్. 72

క. కోర్గొండసింహబిరుదున, కర్కప్రతిబింబభుజమహఃప్రకరునకున్
గర్కశరిపుహృత్యాతికి శుభో, దర్కునకు న్వేంకటాద్రిధరణీపతికిన్. 73

క. కామితఫలదాయకునకు, రామామదనునకు దానరాధేయునకున్
దామగలవేంకటేంద్రసు, ధీమందారునకు వారిధిగభీరునకున్. 74

వ. ఆభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన బహులాశ్వచరిత్రం బనుప్ర
బంధరత్నంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

ఉ. శ్రీశుకయోగిఁ గన్గొని పరీక్షిదిలాతలభర్త కర్తయౌ
దాశరథిం దలంచి పరతత్త్వముఁ గన్న ఘనుండు శత్రుశా
లాశనశౌర్యశాలి బహులాశ్వుఁడు తచ్చరితంబుఁ జెప్పవే
దేశికచంద్రమా యనఁగఁ దెల్పఁదొడంగె మహర్షిహర్షియై. 76

క. ఆహవమోహావశంవద, బాహావబలభటము మిథిల పధిలంబగు శ్రీ
గేహంబై భూదేవీ, దేహంబై తగు విదేహదేశములోనన్. 77

క. ఆవీడు దనకువేలుపు, దావీఁడు ధరాపురాళిఁదలఁతురె యనుచుం
దావీడుభోగవతినిసు, ధావీడున్నతయశఃప్రతాపోజ్జ్వలమై. 78

సీ. ఆప్రోలివిప్రాళి యాగశతప్రీతి నందింప విధి శతానందుఁ డయ్యె
నవ్వీటినృపకోటి యసురక్షితికి సేనఁ జేర్ప నింద్రుఁడు సునాశీరుఁ డయ్యె
నాయూరిబేహారి హావణించు పొత్తు బేరపుఁగల్మి యక్షుఁ డర్థపతియయ్యె
నాగ్రామవాలి ప్రేమహాలమొసంగినఁ బ్రలంబధ్వంసకుఁడు సీరపాణియయ్యె
నచటఁ జదువంగ గీష్పతి యయ్యె జీవుఁ, డచట గణియింప హేమశైలమరనమరి
యచటిపూఁబోఁటుఁబుష్పాస్త్రుఁడయ్యె మదనుఁ, డచటినిధి విధివసుమతియయ్యె జగతి

మ. ఉడుమార్గంబున నిర్గమించుశశిలో నున్నట్టి న్యగ్రోధముం

గడిగొమ్మంచుఁ బెకల్పఁబోయి కిరణౌఘంబు ల్వాయిం గ్రమ్మసన్
గడలంచుం గడలన్వడిన్వడల శుండాదండముం ద్రిప్ప న
య్యెడ నప్పట్టనదంతికిం దొలఁగురాత్రీశానుఁ డెప్పట్టునన్. 80

చ. సగతులువట్టి వెంటఁ బరిచారకులేగి హయంబు మించిపో
జగతి ఖురాగ్రము ల్వడమి జాడ యెఱుంగక వాజివేగముం
దగిలెదనంచు వెన్జను సదాగతి కొట్టునఁ బోవునబ్భటు
ల్పగలిటి కందుకోంధ్రు త్రుటిఁ బాఱుచు నిల్చిన తత్పురాశ్వమున్. 81

ఉ. పంటవలంతి యల్లుదొరపట్టము మట్టినచిత్రశాటి యిం
టింటను లేనిప్రాణులుఁ గయి గ్రఘువీరజపౌత్రదామకం
బంటనిదేహధారులుఁ బురారిధనుర్ధమనప్రచండు పే
రింటను బిడ్డఁ బిల్వనిశరీరులుఁ జొప్పడ రప్పురంబునన్. 82

చ. తనపురి ముందు క్రిందుపడదన్న నగడ్తకుఁ దేలికొంచు వే
చనియెదనంచు నమ్మిథిలఁ జక్కఁగఁ జుట్టి పురారిచాపము
ర్దనచణునత్తవారినగరం బని యెంచి హితుండపోలెఁ గా
చినపలునోటిచిల్వ యనఁ జెల్వగు వజ్రపుఁగోట పీటికిన్. 83

మ. నగరీసౌధశిఖాపధూమధురగాన శ్రీద్రవద్రత్ననీ
రగణం బాత్మశిరోగృహం బవియ గీర్వాణీతతుల్యాన క్రీ
దుగృహాధోగతుఁ డిందుఁ డైందవశిలాతోయంబుగాఁ దన్పెరిం
గిగణించు న్సరిగూడుమేత నడుచక్కిం బాడ నక్కొమ్మలన్. 84

. కన్నులజిగి చన్నులబిగి, వెన్నులయొగి కప్పుగుప్పు విప్పంగొప్పల్
వన్నెలనగవు న్నెలమొగ, మున్నెలఁతగముల్గను గ్రబ్భుమెచ్చఁ బురిన్. 85

ఉ. అందఱు మందగామిను లొయారులు తేటమిటారి కత్తియల్
చందురుకావిమోవి పలుచందనఫుందుక మొందు నందపుం
గెందలిరాకుబోఁడులు శుకీపికవాణులు కంజపాణు లిం
దిందిరవేణులెందున ననింద్యలు చందనగంధు లప్పురిన్. 86

ఉ. కట్టినకోకఁ గట్ట దొకకాంతయు నెక్కవధూలలామయు
న్బెట్టినసొమ్ముఁ బెట్ట దొకభీరువుఁ బూసిన పూఁతఁ బూయదొ
క్కెట్టెఁడుచీర లంగజుఁడు వెట్టినఁ బిల్చినవానిఁ బిల్వర
ప్పట్టనపణ్యభామినుల భాగ్యమె భాగ్యము భోగ్యవస్తులన్. 87

సీ. తొడనిగ్గులకు రంభ తోడ్తోడఁ దలవంప శశిరేఖ నొసలికి సగముగాఁగ
దరహాసమునకుఁ జంద్రకళ వెల్వెలఁబోవ నెమ్మోమునకుఁ గలానిధి కృశింప
మునుతిలోత్తమ మించుముక్కుతేటకు వాఁడ హేమ మెచ్చుగ నెమ్మెయికిఁ గరంగఁ
దతబాహుల కనంగలతిక కొండలు వ్రాక నరిది మాఘుల కింత హారిణి బెదర
ఫలముఁ గొని పల్లవావళిఁ బాసిపోక, యలఁతిగాక పలుకఁబోర కెలమివిడక
పడక వన్నియదరుగక పచ్చఁదనము, వీగక నలంవసులకుంద్రు వేశ్యలచట. 88

సీ. వెలయాక విరిబంతి వెలఁది దాఁచఁగ నేల యది హెచ్చు మీబొంట్ల కబ్బ బెట్లు
కొన్న మేమేకాక యున్నవారల కౌను యింటియతండు నీకంటె భోగి
యటులైనఁ బచరించి యంగళ్ల నిడనేమి యంటినొందక రొక్క మంపిరొక్క
రాలెక్క కిన్నడి యీలేమె వెలయెంత వేడుక కెవ్వేట వెలయుఁ గలదె
యనుచుఁ బౌరుల యుత్తరంబునకుఁ దగిన, నర్మగర్భోక్తులాడి మనంబుఁ గరఁచి
చల్లప్రొద్దున నరవిరుల్సరులు గట్టుఁ, దలిరుఁబ్రాయంపుఁ గొమ్మమొత్తంబులచట.

క. అన్నగరిం బహులాశ్వుం, డెన్నఁ గరిష్ఠప్రతిష్ఠ నేలు యశోవి
చ్ఛిన్నకరికంధరుండై, పన్నగరిపురాట్తురంగపదభృంగంబై. 90

సీ. అపరంజిగవిసెన త్రిపురాపహారిచాపంబున కెవ్వానిభవనభూమి
యర్థాంగలక్ష్మి యింద్వర్గమూర్ధసుర్విదారి కెవ్వాని యుత్సంగశిశువు
ప్రజ్ఞానరుచిదాత్రి బాదరాయణకుమారునకు నెవ్వాని నిదోషపధిషణ
ప్రాంచత్కుటీకోటి ప్రాణినేత్రాంబురుడ్ద్వయము లెవ్వాని కూటస్థమణికి
నిట్టి మహిమల మహినహి కెక్కినట్టి, జ్ఞానజనకుని వంశరత్నంబు నూత్న
కీర్తినరకేసరివిజిత కార్తికేయు, జనకుఁడనమించు బహులాశ్వజనకనృపతి. 91

సీ. పితృశిక్ష కొప్పక వెలయుప్రహ్లాదుండు పోరువెట్టనియట్టి నారదుండు
తనశక్తిఁ వోఁజేసికొనని వసిష్ఠుండు రతిఁ బగల్గొనని పరాశరుండు
కాశికాఖండోక్తిఁ గైకొని వ్యాసుండు జనకహృద్వృత్తి నొత్తనిశుకుండు
పారణ కొకనిఁ ద్రిప్పని యంబరీషుండు పెరుమాళ్ళవిడని విభీషణుండు.
హరిచరణచింతమఱనిరుక్మాంగదుండు, పృథులగురుధిక్కృతికిఁగాని భీష్ముఁడతఁడు
శౌరిపదభక్తిలేనిభూజానిమగఁడు, తగఁడు బహులాశ్వమదిరాశ్వ పొగడ నొగడ. 9

క. అతనికిఁ బురోహితుండగు, శ్రుతదేవుఁడు మఖముఖాన్న శుచిరుచిపరిపా
లితదేవుఁడు నతజీవుఁడు, స్తుతభావుఁడు రచితనందసుతసేవుఁ డిలన్. 3

మ. శతభానుప్రతిభానుమూర్తి, గిరిజాజీవేశజూటీతటీ

యుతసూనప్రతిమానకీర్తిం బహుళాశ్వోర్వీవిభుండా బుధప్రగో
హితభావ స్తుతభావశాలి శమభూ యిష్టప్రతిష్ఠాగతిన్
శ్రుతదేవక్షితిదేవమౌళి తగువిష్ణుధ్యానపర్వణ్ణుండై. 94

ఉ. ఆసుజనసుతుండు బహుళాశ్వుఁడు కాశ్యపి నేలనొక్కపున్
వ్యాసవసిష్ఠకుత్సభృగువత్సపరాశరముఖ్యతాపసా
గ్రేసరులేగుదెంచి నృపకేసరిచే సుమపూజలొంది త
ద్భాసురభక్తి కుల్లమునఁ బొంగుచు నిట్లని రందఱుం దగన్. 95

ఉ. చక్కలరాజ వీగి మధుసూదనపాద సరోజపూజలం
దక్కవగాని మేటి బలితాతవు ధాతవుహృద్యవిద్యలం
జక్కఁదనంబున న్మొదటిచక్కరవిల్తుఁడ వీడుజోడు నీ
కొక్కని విన్న కన్న ప్రజయుం గలదా బహుళాశ్వభూపవం. 96

ఉ. ఇంటికిఁ దోడితెచ్చి తనియించితి పూజల కల్మికల్కివా
ల్గంటికి గంటెగట్టుదొరఁ గన్గొనవచ్చిన భాగ్య మిచ్చటం
గంటిమి మేమటంచుఁ దెలగంటిదశాయనివంటి రాజము
క్కంటి నుతించి ద్వారవతిఁ గాంచుటకై చని రమ్మునీశ్వరుల్. 97

చ. చని మునికోటి తేఁటి యెలజవ్వనిపాటలు గాడ్పుటాటలుం
బనుపడు పూవుఁదోటలను పాటలగంధులు వెల్చు పేటల
న్వనరుహరాగహాటకకవాటలసద్ద్యుతిఁ గన్నకోటలం
దనరిన ద్వారకానగరి ద్వారముఁ దూఱి పురంబుఁ జూచుచున్. 98

ఉ. అక్కడ నొక్కగందవొడియంగడిఁ దొల్లి సుమాపణంబు లీ
చక్కినమర్చినారు గిరిజాప్రియసూతికి తొంటిరీతి గా
దెక్కుఁడు వైభవంబు పరమేశ్వరు గోపుర మీపురంబునం
జుక్కలఁ జూచె బచ్చులఁ జూపిరొ యచ్చటిగచ్చుటోవరుల్. 99

మ. ఇదిగో సాత్యకిమేడ క్రీడిసదనం బీ బ్రాహ్మణశ్రేణిఁ జూ
పదియైదిండులు దాఁటి నిట్టటు బలప్రాసాదమాసంది నే
కదగర్గాలయమశ్వకోటి శరట్రగ్రామంబులం గాంచె శౌ
రిదయం గాంచినవారిపట్లకును శౌరింబోల నేరీదొరల్. 100

మ. అనిపూలంగడి దాఁటి కోటిపడగల్ యత్నంబునం గన్నవై
శ్యనివాసంబులత్రోవపట్టి యెదుట న్స్నానాలయంబుం గనుర

గొని ప్రద్యుమ్నుని హర్మ్యమ్ముం గడచి యంతఃపురాంగణం బంటి యొ
య్యన వేయంచుల కైదువయ్యయిలు డాయంబోయి హర్షించుచున్. 101

సీ. గోత్రారికరికైనఁ గొమ్మిచ్చుటయె గాని యళుకెఱుంగని మదావళకులంబు
లవణాంబునిధినైన లంఘించుటయె కాని కుఱుచదాఁటెఱుఁగని ఘోటపటలి
గంధవాహమునైనఁ గడువఁ బాఱుటె కాని యనిశుంటుపడని శతాంగవీథి
కంఠీరవమునైన గరిసించుటయె కాని యొరసి వెన్నిచ్చని భటోచ్చయంబు
ప్రమణనిబిడబిడౌజాగ్రిపరిబృఢప్ర, గాఢశిబికాధికాందోలికానికాయ
కేతనచ్ఛత్రసంఘాటఖేటనిరప, కాశమహిబహిరంగణగరిమఁగనుచు. 102

ఉ. ఎక్కడిపుష్పకంబు మతియేటిసుధర్మ సుమేరుకంపరం
బిక్కడశిల్పిరాక్కడ పొడవెంత యహోనిడివిన్వెడల్పు మే
లొక్కకయంకణంబె యదియుం బదివేలకుఁ జాలుజాళువా
చొక్కపుటీకు లెక్కడని చూచి హజారములోనఁ జొచ్చుచున్. 103

సీ. రుక్మిణీపరిరంభరుచిఁ దగుల్కొనినాఁడొ సత్యభామాకేళిఁ జాలినాఁడొ
లక్షణావీణాకళావాంఛ నున్నాఁడొ కాళిందిసందిటఁ గదిసినాఁడొ
మిత్రవిందాలాస్యమే మెచ్చుచున్నాఁడొ భద్రారతిశ్రాంతి బడలినాఁడొ
జాంబవతీరదచ్ఛదమానుచున్నాఁడొ యలసువంతాక్రీడ నలరినాఁడొ
లేక రాధాసుధాధరాస్తోకధరణి, ధరపయోధర ధగద్ధగితగంధ
తలమ్పగీమదమకరికాపులకములకు, హరువుగనినాఁడొ యని మునీశ్వరులువలుక. 104

సీ. సిగమొగ్గ తెలినిగ్గు జిగిదన్ను నిరుచుట్టు వెనుకకట్టు రుమాలు వెలికిఁ గ్రమ్మ
నొసలుక్రొన్నెలకొల్పుపసగన్న యరవిరి కలువనామ్పుగనాభితిలక మమరఁ
గుంకుమం బెదదిద్ద గొలుసింత త్రిప్పి యంసమునవైచిన కౌస్తుభము నటింప
డావంకభుజపీఠిపై వింతనడికట్టు చెంగావిబంగారుచెఱఁగు గదలఁ
దళుకుహురుమంజి నిడుదయొంట్లు దాల్చిహాళిది, పట్టెసమ్మాళిగొలకవమెట్టిపాణి
పాణిముత్తెంపుఁ బరజుకృపాణిపూని, చక్రివనుదెంచె నపుడు హజారమునకు. 105

గీ. దంపసాత్యకిరాఁగ సైంధవవిరోధి, దండనూద్దండభుజుఁడు కైదండయొసఁగ
వచ్చి యచ్చక్రి తావు తివాసిమీఁది, పచ్చగద్దియఁ గూర్చుండి ప్రజభజింప. 106

గీ. ఒక్కచేఁ మ్రొక్కు కేల్దోయి మ్రొక్కు నొక్క
కరము సామ్రొక్కు తల మ్రొక్కు కన్ను మ్రొక్కు
నుచితగతి మ్రొక్కె దృక్పాణిరచనమూర్ధ

నియతిఁ దగువారిఁ గూర్చుండఁ దయఁదలంచి. 107

సీ. ఎదురుచూపునకు దిగీశ్వరుల్ కైకట్టి వెఱచి రెండడుగులు వెనుక కిడఁగ
నలప్రక్కచూడ్కి కన్వాల యాదవాగ్రణుల్ బగ్గన నిరువంకఁ బాయ యొసఁగ
డాచక్కఁ జక్రి చూడకమానఁ డని మున్ను బలగము ల్బారెఁడు బయలు విడువ
వేత్రమెత్తిన ప్రాజికత్రిదశులు గళన్ముకుటులై యొకరిపై నొకరు వ్రాల
మునుల గొల్లలు సావిడి నునిచి విన్న, వించ నేతెంచి యుద్ధవుఁ డించుకలికి
చెంగట భజించు దొరల మరుంగుఁ గోర, బలిసి కొలువుండె యదుసార్వభౌముఁ డపుడు.

క. శూరకులపావనుండు హ, జారమ్మున కేఁగుదెంచె సంయమివర్యుల్
రారయ్యా యని పిలిచిన, వారయ్యాచవుని సచివవచనము వినుచున్. 109

సీ. ప్రభుగోష్ఠి వేగిరపడకు విశ్వామిత్ర వాల్మీకి వాణి లోవత్తుఁ గాని
భరతప్రపంచంబు హరి యెక్కఁ డెడుగునో జడియక యుత్తరం బిడుము పులహ
యొక్కచోఁ దరోక్తిఁ ద్రొక్కుడు వడుదీవు తెచ్చుకో నెమరున కిచ్చ వత్స
యొకొక్కకరె ప్రసంగ మొసఁగెదు చోఁ గొంద అష్టగజ్జలు వల దత్రిహాని
శాస్త్రసాహిత్యములు మాకె చాలజీత, మంచుఁ గలనూరగంప నేయకుము బాద
రాయణ కవిత్వసందర్భరసము నిలుపు, మనుచు దౌవారికద్వార మపుడు దాఁటి.

సీ. పదిలమ్ము సుమ్ము నీపాణిపాణింధమనారికేళము దర్శనంబు తఱిని
జతనంబు మీకరాక్షతములు శౌరి యంజలి చూచి జడియకో సంగు చోట
నిద్దఱు నవధాన మీపూర్ణకలశంబు మురవైరిశిరమున మోపునపుడు
మీర లెచ్చరిక యీమృదుకాయమానమృద్వీకాని కాయదాతృత్వవేళ
నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి, రస్తు భవతామటంచుఁ గంసారిఁ జేరి
పెద్దలాశీర్వదించిన పిదపఁ జిన్న, లనుఁ డటంచును నాస్థాని కరుగుదేఱ. 111

ఉ. చూచి మరీచిముఖ్యులఁ బ్రసూనశరాసనతండ్రి దిగ్గన
న్లేచి నమస్కృతు ల్సలిపి లీయపుదీవన లంది కానుకల్
కై చిగురాకు సాచి దయఁ గైకొని తానుచితాసనంబుల
న్మేచకవర్ణుఁ డుంచి మునినేతల కిట్లనియెం బ్రియంబునన్. 112

శా. ఏమీ సంయమిసార్వభౌములు శుభంబే హవ్యకవ్యక్రియా
సామర్థ్యంబునఁ దొంటి యట్లనె కదా శక్రాహితశ్రేణిచే
బాముల్ రావుగదా ముదాస్పదములై భద్రోన్నతు ల్చాపెడున్
మీమీ మోములె యంతె చాలు నివిసుమ్మీ నేఁడు మాకిష్టముల్. 113

సీ. భద్రమా మీయాశ్రమద్రుమాంతరచరాచరతరక్షుకురంగసఖ్యములకుఁ
కుశలమా ఫలసమిత్కుశలమాదానదీక్షాపరకీశవిశ్వాసములకు
భవ్యమా మీనవ్యహవ్యమాద్యన్నవంజయగ్రదక్షిణజ్వాలికలకు
క్షేమమా సామజోద్దామమానత్రాతకైదారనీవారగర్భములకు
బాలికాపాలికాబాహుపాలితాగ్ర, శాలికామాలికాసన్నసకలబిసభ
రితకుసుమకదంబశాఖికారేఖికలకు, సుఖమె యన నిట్లనిరి వ్యాసముఖులు వారికి.

శా. రాధావల్లభ యెల్లభద్రగుణముద్ర న్మీరు మన్నింపఁగా
మాధర్మంబునకుం గొఱంత గలదా మత్తిల్లి యుష్మత్కృపా
బోధంబొందితి మెక్కుడం బొడిచితే ప్రోద్దా యటంచున్ సుఖ
శ్రీధస్యస్థితి రామరాజ్యము వలెం జేకొమ్మపైఁ జేప్పుచున్. 116

సీ. ఇప్పుడు పెక్కార్చె నీకౌశికవ్రతి యచలస్థితి వహించె నయ్య భృగువు
నినుఁగూర్చి చెట్టుకట్టెను గాలవతపస్వి ప్రబలించె రుచి మాండపాలమౌని
మించినపేరఁ గాంచె మనజాలపావర్షి వగ నెవపవకుండె వత్సయోగి
విరివికాఁడై గాదవిలె వ్యాసజటిమాళి మనికమం బెవలించె మతి మునీని
నడచె భువనప్రసిద్ధుఁడై నారదుండు, తనరఁ బురికొనెనుతి వరతంతు మౌని
నీదుకారుణ్యమున సుఖాన్వితులు వీర, లిందఱు ముకుంద హరి మునికుందవరద.

శా. మీదాసాగ్రణు లెక్కుడం గలరొ భూమిం జూచి మన్నట్టి మే
ధాదక్షత్వమె కాని లేవితరచింత ల్లోని నేతేరఁగా
వైదేహక్షితిఁ గంటి మయ్య బహులాశ్వక్షోణిభర్తన్ భవ
త్పాదాంభోరుహభృంగము న్భవభరాభంగగ్రుమాసంగమున్. 117

శా. కన్నుల్లారఁగఁ జూచినార మతనిం గారుణ్యము న్శాంతిచాం
తెవ్వన్నత్యమ్మను జిత్తశుద్ధియుఁ ద్వదీయధ్యానసంశుద్ధియుం దీ
ద్వన్నామార్పితబుద్ధి వానికి తగుం ద్వన్నాభిఁ గన్నయ్య యీ
యున్నయ్య ల్మనసంయము ల్గావగడలే రుర్వీసుపర్వేందునిన్. 118

సీ. కొలువులోపలఁ బంటవలఁతికన్నియపెండ్లికొడుకుపే రెన్నిక విననివాఁడు
తలఁపులోఁ దలిసి చిత్తరిబొంతివగ్రతోపుఁ దెలుపుజేజేనిల్పు తలఁపువాఁడు
పలుకులో మున్నిటి జలకుటకీగిలకోరిబల్లిదుకత వల్కుబముబవాఁడు
నిదురలో హొంబట్టు నెజికట్టురా వేల్పు వలచుట్టుకోహోరు కలలవాఁడు
తండ్రిపేకటికొరబిడ్డలెగులమునకు, పిల్లువిఱిదినమేటికి విన్నవించు

కబ్బములవాఁడు నీవన్న నుబ్బువాఁడ, తండపోదేవరకు నమ్మఁ దగినబంటు. 119

క. ఇల తేఁడు బాదరాయ, ణ్యలఘుప్రౌఢిమ నటుండు మనియె న్మనియె
బలిబలె శౌనకశమనమ, కులనైపుణి పుణికి పుచ్చుకొనియె మురారీ. 120

క. నావుఁడు దేవుఁడు వలికెం, దావాల్మీక్యాదిజనమునకు బహులాశ్వ
క్ష్మావల్లభు నెఱుఁగుదు మ, ద్భావంబునఁ గలిగినదియె పల్కితి కీరల్. 121

శా. చూడం బోవము చుండు తేపు మనమంచుం బల్కి యమ్మౌనిస
ప్రామదుత్తంసులఁ దొంటి యవ్విడిదిఁ జేరంబంచి పైనంబుఁ దో
డ్తో డప్రాణువ కెల్లఁ జెప్పి కొలువందుం దీటి సాహారవ
క్రీడావైభవ మొప్పఁగా నగరు చేరెం జక్రి మోదంబునన్. 122

అశ్వాసాంతపద్యములు.

శా. జ్యేష్ఠాషాఢనిరూఢ తిగ్మకిరణౌజస్స్పర్ధి దోస్తేజ బిం
బోష్ఠీలోకవిలోకపంచవిశిఖా యుద్దామదానక్రియా
షష్ఠాఖండలభూజ రావణభుజాసంఛేదనా యోధనా
ధిష్ఠారాధన శ్రీసుయోధన ధనార్థిస్తుత్యనిత్యోదయా. 123

క. జంబూద్వీపకవీంద్రక, దంబకదంబకనవాంబుధరవిశదయశో
బింబీఫలాధరాకరి, జంబీరీకృతసమస్తజలజభవాండా. 124

విరాజవిరాజితము. వితరణజృంభణశక్రతరుక్రమ విక్రమనూతనశాతఘృణీ
తతరణబృందపురందరనందన ధన్యమహీమహిళాగ్రహిళా
యతభుజగాగ్రభుజాగ్రమహోగ్రజయాంకనిజామశహైచలశా
కుతుపనశాహసమాగతిహాటకఘోటకఝాటకరిప్రవరా! 125

గద్య.

ఇది శ్రీమద్వేంకటేశ్వర సమగ్రకరుణానుగ్రహశాశ్వతైశ్వర్య ధుర్యతామహేశ్వర యూపరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్యసకలకలావిచక్షణ సమాశ్రితవిద్వత్కవిరక్షణదక్షవీక్షణ యినిగలగోత్రపావన పరిపంథిరాజకల్పితపావ సేవన దామరల వేంకటాధీశపుత్ర చెన్నభూపాలకలితసౌభ్రాత్ర గురువమాంబాగర్భశుక్తిముక్తాఫల గురువనజసంభవభవ శేషభాషామనీషా బలప్రసాదనాగతార్థిజనవరప్రదాయక వేంగళనాయకప్రణీతంబైన బహులాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

బహులాశ్వచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీపావనవంశనృపతిసు, ధాపారావారపూర్ణతరధవళఘృణీ
శ్రీపరిణీ కరుణాక్రీ, డాపటిమవిశాల వేంకటక్షితిపాలా. 1

క. అనుఋనాఁడు మురారి, మహామహిమన్మహితభూషణాలంకృతుఁడై
హేమాంబరధరుఁడై స, త్యాముఖశశిముఖులతోడ హర్మ్యము వెడలెన్. 2

వ. అప్పు డప్పుండరీకాక్షుండు కక్ష్యాంతరంబులు గడచి దౌవారికద్వారంబుల నడచి హజారంబు మించి ఘంటాపథంబంటి చిరంటీకురంటికామోదలతో నేతేరఁ ద్వారో త్తిష్ఠదానమదాపణవణిగ్గణంబుఁ దదాకూపోచకకుండికాకంఠరజ్జుసంధానసంజవనని షద్యాణుమధ్యాసముదాయంబుఁ దదానీంవారివిక్షేపణక్షిప్రవేశ్యావారంబుఁ దత్కా లశోధనీశోధనపర్యటదర్యభార్యానర్యంబు సవ్యసమ్మార్జనీధూతప్రఘాణపాంసూ రవ్యూహంసయానావతసంబుఁ దత్సమయతోరణనిర్మాణసూత్రసంచరత్కిరాటసంఘా టంబుఁ దదవసరరంభాస్తంభసంభ్రమభ్రమదూరుసంభవంబు సహసాకరాంభోజపు టీనిపీడితపటీపటిష్ఠతాయష్టిసంపాదనబహుభాగ్యహాధావమారుజవ్రజం బితరేతరస్థ లకలహకులాకులకలకలకలకంఠీసవిధవివిధసౌధయూథసందష్టృసగర్వసర్వంసహాధిప సారసలోచనాచయంబు కించిదాచ్ఛాదితకవాటపీఠభాగభాస్యసామాన్యరాజన్యక న్యకాబింబోష్ఠీకంబు ప్రకోష్ఠనిష్ఠితనిష్ఠురశ్వశ్రూకుటిలభ్రుకుటీకుటిలాంతర్నివారిత విలాసినీసువాసినీవిసరంబుఁ బ్రసరత్పల్లవపల్లవపుంగవాపాంగనటనరంగాయితా త్మాంగతానఖరపరిష్కృతకచబంధబంధకీవేశ్యానికాయంబుఁ బళ్యదనూఢ్యంపశ్యా పస్యమధ్యమాసమాలోకనభ్రమాగతకితవనివహంబనేకవేత్రపాణిపలాయమానమానవ ధావనవినోదనసముత్కటంబగు పుటభేదనంబునడువీథినడతెంచు నెడఁ గలువడంబులు తేనియెడ హాసన్ముఖంబుల చామరముకురంబులు వోసంగించుచు లసన్ముఖంబుల నిరలంకృతిప్రాంగణంబులకు మౌక్తికరంగవల్లికలు సింగారించుచు నతీక్ష్ణతీక్ష్ణతీక్ష్ణ వీక్షణక్షణదాధ్యక్షోతపాచ్ఛతరచ్ఛవిచ్ఛటల నమండితప్రతోళికిఁ బాండురతో యజతోరణంబులు పొంకించుచుఁ దాటంకనిరాతంకధగద్ధగితకపోలపాలికలం గన ద్ధవళవితానపటలంబులకు జిలుఁగుటుదిరిపని ఘట్టించుచు హట్టంబులు వట్టివచ్చుచర

ణాఘట్టనసముట్టంకితఝణఝణనిక్వణచిక్కణమణినూపురకాపురంధ్రులతో గోపు
రంబుఁ దాఁటి నలువంకఁ దారదారసిలిన దారల నుదారలం గల్యాణులం గల్యాణపల్యం
కికారూఢలం జేసి సత్యాముఖమితవనితాజనతా సమేతంబుగా ఘలితమనోరథుం
డై రథంబెక్కి చక్రిచనుచు జనపదంబులు గనుచు తపనపదంబులు మనుచు సాను
రాగకమనకమనంబైన మార్గభూమ్యుభయపాళీభూతభూభువనసవనభుగ్భామినీడిం
భకకదంబకంబు భజనంబున కానకదుందుభినందనుం డభినందించుచు ముందఱంజని
చని మంచపట్టులం గడంగి తొంగలించిన చెంగలి మేసి చెంగలించి చెంగక చెంగ
టఁ జెంగనాలం బొసఁగు నాలకదుపుల దయచేతం గనుంగొని జల్లియొడలు పలుచ
నితొడలు కుఱుచకొమ్ములతెఱంగు నిడుదవాలంబు బెడంగు గాఁగెడుపాలయొను
గు కాఁగెడుపాలపొదుగు మొదవులలో మెదుగుయదుపులభర్త కీర్తించుచు వర్త్మ
నిం గైకొని కాతఱస్వరవికస్వరరత్నశతాంగసంగతపతంగరాట్కేతననూతనచేలాంచల
సంజాత సంఘాతఘాతసముత్పతద్వ్యోతలాన్వితనానాతరంగరేఖాశిఖాతరణి శశాం
కాకరలుఠత్కఠోరకమఠపాఠీనరాశిదేశీయతటాకఘటాకల్లోలినీ సరిసులు గని ప
తికించుచు నపరిమితపరిమళమిళిత పరిఫుల్లగిరిమల్లికామతల్లికానల్లీ వేల్లితమకరంద
నికరేందిరానందితుందిలేందిందిరబృందగానకంపళీసందోహసంధానధురంధర గంధ
వహోపహృత ఘర్మఘనరసనిబంధనాత్మసౌగంధికకపోలగంధసారమకరికాసంఘాయ
మం డై యాదవగంధసింధురంబు బంధురాటవీవాటికలు దాఁటి ఘాటీలటహాపటహా
రటనపాటవపాటితదిక్కటాహకరహాటమరహాటలాటభోటాంగబంగాళ నేపాళ
భూపాలకోపాయనంబుల కతిశయిల్లుచు కతిపయప్రయాణంబుల హూణకాశక
రూశంబులు వాసివాసిగాఁ గోసలదేశాధీశానుండు విదేశాపురిం జేసిన విడిదిప్రవేశిం
చునవసరంబున. 3

సీ. బలభద్రబృంహితాసులభద్రధీమరూఢబలభద్రభద్రేభపటలి నడచె
మదసారవిక్రమాస్పదసారథితురంగగదసారణశతాంగగణము గదలె
ననిరుద్ధయుద్ధశౌర్యనిరుద్ధవిక్రతి వైర్యనిరుద్ధయోధచయంబు చనియె
పరసాంబకైక్కృతరసాంబరాన్విడంబరసాంబఘోటకపటలి వెడలె
ద్యుమ్నమణి నూపురాంఘ్రిప్రద్యుమ్నుఁ డతఁడు, రతిసతీవేణిసమకళారసికపాణి
చక్రజఘనాఘనాపాంగచక్రిచాక్రి, కక్కఁ గుఱుచలు ద్రొక్కించెఁ జక్రియెదుట.

సీ. అదరుఁగ్రోవులఁ దేజిబెదరించి రవితేరు గడియలోఁ బసమటిగట్టుఁ జేర్పఁ
బ్రఘురథధ్వజరాజిత్రిపశాంగములు ముంచు తురగఖురోద్ధూతధూళిఁ గొట్టఁ

జలధిభ్రమణముల్ శౌరిపర్యసలగద్దగ నేచరశ్రాంతిఁ గడకు విసరఁ
గడలచిమ్ము లమర్త్యగణవిలోకనిరోధి జలదంబు దొంతికి తోలలు సేయ
సకలసన్నాహికలఁగన్న సైన్య మన్య, మాన్యరాజన్య హృత్యసామాన్యజన్యఁ
బట్టియెడఁ బాంచజన్యాంకుఁ డెరుఁగఁడేఁ, బదపికోకయింత యిరుచెంత బారుదీరె.

సీ. చారూష్మపదలంబితాభ్రమహాసశ్రేణి మసృణబంధనఘూర్ణ్యమాణఘోణి
స్వర్ణతారాచలచ్ఛణకతండులరాశి బహుశాక తేమనభాజనంబు
దంతురతైలాజ్యదధినూతనఘటంబు వివిధాంశుమత్ఫలావివధంబు
గుడశర్కరాపూర్ణ గోణీనికాయంబు స్వచ్ఛార్ద్రఘోటగుళుచ్ఛకంబు
నగరిపుశిలావితర్దికాస్థగితహిమగు, మృగమదపటీరతరుఖండ మగణితోప
ఘాభరము లోనిచావడిదాఁటి నగరు, చిగురువిల్తుగురుఁడు ప్రవేశించె నపుడు. 6

ఉ. భానుఁడు గ్రుంకెఁ బ్రాచి హిమభానుఁడు దోఁచెఁ జకోరిచంద్రికా
పానము చేసెఁ జీఁకటులు వాసెఁ గుశేశయము ల్ముడింగె భృం
గీనికరంబు చెంగలువగీములు చేరె రథాంగముల్ వ్యథా
ధీనములయ్యెఁ బొంధుఁడవిధిన్ విధిమూలె రసాలవీథులన్. 7

క. ఆరాతిరి విడిదింగం, సారాతి రిరంసుహంసయానామాద్యా
న్నారీతిలకంబులతో, నారీతి సమస్తభోజనానందితుఁడై. 8

ఉ. అచ్చటఁ బచ్చటాకునిలయంబున గొజ్జఁగి సెజ్జఁ గాఁగిటం
గ్రుచ్చిన మచ్చెకంటి విరిక్రొమ్ముడి వ్రాలుతమిం బలాడగా
నిచ్చినచేయి సుబ్బకోకయింత మరల్చి రదచ్ఛదంబు వి
వ్వచ్చునినేస్తకాఁ డరిదివాఁచవి మూచుచుఁ గూర్కెనత్తఱిన్. 9

క. క్రుంకె నెల మరుఁడు వేఁటకుఁ, గొంకె నుదూచ్ఛ్రయము డొంకెఁ గుముదంబులడా
లింకెఁ దిమిరోత్కరంబు త, లంకె రవిచ్ఛవియుఁ దివిఁ దొలంకెఁ గడంకన్. 10

క. ఆవిూఁద మధూళీధుని, దావిూఁద మధువ్రతములు దర్పకదర్పం
బామని వచ్చెంబికముల, యామని మెచ్చెన్ గృశంబు యామినిగాంగన్. 11

ఉ. మావులు పూఁచె మించెఁ గుసుమంబులు గొజ్జఁగి గుజ్జుపొన్నలున్
దావులు చల్లె మల్లెవిరి దాల్కొనియెన్ గనియెన్ బ్రసూనముల్
గ్రోవులు పూవులుంచె నిగఁగుందము లంపము మాపెఁ దేనెలన్
మోవులు రావిలొద్దుగులు ముందుగఁ గెంపలి రొంద నామనిన్. 12

రగడ. అప్పసంత మఖిలాశాంతములం, గ్రొవ్వించె స్మరగుసుదకుంతములన్

జగత్రోవ్విరి వాసంతిక ముడిచెన్, జగమివ్వలను హాసంతిక విడిచెన్
జాజులు తేఁటుల జాపెల వీఁగెన్, జాజరపాటలజాగులు రేఁగెన్
మావు లంగజుని మావులఁ దేల్చెన్, తావులీరములు తావులఁ బోల్చెన్
తోలఁకుసరళికవచులె పికగళము, ల్వాలరాహత్తికి వదలె నిగళము
ల్కాకము కోకిలఁ గపెలకుఁ దన్నెఁ, గోకవిరోధికిఁ గూరిచె వన్నెం
బచ్చవింటిదొర పాళెము వెపలె, న్వెచ్చనూర్చి కడు విరహిణి బపలెన్
అబ్బెఁ బ్రియులచే నతినలబాయం, గుబ్బచన్నులకుఁ గుంకుమనీయ
న్మంచు ముంచుకొన మావులు బ్రుక్కె, న్మించినీళ్ళుచి మహీవహికెక్కె
న్వలిచలువలు చనువలువలు చొచ్చెం, జలిపచ్చడములు చలిపొర వెచ్చె
న్మ్రాల కొదిగెఁ దుదిముదుఁగుఁ గోకల్, సాలిఁ డారసెను సన్నపుఁ బేక
ల్వవెలుఁగు పస వీడె జనాళి, బ్రేవెలుంగు పటురే నునుహోళిం
బండె నధ్వగుఁడు బహుపాచ్ఛాయ, న్నిండెను నలి నలినీతతి చాయన్
దిన మంతంతకు దీర్ఘత మనియెన్, అని చింతను నిశి హ్రస్వముఁ గనియెన్
మలయమారుతము మన్ననఁ గాంచెన్, మలయజతపములు మజ్జెఁ ఘలియించెం
దాలవృంత మనతారము దాల్చెం, బాలమొదలుగా ఫలములు రాల్చె
న్గోడిసె తింత్రిణీకులము విదిర్చె, న్వడపింది జనావళి వడఁ దీర్చెన్
ఇదుమ లోందె నూళ్ళెద్దడివారె,
చిలుప జెలలనది జలములు మొలిచెన్, ఎలమావికి శుకియించుక వలచెన్
ధాత్రి ధాన్యముల ధారణ నిక్కెం, జిత్రకారకుఁడు చిందులు ద్రొక్కెన్
ఎత్తె హోలికం డేతపుఁ బోట, న్మత్తిలె దిటవతి మదుగులనీటన్.

క. ఆసమయమున మురాసుర, శాసనుఁడు ప్రభాతనిత్యసత్కృత్యముల
న్వాసిలి సత్యాముఖబహు, కేసరిమధ్యావినోదకేలీరతుఁడై.

ఉ. ఒక్క తెగుబ్బచన్నులకు సొక్కె తెవాతెర కొక్కు కల్కిను
న్నెక్కిలి కొక్కయంగనకనుంగవ కొక్కపొలంతిచొక్కపుం
జెక్కుల కొక్కలేమ ముఖశీమకుఁ జొక్కి పసిండిరెంటెపుం
జక్కనితండ్రి చక్రి మణిసౌధమునం గొలువున్న యత్తఱిన్.

ఉ. చూళికయందుఁ జిందునవనూనరజంబు కుజంబుశాఖికా
పాళిక దూఱఁ జీరు నిజబాహులరేఖలు మేననంటుమా
ధూళికబిందువుల్ దొరయఁ దోఁటయొకించుక సేయువృద్ధగో

ద్రాళికవాళి యొక్కరుఁడు తామరసోదరుఁ జేరి మ్రొక్కెడిన్. 16

క. సూనక్షౌద్రేక్షుద్రా, క్షానానాబదరలికుచ జంబాళీనం
భానారికేళీఫలములు, గానుకగాఁ బెట్టి తోఁటఁగనుఁగొనుఁడనిన్. 17

క. ఆకంసవైరి సత్యా, కోకస్తనివాంచ యెఱిఁగి కొంత నగరిలో
రాకకుఁ దోఁటకుఁ జేసి, నాకిలిఁ దెఱపించి కేళివని కున్ముఖుఁడై. 18

సీ. తలపుగాఁ బూచిన తంగేళ్ళపదునక్కెఁ దాకొన్న తాపింఛతరువనంగఁ
దరుణవిద్రుమలతాతరులతో జోకైన పాకభిన్నీలశైలాక యనఁగ
నందపుత్రాఁ బెయ్యావందలోపలఁ జొచ్చి క్రీడించు కఱిచిన్నికోడె యనఁగ
నద్దంపుటంచుమిన్నియకన్నియలలోనఁ బలకొన్న మత్తకాదంబ మనఁగఁ
గోమరుప్రాయపుతోయంపు గొల్లపల్ల, వాధరలలోన మేల్తరమైనయువతి
బృందము పెఱుంప ముందఱ నందనంద, నుఁడు దారామవనసీమఁ జొచ్చెనప్పుడు.

మ. గనిమల్ దీఱిచి కాల్వలేర్పఱిచి చెంగల్వల్ మసల్పావినీ
రుచ క్షేత్రం బిడి పట్టివేళ్ళు కురువేళ్ళం బోదిగా మంచు చి
న్కైననిద్దాబోనగూడవాటుకొని గన్నేరావలంబైగు చే
సిన భద్రాక్షులు ద్రాక్షలిక్షువులు రాజీవాక్షుఁ డీక్షింపఁగన్. 20

సీ. మారేడుకడనున్న నేరేడుతోఁగూడి జీడి పోయినయేఁడె చెట్టుగట్టెఁ
దీరంటఁ బెరిఁగిన గోరంటతో మొన్న చిఱుదివ్వెలకె మావిచిగురు లొత్తెఁ
బూపొన్న సురపొన్న యీపొన్న పరిగన్న పున్నమతోలునాఁడె పూవుపొనపె
గొజ్జంగి యిజ్జాజిపజ్జం గిసల మొండునెలకె కస్తురియు గన్నేరయుఁ బూచెఁ
దొగరుటిగురుల ధరగట్టుతో పురూప్ర, తోఁపుఁ గనుమని చేజూపు తోఁటపాటు
మోపుగొని రూపుచేసిన ముసలి కాపు, మొసలిపోగులయొసపరి కొసఁగ నప్పుడు. 21

ఉ. అన్మ పరాకు రాకు చిగురాకుజింకటి మేనిపాదుశా
కమ్మరుమీపిరంగి గడుగం గడుఁ గ్రమ్మిన సీటిజీరకుం
దమ్మికొలంకు సుంకు విఱపన్నిన పొన్నలగున్నలం దుమూ
రమ్ములు లేఁచె నోచెలి! కురంటకమంచుఁ జిగంటి తెల్పఁగన్. 22

సీ. కురుమావి పొదయొండ గరుకందుకందునో మొగ్గమంచు నరిగెల మారువలంటి
గనిమ లించుక దాఁటఁగా నిల్కునో యుంచుఁ గైదండఁ జెలులింపఁ గాంచితిరుగఁ
బుప్పొళ్ళరొప్పలు గుప్పించ మైచెమర్చునో యుంచుఁ బావడ సుదతుల్లాదవఁ
బోఁదఁదూఱి యోరగ్రొవ్వద యింత చెఱరునోయనుచు పైఁదగ్రాలు వెనుకొనంగఁ

గుంచె కాళాంజి యడపంబు గొన్నయున్న, రామ లుడిగంబు చలుప నారామసీమఁ
బ్రేమవిహరించె నవహిమధామగర్వ, ధూర్వహానన ధామ సత్యాసుధూళలామ. 23

క. పళిసగకురవకవకులము, కుళకుళకోపరిపరీత ఘుమఘుమితపరీ
మళలహరీబహుళవిహరణ, మలయమహీనిలయమహిత మారుత మొలయన్. 24

మ. తపనీయాంతపనీపతత్పరిమళోద్యత్పుష్పమాధ్వీకపా
ళిపరాగాళిపరాగరాగభవమల్లీవల్లికాజాతశీ
తపఁగాశీతరులాశిదిగ్గజనికాంతగ్రావకోటీకుటీ
విపులాంతర్విపినాంతరంబు లలిసేణు ల్వాలోకించుచున్. 25

సీ. ఒకచెట్టుచాలుఁబో యుగ్రాంశుపేరెంపు సుడివడ్డ లేగాడ్పు నిసుము గొనఁగ
నొకతేనె చాలుఁబో మకరాంకహాలహాలాహలయుక్తగలతిక్తతలు దలఁప
నొకపూవు చాలుఁబో యుదధినందనచందనప్రసూనము పైమనంబు మాన్ప
నొకచల్వ చాలుఁబో యుడుపరిస్పృష్టగాఢరవివియోగ తనుతాపరౌద్ర మడఁప
మమ్మ యని మావికడఁ బ్రాలి మధువుఁ గ్రోలి, ననకబరిఁ జెక్కి పూవలసీతుపక్కుఁ జొక్కి
మొక్కి చక్రస్తనీమణుల్ నిక్కి గోస్త్రనీఫలము మెక్కి యామెక్కి నెఱసిరచట.

చ. పరువులు వెట్టుచుం జిలుకఁ బట్టుచుఁ బుప్పొడితిన్నెఁ దొట్టుచుం
దరువులు చుట్టుచుం బుజముతట్టుచుఁ బూఁబొదరింట్లఁ దెట్టుచుం
దరువులు ముట్టుచుం న్వ్యసులుదండలు గట్టుచుఁ గేలి నొట్టుచుం
దెరువులు మెట్టుచున్నవలఁ దేనియ యొట్టుచుఁ గూర్మిఁ దిట్టుచున్. 27

చ. పొగడలు దూసి పుట్టికలఁ బోసి రసాలయసద్రసాలపుం
జిగురులు డాసి చీరికలు చేసి విభాసిలు బొండుమల్లియ
ల్మొగడలు కోసి పావడలుమూసి విరాజిలకన్నెజాజితీ
వగములఁ బాసి పూఁబొదలు వాసి పెనంగిరి మత్తకాశినుల్. 28

సీ. పన్నీటికాలువ పంతంబునకు దాఁటి జడఁ ద్రొక్కి వెనుకకు జాఱె నొకతె
పూఁదేనిదొన దాఁటఁ బోరలి యొద్దురలిన నివ్వలి కింత లాగ్గెత్తె నొకతె
బావిదాఁటెదనంచుఁ బరతెంచి లిన దప్పి జడిసి పైతరుశాఖ కొడిసె నొకతె
పదరి పందెము వైచి పొదదాఁట నెగయుచో వేణి చుట్టినఁ గొమ్మ వ్రేలె నొకతె
తరుణసహకారశిఖఁ బట్టు దన్నె నొకతె, లీల విటపంబు పైఁ జొకళించె నొకతె
మొక్కి చివచివ పోఁకమ్రాఁ నెక్కి నిక్కి, కొంతపిన్నంమింపుగాఁగొని యొనొకతె.

చ. మన మొకమాటె యెల్ల యెలమావులనీడలఁ బన్వళించుమా

చనిచని యొక్కమారి కెలచల్లని మావులనీరు ద్రావమా
నన లోకసారి యన్నియు ఘనఘ్నవేణి కలంకరింపమా
యనియన మానసం బెసఁగఁ నవ్విరితోఁట వెలంది మందికిన్. 30

క. అయ్యాలికాపుతొయ్యలు, లుయ్యాలలం దూఁగఁ గుచభరోద్ధతి రాలెం
బయ్యెదలో ముక్తావళు, లొయ్యారులయడుగు లూడ్చె నుడుగణ మనఁగన్. 31

క. మిన్నంటఁ బదములుందల, యన్నుయ్యాలమీఁద నుండి యటు నిటుఁ దూఁగన్
వెన్నునిపాదము మదమునఁ, దన్నినదోసంబు దొలఁగఁ దలమోచె నగన్. 32

చ. తిలకముసొంపు మించెననఁ దీర్చితి నేర్చినమాత్రయంచుఁ దాఁ
బలికె నొకర్తు రంగలరెఁ బాపట నాకొనగోట నే సువీ
యలవడుటంచు నాడె నొకయంగన పాటలరీతి మేలనన్
బెళుకుగఁ బాడనేరనని బిత్తరి యోర్తు తరుస్తుతస్థలిన్. 33

సీ. హిమగంధసంధాయి సుమనోముహుర్ముహుఃపతనలతాగృహాభ్యంతరములు
కదళీదళపుటీవిగళద్బ్రామమకరందశీతలభూమిభూమీతలములు
నాళాగ్రధారాపునఃపునరుత్పతజ్జంబీరజలసూత్రసౌధశిఖలు
వరహరిచ్ఛదావరణలామజ్జకోజ్జ్వల కాయమానైక సైకతములు
మధుకరీగీరమాధవీ మంటపములు, మదనబిరుదకథాసుధామత్తశుకని
నాదభేదప్రసన్న పున్నాగవాటు, లాటపట్టయ్యె గోపి కాకోటులకును. 34

ఉ. క్రోవిఁగవుంగిటం బొదివి గోఁగును నూరిచి మాటలాడియు
న్మావినిముట్టి వంజులము మట్టి తుదిందిలకంబుఁ జూచియు
న్వావిలి నూర్చియుం బొగడ వారుణిగ్రాసియుఁ బ్రేంకనమ్ముఁ దా
మావలఁబాడి పొన్ననగి యాస్యము సంపఁగి కింత యొత్తియున్. 35

సీ. చూడక యీలేదు సూనంబు తిలకంబు ననమాటరాక కొమ్మనదు గోఁగు
ముట్టికొనక మావి ముకుళంబు చూపదు నగక కూర్చదు పొన్న నవ్యసుమము
పాకేరుపడక నింపదు ప్రేంకనము విరు ల్పొగడ పైనుమియక పూవు గనదు
మొగ్గ సంపఁగి పైకి మోమెత్త కీనదు కంకేలి తన్నక కళికలిడదు
క్రోవి గౌఁగిటఁ జేర్పక కుసుమమొసఁగ, దలరు నిట్టూర్పువిడక వావిలియుఁగురియ
దౌర యొకదారి నివి తెగుదారులనుచుఁ, గిసలయోష్ఠులు ప్రసవము ల్గొసరి కొసరి.

క. ఘాళీకాళీఘూళిమ, ధూళీఘునిధోరణీమధువ్రతమాళీ
తాళీసగనప్పాళీ, పాలితకంకేళికేళి ఖళిభళి యనుచున్. 37

చ. చిలుకలలోనఁ జిల్కలయి చెల్వఁపుఁబొన్నలలోనఁ బొన్నలై
యలరులలోనఁ దామలరులై నునుదీవలలోనఁ దీవలై
తలిరులలోనఁ గెందలిరుతండములై మృదువాణులగ్ర్యసా
భులు దరహాస లుజ్జ్వలవవు ల్మధురాధర లాటలాడుచున్.

శా. రావే శారిశిరోమణీ హరిమనోరాజీవసంజీవనీ
గోవిందప్రియభాషిణీ విధునిధీకృజ్జావిటప్రేయసీ
యోవిష్ణూత్సవదాయినీ మధురిపుప్రోత్సాహినీ యంచు న
ప్పూవుందోఁట మురారివారిజముఖుల్ పుష్పగ్రహావ్యగ్రలై.

శా. కొమ్మా పాదిరికొమ్మ కమ్మవిరిఁ గైకొమ్మా చలమ్మేల దా
నిమ్మా నిమ్మలనీడ నిమ్మగువ దానిమ్మాసఁ జేరంగ దా
తెమ్మా తేనియ తెమ్మ యిందుఁ దెలిముత్తెమ్మా ప్రసూనమ్మ భా
రమ్మా ప్రాణభరమ్ము నందగు సమీరమ్మానరమ్మా చెలుల్.

సీ. నా చెంగలువమల్లె నాఁచెంగదా మల్లె నా చెంగటికి నంగనాచి పగిది
నీరేల పూఁగొమ్మ యీరేలయని కొమ్మ యీరేలపాటల కెత్త నెలుఁగు
లేమల్లియలచాలు లేమల్లినదిచాలు లేమల్లెవచవాటి గోము కనుము
విరవాదిపాడమాడ విరవాదికొనునాడ విరవాదికలితమై వేడ్క పూది
విరులకేటికిఁ జేరెద విరులతరుల, కిసలములకేలయింత కేకిసల మసలఁ
బొగడదండజయాన యీపొగడదండ, దవనమవ్వనంబు సవరింప దవనతాంగి.

క. కలికికడ నుండకయ చా, యలనొరసిన పుష్పితప్రియాళిముసరసన్
దలఁకొందక పలమందక, తలకొన్నజయాప్తిఁ గన్నతపసింగంటే.

క. మల్లియు నొకపల్లియుఁ దుద, బల్లిదముగ నల్లిసిగలు పట్టుకొనుచు నం
దెల్ల మగతేఁటులుండఁగ, నల్లవదత్కేరి దిట్టులాటలు దెలిపెన్.

క. జొరా వాసన యని యదు, శారదశులమొంద దెంతచల్లనిపలుకు
ల్పైరుకొని కాపువాగడేదు, నారదపటమ్ముం తెనేమి నాళీకముఖీ.

ఉ. క్రొత్తలిరాకు జొంపము ముకుందుడురాఁ డిటఁ గోయఁబోయెడిన్
గత్తులబోసు గాడె కలికాకులకుంజమటంచు రక్తిసం
పత్తిఁ బెనంగెడి న్వసులపాఁతలు గాదటె పూమసంపెగన్
జిత్తము చేర్చి నిచ్చెలువ చిచ్చులకోలగదమ్మ కొమ్మకున్.

సీ. సిగవిరులు నాతిచేతికిఁ దగులకుంన, నిక్కిఁ తివిగాని సంధిరీచక్కిఁసున్న

రంభ యధరఫలం బానిప్రక్కలించె, దేవవల్లభ కనవైతి ద్విజకులంబు. 46

సీ. కలరవారవ మింపు గులికెంగా రంభాపరీరంభగతజంభహారిమదికి
మధుకరీగానంబు మాధుర్యమొసఁగెఁగా మానవీపురుషోత్తమప్రకృతికి
సంపంగితావిపాసంగెఁగా శారదాన్వితధాత్రీప్సితవిభవమునకుఁ
బొగడపుప్పొడి గంపవుడియొప్పు గుప్పెఁగా హైమవతీతబాణాప్తధరకు
ననుచు ననుచువచ్చుచు ల్గనుచుఁ బ్రచుర, లకుచ విచికిలచంపకవికచనిచుల
చూతపరిఫుల్లభల్లాతకీశమాళి, తరులఁ దరుణులు విడిపడి విరులు చిదిమి. 47

లయగ్రాహి.

కుందములు ద్రుంచి యరవిందములు గాంచి మకరందములు నించి నిజతుందములకు న్మా
కందములు చేరి చిగురందములు దూటి మధుబృందములఁ గోరి తమి డెందముల నాదా
నందముల వ్రాలి విరిగందములఁ దేలిన మిలిందములఁ ద్రోలి రొకచందమున వేణిం
గందములు మీటి కని చిందముల నేటి కని కుందములఁ జాటిన ముకుందముకురాస్యల్.

ఉ. త్రుంచిన మోసులు న్విరిచి త్రోచిన కొమ్మలు చించినాకులుం
దించినకాయలు న్సగము ద్రెంచిన తీఁగలు రాల్చుపూవులు
న్వంచిన లేఁతమ్రాకులయి వాటపుఁదోఁట కపివ్రజంబు సం
ధించిన నాఁటియమ్మధువనిం దలపించె వెలందిరాయిడిన్. 49

మహాస్రగ్ధర. మధురానాథు న్వధూటీమధుమధుమథను న్మాధవుం గూడి యంత
న్మధుపాళీమాధుపాళీమధురనినదము న్మాధవీసౌధవీథీ
విధురంభాస్తంభశుంభద్వివిధవిహృతులన్వీటిపీటిప్రకాసా
రధరల్బింబాధరల్పేరఁగఁ జనిరి మహాస్రగ్ధరల్ ముగ్ధగాత్రల్. 50

చ. తటములఁ జుట్టుకొన్న బిగిదన్నిన క్రొన్ననపొన్నగున్నలం
జిటపొటమంచు మంచుజడి చిల్కెడి గొజ్జఁగికి ప్రసాలపుం
జిటిపొటితెనెవానలకుఁ జేసినకాల్వల తేటనీటి ప
ల్లటముల నిక్కినక్కలఁకులచ్చికి మెచ్చిరి వచ్చి నెచ్చెలున్. 51

ఉ. గాత్రము మోయలేని యుదకంబుల కోర్వక పడ్డమబ్బునాఁ
జైత్రుని పూవుఁదేనె కణజంబన శీతఘృణీస్ఫురన్మణీ
ధాత్రిజనించు దైవతపథప్రతిబింబ మనంగ వచ్చు లో
కత్రయభర్త కిడ్డ జలుకాణ మనం గొలనొప్పె నెంతయున్. 52

కలకలహంసధ్వంబుజనిజ; కలకలహంసీరవాంగకలకలకులకో

మలమలయానిలయమధురా, నిలనిలయము కొలనువలను నెలఁతలకొసఁగన్. 53

క. అట్టియెడ నైందవోపల, పట్టికలం గట్టినట్టి పలుమెట్టికల
న్మెట్టిడిగి కొలను జొచ్చిరి, చెట్టాపట్టాలువట్టి శీతాంశుముఖుల్. 54

లయవిభాతి.

మిసమిసని నన్నుఁగవపసలుగని జక్కవలు బిసబిసబిసన్ వసవనసతిడిగి పాఱన్
నొసలిపయి ముంగురుల యొసపరితనంబునకు భసలవిసరంబులును దెసలఁబరువెత్తన్
గుసుమవిశిఖాస్త్రములఁ గుసులకు నడంచు కనుమిసిమి సిరి బేడిసలనిసువులనదల్పన్
గిసలయవిభాతిరుచి లసితపదము లక్కనుతి కసరి విసర స్సరసి మసలిరి కృశాంగుల్.

క. అల్లేమ చనుహాళాహళి, వల్లనె కాదల్ల వళివివాదావళి రా
నల్లవళావళిగల యా, కల్లోలము లెసఁగె హల్లకల్లోలముగన్. 56

క. గుభులు గుభుల్లని దుమికిన, రభసంబున నెగయు నీరు రాజీవముచే
నభమిభవరదుని పదమని, యిభగామిని యొకతె గడిగి యిడియెంబూజల్. 57

క. దరిమెట్టి జిరుకుఁ జట్టులఁ, జరణంబులఁ జక్కఁజూచి జూటిరి చామల్
సరియే మాపదములకని, యరుణాబ్జము శిరము ద్రొక్క నరిగినకరణిన్. 58

చ. కొలఁకు కెలంకుఁ జేరి మఱికొందఱు జీరుకుఁ జల్వరాచరా
పలుకల వెంటజాతి మొలబంటి జలంబుల నిల్చి రంతు లిం
పుల హరిద్వృక్షరంపరల ముంచినయాత్మగభీరభవ్యనా
భులకు సరోవరంబు సరిపోదని లోఁతెఱిఁగించుకైవడిన్. 59

సీ. ఒకచక్కనోలకు లిబుచకుచాకచోచ్ఛ్రయ మింతయొడిసి కేశవుఁడవైతి
వనితచేకొలఁది వైవఁగఁ దుందమంటిన తమ్మిచేఁ బంకజోదరుఁడవైతి
తనజోడు మత్స్యయోద్ధరమంచుఁ గోకంబు వడఁబట్టుకొని చక్రపాణివైతి
పూఁదేనె యరపింపఁ బుటిఁజెంద సఖి కేలనుంచట్టి మధుమథనుండవైతి
కమ్మతామరపుష్పాను లక్కంబు కంతు, లొండొరులు చల్లఁ బీతాంబరుండ వైతి
నేఁడు నిజమంచు నగఁ జొచ్చె నీటిలోన, మగని గుణపేటి సత్యభామావధూటి. 60

సీ. మీఁదఁ జల్లకమాన మిట్టిమీనై పడ్డ మంతునింతకు మోము ముసుచుకొనినఁ
గూడనిత్తునె మాఱుకొని మోరయెత్తినఁ గదిమెద నోరింతకంటెఁ జేయ
నేఁ జిక్కనదుదునే యొటకుఁ జేచాచినఁ బంతమిత్తునె యెంతభంగపడిన
డీకొందునెంత నీటికి నడ్డగట్టినఁ బాఱఁబట్టుదు నెంతబలిమిఁ గన్న
ననియె సాత్రాజితీదేవి తనదు ప్రియుఁ, ఖేలఘామునఁ గాసారకేలిఁ బట్టి

కేలిగురువట్టి వసుదేవుమేలిపట్టి, పిలిచెట్టెంపు జగజెట్టి గేలిగొట్టి. 61

సీ. నునుకురుల్ శైవాలమనుచు లాగితిఁగాని కుటిలత్వమెఱుఁగనే కుముదగంధి
మించుగుబ్బరథాంగమంచు మీటితిఁగాని కాఠిన్యమెఱుఁగనే కంబుకంఠి
హాస మంభోరుహంబంచు గిల్లితిఁగాని యతిరాగమెఱుఁగనే హంసయాన
గట్టివాలుగ వాలుగనుచు ముట్టితిఁగాని చపలత్వమెఱుఁగనే సైకతకటి
భంగముఁ దలంపవలదు తరంగవళిక, నలదు వడిసుళ్ళమాట లావర్తనాభి
యేల యిటులాడ నాళమృణాలబాహ, యనిరి భృంగావలోకలయ్యంబుకేళి. 62

చ. కలకలగొగ్గుతోయముల గగ్గులకాడగు హంసచక్రము
లెక్కలఁకులఁజేరు శైవలము క్రేవలవెల్వడు కల్వతేకులం
దెలివిదొలంగు తామరలతెట్టువగట్టిన తమ్మిపుప్పొడు
ల్గలిగికొలంకు వోలెఁ గలకంఠులచే గిరిఘూర్ణితాంబుధిన్. 63

క. ఉదకవినోదక్రీడం, జెదరినసారంగమదముచేఁ జేతిశత
చ్ఛదమున మైపుప్పొడితో, యదుకులకుంజరము సఖసిధ్యై వడిపడలెన్. 64

సీ. చేయూఁత చాలింపఁ జెల్లుఁబో చల్లగాడ్పులదిట్ట దఱి మెట్టనీదుగాని
యోలవీడఁగనాడు టొప్పుఁబో హిమగంధపాథోధరం బొడఁబడదుగాని
తగిలిపట్టుట మానఁదగవెపో మరుతేఁటితెగ పాటవగసమ్మతిలదుగాని
మునిఁగి తేలుట డించఁదనరుఁబో రాయంచ కోడెనెన్నడ యీయకొనదుగాని
యనుచు నొకభంగి కాసార మపుడు వెడలి, రొడలిబడలిక కైటభద్విడలికచలు
కదలుదురె నాఁటికెగ్గడికత్తె కేలి, చికిలిబెత్తంబుతెరు లింతచేసెఁగాక. 65

క. చాలించి కేళి మన్నన, చాలించిన వలువఁ గట్టి చామీకరవ
చ్చేలాధరజితమణులకు, చేలాధరహావభావహేలాధరలై. 66

సీ. ఒడ్డాణ మిదినాది యొడ్డార మేటికే యొడ్డాయయో దీని కువిద నీకుఁ
గట్టాణిసరి యీక కట్టాచెలియతలకట్టాయె జగజెంత కట్టడులకుఁ
గడియాలడంచుట కడియాలములకె యొక్కడియాలమువ్వె నీగబ్బితోడ
ముంగైమురారి నాముంగైని నిడుమన్న ముంగైపలుకవే కురంగనయన
పేరు దెమ్మన దూఱెదు పేరుగుచ్చి, తాళియడిగినఁ గసరెదు తాళికొనక
యనుచుఁ గైసేసి మత్తకాశినులు డాసి, రాశఁ గోపిపలాశిభిదాసితాశి. 67

ఉ. గచ్చుటరంగులం బసిఁడికంబముల న్వెలయొచ్చు పచ్చరా
లిచ్చిన డాపులం బనిరహిన్ రహిదచ్చిన కొల్చుకెంపుమే

ల్మచ్ఛలఖేచరీచతురలాస్య విచిత్రచరిత్ర చిత్రచే
తోచ్ఛయ రుక్చకచ్ఛకల నుచ్చైముద్రోచిన మేహ చెంగటన్. 68

క. వనితలతోఁ గాసారా, వనితలతోయజసమగ్రవాసన సన్త్రో
వన భోజనందనాపతి, వనభోజన మొకరసాలవాటిం జేసెన్. 69

సీ. రంభాదళంపుటోరల నుప్పుపాడుల్పై సాహకారశలాటుసమితి వడియెఁ
గహల వడ్డన లిడ్డ కమ్మని వడలపైఁ దరుబృందమకరంద ధారకురిసెఁ
జేకొలందిగవంచు చీనిచక్కెరలపై నంశుమత్ఫలచయం బవిస్రవాలె
నతిశీతలతఁగన్న హంసోదకంబుపైఁ బాటలీకుటసూన పటలిగ్రాలె
సిగలపై శారదరజలంబు చిందెవల్లి, తనులపైఁ బర్ణతాలవృంతములు దిరిగ
సంతతాయత్నకృతవస్తు శాఖ్య మొసఁగ, నేజనం బెంచ దీవనభోజనంబు? 70

శా. ఆకమ్రాసవతామ్రపల్లవ నవామ్రావాసభూభోజనం
బాకూలంకషదీర్ఘికాసురభి కహ్లారాంబుసంసేవనం
బాకర్పూరకదళ్యుదారమృదువాత్యానతఽనాత్యాదరం
బాకౌంతేయసహాయకామినుల కాహాహాయొనర్పింపదే. 71

. జాంబూనదపుంబూనిక, డంబూరు మఱుంగు పచ్చహంబూని కటిం
బింబోకకదంబోజ్జ్వల, బింబోష్ఠీకుముదినీందు బింబోదయుఁడై. 72

శా. వీణావాద్యము గద్యపద్యకవితా విద్యావినోదంబు క
ల్యాణీకన్నడపారసీముఖ ముఖాలాపంబు లానద్ధక
ల్యాణీభూత విచిత్రలాస్యము ప్రశస్యాంభోరుహాస్యామణుల్
త్రాణంజూప మురాపహారి హరి యుద్యానోర్విసుండెందగన్. 73

వ. అనిన విని మురాసురారాతితరుహాతివృత్తాంతం బెఱిఁగింపుమని యడుగుటయు. 74

గా. భాషావాక్యవిశేష శేష భువనప్రచ్ఛాదిఘోటచ్ఛటా
హేషాహాస్తికఘోష ఘోషమహితాహృద్వల్లభప్రాపితా
శేషారిక్షితిహాగ్యయావధిపతిశ్రీపూతి కిరీటప్రభా
తోషాపూరిత దిక్పురోరచయ పాథోధీశ ధీమన్ముఖా! 75

సుగంధి. కటకఝిల్లిపురమల్లికాలిజాగరాముదా
కటకమాహురీశిరాజిఘటకలంబ మండువా
ఘటచకోరలోచనా కుచద్వయీలసత్తటో
త్కటపటీరశాద సద్రశధళదిశావిశద్యశా. 76

క. కదనత్రినేత్ర వాణీ, మదిరాక్షీ నటనరంగమందిరవదనా
మదనాగకామినీజన, మదనా మదనాగతురగ మానితసదనా! 77

గద్య.

ఇది శ్రీమద్వేంకటేశ్వర సమగ్రకరుణానుగ్రహాశాశ్వతైశ్వర్య ధుర్యతామహేశ్వర రూ
పరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్యసకలకలావిచక్షణ సమాశ్రితవిద్వత్క
విరక్షణదక్షవీక్షణ యినిగలగోత్రపావన పరిపంథిరాజకల్పితపాదసేవన
దామరల వేంకటాధీశపుత్ర చెన్నభూపాలకకలిసౌభాత్రగురువమాం
బాగర్భశుక్తిముక్తాఫల గురుఘనజసంభవభవశేషభాషామనీషాబల
ప్రతిదినాగతార్థిజనవరప్రదాయక వేంగళనాయకప్రణీతం
బైన బహులాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునం
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

బహులాశ్వచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీతరుణీరమణ పదా, బ్జాతరుణీభూతహృదయ పరమదహృదయా
నీతసుధీవ్రాతదయా, యాతతవిభవేంద్ర వేంకటాధిపచంద్రా! 1

ఉ. అంతటగోపికాహిత హృదంబుజమా బహులాశ్వమేదినీ
కాంతునిపై ఘటించి రతికాంతునితండ్రి నిజాంగనాగణం
బంతిపురంబు నన్నిలిపి యచ్చటసర్వబలంబు లప్పుర
ప్రాంతములందు డించి గమనాప్తికి సుప్తినెదం దలంచినన్. 2

గీ. చట్టుపలఁ బుట్టులేఁగాడ్పుకొట్టునకును, జెట్టుకాయలు రాల్చినయట్టునిట్టు
తొట్టుతొట్టునఁ దారక ల్బిట్టుడుల్పఁ, బిట్టదొర శౌరికట్టెదుటుపడియె. 3

గీ. ఉట్టిపడిమ్రొక్కఁ గతిఁదెల్పు సురగవైరి, వెన్న వెన్నునఁ గొని విన్నువీథికెగసె
నగశిఖరులెల్ల సిగవట్టి దిగిచినట్లు, హల్లకల్లోలముగఁ బ్రాఁతు పెల్లగిల్ల. 4

గీ. ఎగసి మిథిలానగరిబాయ నిగిడి గరుడి, చక్కనడఁదెంచి జవమెక్కఁ జిక్కఁద్రోవఁ
దనదుపైఁ జక్కఁ గరుడకేతనము గదలఁ, గడలిపైఁ బాఱు కప్పలికరణి నపుడు. 5

సీ. చుట్టువేడెము బట్టుచూపుచోఁ గడగట్టి ఘటకారచక్రసంగతి భ్రమింప
నడ్డవేడెంబింత యడ్డవేలుపుఁ జెట్టు పన్నగగమనసంపదలఁ గదల
నట్టునిట్టు దువాళిహావణింప నాసులొక్రొచ్చినా వలిమెట్టు గునిసియాడ
జోడనల్ జూటించుచోఁ గవ్వపుంగొండ వెనువెంటఁ బుట్టచెండనువు మొనప
నిడివినడఁ దెంచుచోటను జడదపటలి, గాలిపటముల రహిఁ దెల్పు గగనవీథిఁ
బులుఁగుబోల్లఁడు గాడ్పుచాడ్పునజగంబుఁ, జౌరఁ జాలు గరుత్మరు జ్జవము నెఱపె. 6

గీ. సింగాణికోలవారిన, రంగునఁ దనగరులు రింగురంగుల మొరయన్.
బంగరుచాయపతంగతు, రంగము హరిమోచి నిబ్బరంబునఁ బఱచెన్. 7

చ. పఱచి మురారిచేల నిజపత్రరుచిచ్ఛటలభ్రకోటికి
న్మెఱపులు గుమ్మరింతలయి మిన్నులఁగంటికి మచ్చగీతలై
చెఱుకు వెలుంగురంగు జిగసోఁకనిచోటికి లేఁతయెండలై
కొఱనెలతాల్పుమువ్వటులకుం దొగరంచునునై రహింపఁగన్. 8

మ. కరిరాట్పట్టనహట్టనారుల నిరీక్షాతాళతళ్యద్యుతుల్
హారికన్గొంటివె మింటికెత్తిన మొగం బమ్మక్క మ్రొక్కించె ము
క్కరచేర్చక్కకుఁ జేరు చుక్కజడతోఁ గాల్ద్రివ్వెడిం జిత్తభూ
తరవారిక్రియ ధాత్రికీలుజడయుం దర్పించి కోరాడెడిన్.

సీ. అదె భానుఁడు ప్రతీచినుదయించితమముచిక్కనఁదెచ్చెననుచుఁబల్కెడునయోధ్య
యదె తటిల్లతిక పూర్వాబ్ధిపానార్థమై యద్దంబుగొనివచ్చె ననియె మధుర
యిదె హాటకవిమాన మెక్కించి కరి వజ్రికప్పతియంపినాఁ డనియె మాయ
యిదె హేమసుమరథం బెక్కి కంతుఁడు సుధాంశుని గూడుకొనివచ్చె ననియెఁ గాశి
వాసిగా నోషధీశైలవరము నుటికి, పెటికికొని తెచ్చుచో నింతపిటికిగాని
హారికిసరివచ్చునని యనినది యవంతి, నిన్ను మోచిన నను జూచి నీరజాక్ష.

మ. అదె వాహ్యాళి బహిర్మహీమహితహర్మ్యస్వర్ణకుంభంబుపా
న్నదెప్రాక్రచ్ఛపగామ్యగాధపరిఖాప్రాంచన్మణీవప్రమ
ల్లదిగో ధూర్జటిధర్మధూర్వహనసమ్యక్చంద్రశాలాధ్వజం
బదె వైదేహవివాహగేహతిలకం బంచుం బ్రశంసించుచున్.

క. చేతోగతిచే భుజగా, రాతి వియత్పదవినుండివ్రాలె న్మిథిలా
భూతలమ్మునవాతావాతి, చేతంబడు నాఁటిమేరుశృంగంబనఁగన్.

క. జననీదాస్యముఁద్రోచె, న్మనుపమ్మృతముఁ దెచ్చి పక్షిమూర్ధన్యుఁడు నేఁ
డును పెంద్రామృతదాతృత, జనకునిదాస్యంబు నిలిపెజగమరుదనఁగన్.

మ. శతపత్రాక్షుఁడుప్రోలుచేరి బహులాశ్వప్రాంగణంబంటినన్
శ్రితదేవుండది వేఱచూచుబహులాశ్వుండ్రోచి మున్నున్న యీ
క్షితిదేవోత్తము నిల్లుసేరనృపుఁడుం జింతించునంచున్రమా
పతియందిర్వుర కేకకాలమున రూపద్వంద్వముండాల్చినన్.

క. శ్రితదేవునింటిముంగటి, కతిజవమునవ్రాలె నప్పు డంతకుమునుము
న్నతగేంద్రుడిగ్గి డిగ్గన, శతపత్రాక్షుండు నృపుహజారము మ్రోలన్.

సీ. జానకీధవపదధ్యానప్రమోదాస్య కమనీయగండభాగములవాఁడు
రఘురామచరణస్మరణధీవికస్వరస్వచ్ఛరోమాంచ గుచ్ఛములవాఁడు
రామార్పితాన్నసత్రప్రహృష్టద్విజాశీరక్షతస్నాతశిరమువాఁడు
రఘుకులాధిపఘనాపఘనసాక్షాత్కారచిత్తాబ్దమననమస్కృతులవాఁడు
హృదయమృగమదరేఖామహీదుహితృ, ధీశసింహాసనత్కనద్దివ్యరత్న

నూత్నపదకంబువాఁడుభూసుతుఁడుజనకుఁ,డపుడుకొలువుండిహరిరాకహావణువినియె,

ఉ. అమ్మహిభర్త వించునె రయమ్మున లేచి భయమ్ముభక్తి డెం
దమ్మునఁ గప్పి ముప్పిరిగొనం గొనసాగిన యానధాటిహ
ర్మ్యమ్ములుదాఁటి రామజపమాలిక నేలిక నెన్నుకొంచు నె
త్తమ్మికటారిరాచదొరతండ్రిపదంబులవ్రాలె నయ్యెడన్.

క. కడలిదొరకూర్మియల్లుని, యడుగులఁబడి విడువఁజాల కన్నరపతియుం
దడిచెమట ముజ్జగంబులు, గడిగినపాదములు కడిగెఁ గన్నీటి జడిన్.

శా. లేవోయన్న సుభద్రయన్న పదనాళీకంబు భూమీధవుం
డేవేళన్ విడఁ డయ్యె నందదరవిందామందమారంద హే
లావిస్రంభమిళిందడింభక మదల్పం బోనిచందంబునన్
భావత్పల్లవపాళి కోకిలము లేవం బోనిచందంబునన్.

చ. మురహరుఁడెత్తెఁ బాదముల మ్రొగ్గిన భూవిభునాల్గుచేతులం
బురహరుఁ డాయుధం బిడినపోలిక ధాతసృజించెఁదత్పురీ
ధరజనకాకృతి న్నిలుప దన్ గని మ్రొక్కిన యాత్మభక్తికిన్
గరచరణాదులబ్బెనని కౌతుకచాతురి నెత్తువైఖరిన్.

క. హరిలేవనెత్తి యుర్వర, నర మత్తిన యిసుముదుడిచి యుర్వీశు క
న్తరబాష్పధార తనబం, గరుదుప్పటి నొత్తి బత్తిగడలుకొల్పంగన్.

క. అప్పరమభక్తు వక్త్రిమె, తప్పక కనునప్పుడెదను దాత్పర్యరసం
బుప్పతిలఁ బట్టుచాలమి, గుప్పునఁ గన్నీరు వచ్చెగోవిందునకున్.

శా. ఆకంసారికి డాకరం బొసఁగి జీరాడంగ బంగారపుం
గోకంచుల్వలకేలఁబట్టి హరిఁ దోడ్కొంచు న్నిజాంతఃపుర
ప్రాకారంబులు దాఁటి హెగ్గడులు యోరంపట్టి యట్టిట్టువో
వాకిళ్లెల్లను దాటి, చప్పరము లోవం జేరిరాజయ్యెడన్.

మ. మగరాటంకు మిటారి పచ్చనవలా మంజిష్ఠి రెంటెంబుసో
యగపుం గల్మికిఁ గ్రొత్తలత్తుకల చాయల్ దిద్ద జాల్ నిద్దపుం
బగడంపుం బనికంబపుం బసలు కన్పట్టంగ బిట్టైత్తి క
ట్టుగజంబెన్నదికట్లు దిన్నతెర మీటుల్లగ్గు సౌధంబునన్.

క. శయ్యాగారసమీప ని, కాయ్యాజిరరచితరత్నఖచితవితర్దిం
జెయ్యాడు రత్నకంబళి, నయ్యాదవసార్వభౌముఁడయ్యెడ నుంచెన్.

క. అందు గుణసింధు బంధులఁ, జందనగంధుల నిజాంబుజాతేక్షణలన్
నందప్రియనందనునకు, వందన మొనరింపఁజేసి వర్ణితభక్తిన్.
క. పన్నీటఁగడిగి పదములు, పొన్నలపొన్నలశౌరిపూజించుచుఁద
త్పన్నీరము నిజశిరమున, యున్నృపతి వహించి గృహమహీన్ రహిఁ జెలికిన్.
క. అప్పుడు రుక్మిణిమురహరుఁ డప్పనయిడఁ గూరుచుండి హరిహస్తాబ్జం
బప్పార్థివుఁ డొదలనిడి, చొప్పడ నేత్రములనొత్తుచున్ జేర్కొనుచున్.
సీ. గోరక్షణమునకై గోవర్ధనమహీధ్రి మెత్తిన నాఁడెంతయిలెక్కనొక్కొ
కువలయాపీడంబు కొనగొమ్ము వట్టి పెకల్చిన నాఁడెంత కందెనొక్కొ
చాణూరమల్లవక్షఃకవాటతటంబు వొడిచిన నాఁడెంత యిడిసెనొక్కొ
యుగ్రిసేనునిపట్టి నొడసి ముందలవట్టి తిగిచిన నాఁడెంత తెగియెనొక్కొ
కటకటా తమ్మితలిరులకంటె నున్న, నున్నయిక్కేలుగాసి కెట్లోర్చెమిగుల
నొగిలె నోతండ్రియని తొంటి నొప్పిదీఱ, నట్టివలచేయి గట్టిగాఁ బట్టిపట్టి.
సీ. బండిరాకాసిరా దండిరాకాసించి పడఁదన్నుచో నొప్పి దొడరకున్నె
కాళియాహిస్ఫటాకాళియాహతిచోట నుత్తమాంగంబు రాలొత్తకున్నె
కడిమిచెట్టునకెక్కి కడిమిమైఁ గాళింది నడిమికి దుముకుచో నలఁగకున్నె
మగలరాయని తేరి నొగల నుండి ధరిత్రి వగుల గుప్పించుచో నొగులకున్నె
కొత్తనెత్తమ్మికంటెను మెత్తనైన, యుత్తరిలిరుటాకు టడుగంచు నీశ్వరాంఘ్రి
యొత్తి యొత్తి కనుంగవ నొత్తియొత్తి, బత్తివర్తిల్ల నారాచహత్తివలికి.
శా. పాతాళంబున నిల్లుగట్టి బలినీబంటొంటి మైనుండఁగా
భ్రాతంగాదని నీవ దిక్కని పదాబ్జం బొదలం దాల్చి వి
ఖ్యాతిన్ లంకవిభీషణుండు కలుగంగా మాను లట్లుండఁగా
నాతండ్రీ ననుఁగోరి వచ్చితిటకున్ నాభాగ్యమే మెంచెదన్.
ఉ. కొండలఁగోనలం నిలిచి కూటికిఁగూరకుఁ వింత యింతలే
కెండకువానకుంజలికి నిచ్చఁ జలింపక రాఁతఁజేసి న
ట్లుండి నినుం దలంచు నరు నొక్కనిదాఁకి తలంచవీవు నా
యండకువచ్చి నావెతలనన్నియుఁ దీర్చితి నందనందనా.
క. భక్తులులేరో మారుత, భుక్తుల ముక్తులకుఁ బాలుపడు శమదమసం
భక్తులులేరో నీ పద, భక్తులు లేకున్న నాకు ఫలదుఁడవనుచున్.
క. అభివందన మానకదుం, దుభినందనమణికిఁ జేసి తోయదరేఖా.

నిభునిం దనపాలిటి శ్రీ, విభునిం దనరించె నతుల వివిధస్తుతులన్.

వ. అప్పుడు పరమానందరమాకందళిత హృదయారవిందుండై గోవిందుండు భూపురంద
రున కిట్లనియె.

మ. అలరుక్మాంగదశౌనకార్జునులఁ బ్రహ్లాదున్ శుకున్ వ్యాసభీ
ష్ములను న్నారదునిం బరాశరు వసిష్ఠుం బుండరీకాంబరీ
షుల నాదాల్భ్య విభీషణుంగనమొ యాసొంపు ల్విమర్శింపమో
యలఘుగ్రామణి నిన్నుఁ బోలఁగల దాసాగ్రేసరుం గంటిమే.

సీ. ఈయింతులకటాక్ష మిభరాజవరదపూజాంబుజంబున కభియాతిగాదె
యీజవ్వనులనవ్వు శ్రీజానిచరణపుష్పాఘ్రాణమునకుఁ బ్రత్యర్థిగాదె
యీకలికిగమి పల్కు కృష్ణకథాసుధామాధుర్యమునకుఁ విరోధిగాదె
యీచానగమిగాన మీశ్వరముఖకౌముదీధ్యానమునకు విద్వేషిగాదె
యిట్టిభోగమహాభాగ్యహేల నోల, లాడుచుండియు మామీఁది యాదరంబుఁ
దివియ వౌరౌర శుకవామదేవులకును, లేనిసుఖ మబ్బె నీకు భూజానిచంద్ర.

సీ. మదనాగగామినీ వదనాబ్జదర్శనోత్సవవేళ నానాభిఁ దలఁపఁగలఁడె
ముకురాననామణీచికురావలోకంబుతటి నానెమిలికుంచెఁ దలఁపఁగలఁడె
ఘనకచాకంఠజఘనదృష్టియెడల నాదరసుదర్శనములఁ దలఁపఁగలఁడె
వరకటీభ్రూలతాధరవీక్షితముల నాధర్మకౌస్తుభములఁ దలఁపఁగలఁడె
యొకఁడు నినుబలెఁ దమిరెంటనొకటిగాఁగఁ, గవులుతలఁచిన తలఁపులుదవులు గాక
చింత యిటు చేయనేటికిఁ జెల్లెనయ్య, రాజఋషివయ్య బహులాశ్వరాజవర్య!

క. అనిమెచ్చి పచ్చవిలుతుని, జనకుఁడు పడుకింటి పసిఁడిచప్పరమంచం
బునఁ బవ్వళించె బహుళా, శ్వనరేశ్వరుఁ డూడిగంపు చాతురిఁ జూపన్.

సీ. ఇతరాస్యవీటికాధృతహస్త మురవైరి విడెముఁగొమ్మని యొత్తు వేఁడు తెఱఁగు
తనువేఁడు చొకతె చన్మొన లంటి హరినోర్తు కొనకంటఁ గినుకంటఁ గనినచూడ్కి
కడలియల్లుఁడు పోఁకముడియూడిచిన నొక్కయన్ను కన్నులు మూసికొన్నసిగ్గు
పుంభావరతి జెల్వపొలఁతి నలసి తంచు బిసరుహాక్షుఁడు పిక్కపిసుకు సెవరు
వనరుహోదరుఁ డేగురంగనలకిచ్చు, క్రీడ నేర్పెచ్చు చిత్రచరిత్రపటము
లాగు గని చక్రి ధాత్రీకళత్రుఁ బొగడె, మామకధ్యాన మెందును మానఁడనుచు.

క. అపరాంబురాశి మునిగెం, దపనుఁడు దనకరములకును దగులక పంకా
ల్యుపధి న్వనధిం డాఁగిన, కపటాంధము బైటవైవఁ గదలుట వోలెన్.

క. ఆదిసుమాంజలి యిచ్చి మ, హాదేవుఁడు తెరవు గట్టునటువలె నర్ఘ్యం
బాదుల నిడి భూసురుఁ డీ, యాదిత్యుఁడు బ్రహ్మ మని రయంబునఁ దిరిగెన్.

మ. కకుబంతంబులు వేసిమ్రోసె సకలాకాశావకాశంబుల
న్వకునంబు ల్శకునంబు లయ్యెఁ గులటాచంద్రాస్య కబ్జంబు క్రో
రక మయ్యెం గర మయ్యెఁ గైరవము చక్రశ్రేణిగుండెల్వకా
వక లయ్యె న్నేక లయ్యె పాంథజనతాస్వాంతంబు లంతంతకున్.

సీ. ఉండినట్లనె యుండి యువిద ముంగలలే దిదేమొకో యని చూచు నిరుగెలంకు
చూచి వెన్కకు వ్రాలి యీచెంత లేకున్కి గగనవారి ఖగాలి కెగసి వెదకు
వెదకి లో వెతఁ గుందు వెతఁ గుంది యొం డొంటి కామెతపుల్గుల కలిగి పొగులు
పొగిలి యంబుజవనంబునకు గుప్పునఁ బడుఁ బడి తామరల మీఁదిపక్కి లరయు
నరసి సరసీరుహాకరంబొరసి వెడలు, బడలుఁ గడలు విలోకించు నొడలు మఱచుఁ
జఱచు నెఱకులఁ దఱచు వాఁదెఱచు నఱచుఁ, గోకిఁగానక యొక చక్రవాకమపుడు.

సీ. భానుశతాంగంబు పడినప్పు డెగసిన పాథోనిధానాబ్జపాంసు వనఁగ
నర్కుఁడాశరుచక్కి యంబరాంచలమునఁ దుడిచిన ఖల్లావృతోయ మనఁగ
వరుణారుణాధర లరుణాగ్రమునఁ దిప్పి యటఁ జల్లు నారాత్రికాన్న మనఁగ
వారుణాలయ భిత్తి వసి చిక్కు రవితేరి ప్రక్కచందురుకావి పెక్కు మనఁగఁ
గదిసెఁ బాశాయుధాశావకాశమునఁ గు, శేశయమణీశకలశైలజేశకేశ
పాశభరశాతకుంభ శుంభత్కుసుంభ, రాశినీకాశసంధ్యాప్రకాశపటలి.

సీ. హస్తమస్తవిపాతిహరిదశ్వరథచక్రనేమిఘాతోదితానిలసఖంబొ
అహరీశవిరహతాపహుతాశకృశపాశధరదిశాకిసలయ తలిర భరమొ
రజనీకరోదయప్రాక్పశ్చిమహరిన్నిగూహనాగతకోకకోటిరుచిరొ
నిటలాక్షునటనాది పటుపుష్పపుటదత్తకరవీరసుమనఃప్రకాండ చయమొ
సాశ్వకస్యందనదినేశ్వరావగాహ, గగనవీథీసముత్పతత్కంఠిరాజ
సంజరంజత్ప్రవాళపుంజమొ యనంగ, సంజక్రొంజిగి మెఱసి కెంజాయనెఱసె.

సీ. తనకు వన్నియఁ దెచ్చుతమి కగ్ని తెచ్చియర్పణము చేసిన తనపదవి యనఁగ
నెడమధుసేవకై యిడు రాత్రికి బలుండు గట్టించు తాఁగట్టుపుట్టు మనఁగ
నొకచోట నిల్వనీఁ డుగ్రాంశుఁ డని నిశాశరణమొందిననిజచ్ఛాయ యనఁగఁ
దనతండ్రిపాటుఁ గోరినసంజను జయించు రజనిఁ గూడిన యినాత్మజ యనంగ
నంధకధ్వంసి కంధరాకంధరాళి, సింధుబంధుస్తనంధయీ జీవితేశ

గంధసింధురపాణింధమాంధతమస, మల్లికకుబంతసంధి సంధిల్లె నపుడు,

ఉ. చెప్పకు దుప్పటీముసుఁగు చెయ్వులు గోడమటుంగు లేటికిం
జొప్పడు శూన్యగేహములచో టదియేల నికుంజ మేల మా
కిప్పుడు శంభళీభవన మేటికిఁ బైరులయోర లేటి కం
చప్పుడు చిమ్మచీఁకటి బయళ్ల రమించిరి జారదంపతుల్.

మ. అకటా! యిక్కువ చెప్పిరాకునికి యేమంచుం దదీయాలయో
ర్వికి డాయుం దలవాఁకిట న్నిలక సారెం జేయు సంచారము
ల్సకిలించు బ్రకటించుఁబాటఁ బరుఁ బిల్వంజూచు జారుండు బం
ధకి సంధింపమి కంధకారసమయాంతఃప్రాప్తి సంతప్తుఁడై.

చ. విటుఁడు బహుప్రకారములవేఁడ నొడంబడి క్రీడఁ గోరి వాఁ
కిటికరుదెంచు మళ్ళిచను గేళిదెస న్భయసంభ్రమాప్తిమై
నటు నిటుఁ జూచుఁ జీమ చిటు కన్నఁ దలంకుచు వచ్చి జారుకాఁ
గిట నవజారిణీమణి సుఖించు మృషాభ్యసనానుషంగయై.

సీ. తపనకృపాణికాధారానిపతిత దానవరాట్కపాలమాలిక లనంగ
గర్వితాసురఖడ్గఘాతనిర్గళితాభ్రమణిఘోటకంతకింకిణులనంగ
మందేహముఖదైత్యసందోహభిద్బాణువర్షి లేఖ ప్రసవంబులనంగఁ
దరణిపాతధ్వనిస్తనితోత్పతద్గగనాంకోలలగ్న బీజాళులనఁగఁ
బ్రొద్దుగ్రుంకినఁ బోలేక పుల్లసిలుచు, బయటఁ బవళించునినుఁగొల్చుభటు లనంగ
జండకరసైన్య మందంద వండికొనిన, సుద్దపొక్కం డ్లనఁగ నిక్కెఁ జుక్కలంత.

చ. కుముదము వాఁడుదీర్చి ధరకుం గలతాపము దీర్చి మింటిబ
ల్తిమిర మడంచి పాంథులకు దృష్టియొసంగి చకోరికానికా
యములకుఁ బథ్యపానముల నారసి యోషధివృద్ధిగన్న వాఁ
డమృతకరుండు దోఁచెను సుధాంబునిధిందివిషద్విపక్రియన్.

క. ఆగారమరీచికి నుద, యాగతరక్తిమ విచిత్రమన నేల నిశా
యోగమునసూధార శ్శక్కి, రాగం బెంతయు నిరంతరం బగుటరుదే.

సీ. కాత్తలత్తుకబిళ్లఁ గొల్లలాడఁగఁజాలు రాగంబు తనురుధిరంబు గాఁగ
సారంగమదపంక సంఘాత్కళంకంబు మానితోరఃపీఠిమసటు గాఁగఁ
జలదధ్వగులసోఁకు నులిచందువెన్నెల లెన్నేను దొలచుపన్నీరు గాఁగఁ
వతసాంద్రచంద్రికాధవళితాంబరవీథిఁ బఱచిన పరిశునపటము గాఁగఁ

నంటిమిన్ను సముద్రినివంటి తండ్రి, పారమున కూర్మిక లాసంగఁ బ్రోచి కపుడు
తారకాహితతనయావతంసకంబు, చంద్రుఁ డుదయించు పెత్తెఁగించె జగములకును.

క. అవసరవైద్యశిరోమణి, తొవతాపము దీఱ మందుఁ దూఁగించుటకై
యివల జల మింకవైచిన, నవనీత మనంగఁ దూర్పున వెన్నెలవొడిచెన్.

ఉ. చందురుకందు, ముందు పురశాసనుఁ డిడ్డరసాళతాంగపుం
గంబెన, క్రీడికూర్మి చెలికానిక నీనిక, యల్ల రోహిణీ
చందనగంధి గుబ్బచనుసాదన బొమ్మునఁ గాచుకాయ, సం
క్రందనమంత్రి దారయనురాగమునం గను డాగనం దగున్.

క. అత్తఱి వెన్నెలచేఁ దళు, కొత్తునజాండమున బుక్షయుక్చంద్రుఁడు భా
స్వత్తక్రికలశి కుదుపల, మొత్తముతోఁ దేలువెన్నముద్దం బోలెన్.

శా. రారేకన్నగు చెక్కుటద్దములు దోరంబార నానందపుం
బారావారములోఁ మునింగి కులుకుం బాంలిండ్లపైఁ బల్మఱున్
జీరల్జాఱ బజారపుంబలుకులం జిట్టాడుచుం బాడుచు
న్నారాచొక్కుల దిక్కులం దిరిగి రెన్నం గన్నె లవ్వెన్నెలన్.

వ. ఆసమయంబున విలాసమయరామభద్రవిలోకనోన్నిద్రదయారసప్రసన్నంబు లైన వెన్నెలలు క్రొన్నెలతాలుపు నంజతిరుపుగట్టిన కొట్టువడి మైపట్టు నడలి భసితలసితంబు లన సాయంవికసితమల్లీమతల్లికా మరీచివీచిక లన డోలికాయమానమానసాధిక పథికవధూపృథూరోవీథికామదనవివిధవిజయలబ్ధకుసుమాయుధయోధనిర్నిరోధవిశదయశంబు లన విశ్వవిశ్వంభరాగుంభననిరవకాశసాకాశవిరహావత్తకాశినీశరీరశిరీషకాశనీకాశవైశద్యప్రకాశంబులన భూనభోంతరదంతురితకలహాంతరితనాయికానాయకానిలసఖశిఖాముఖంబునం గ్రాఁగి క్రాఁగి పైఁబొంగిపారఁ జిప్పాటినసుధాలహరులన దండయాత్రాసముద్దండుండై పుండ్రకోదండుండు వెడలి ఖండపరశువుం జుట్టి వెండికొండకుం బుటము వెట్టినం గరంగి తొరంగు తరంగితతారనీరపూరంబు లనఁ దదీయామలకులంబున గగనంబు వగులుట నలుమొగంబులం బ్రవహించునంబరవాహినీశంబరంబు లన రాజు దానంబు సేయఁ దోయజార్భకాండ హిరణ్యగర్భంబునం బోసిన సమధిక దధిస్నిగ్ధదుగ్ధంబు లన దుగ్ధపారావారకుమారకంఠీరవంబు కరనాళంబులఁ దారకలపయిం జిమ్మిన పన్నీరవారంబు లన గుండుంబులుఁగులవేఁటకాఁడు కాముక సంకేతనికేతగచ్ఛదిచ్ఛావతులపై వైచినపువ్వువలల చిమ్మనఁ దామరసాహితాలంకృతామరసరణిచామరచాకచక్యంబు లనఁ జెందొవవిందు మొవి కెందలిరు విందున

కుం జుక్కలవెలందిమంది యలందినం జిందువెలందిగందవోల్లన బృందారక బింబా
ధరాపయోధరధరాధరాగ్రపాతిమురాసురారాతినూతిభల్లనిర్భేదనగళితముక్తాహార
చూర్ణంబులనఁ బూర్ణసౌగంధికబాంధవుం డంధకారకంధరంబులపై గంధవాహాశ
రసంధానంబు చేయ నెగసిన ఋక్షురంగవల్లికాతల్లజరజంబు లన సౌధయూధంబు
లకు సన్నసున్నంబు చేసి విచక్షణసూక్ష్మతారాక్షరవాచక ధావనంబునకుం దావలం
బయ్యెఁ బొమ్మన బ్రహ్మాండ కరండంబు నిండిన రేయెండ చంద్రఖండంబు లఖండ
చకోరీకాండంబులు గని పయోభాండంబునకుం జొరంబడు నిబిడబిడాలజాలంబులలీ
ల నరవిందమరందంబునకుం గ్రిందుకొనుమిళిందబృందంబుల చందంబున నాఁపచే
నికిం దలఁపడు నాఁబసరంబులపస మూరుకొనమెక్కి యామెక్కినలెక్కించి మిక్కి
లిం జొక్కిపడు జక్కవపడంతులును జక్కవలకుం దోడు మక్కువ టెక్కువలం దగి
లి పిగిలిన మనంబునం గమనసమాగమంబున కెదురుచూచి ముదురుచందురువెలుంగ
సెకల శకలంబు లయ్యె సకలాంగంబు లని వకావకలై యిసుకల వసతుల నడుగిడ
నోడి సుడివడి తొక్కనిచోట్లుదొక్కి రక్కన్న సురపొన్నగున్నలం గూడి
లిరుటెండల వెడలినయుడురాడాతపంబుం బొడలకుఁ బొడలువెట్టి గట్టి ముసుంగి
పానం గెడి చెంగటి తిన్నెలం బైటఁబైఁట పైరిణీచెఱంగుల రింగున క్రొమ్ముడిముఁ
విడుట లెఱుంగక హృదయంగముల యంగముల బిగికౌఁగిటం బెనంగు ననుంగునను
గులుకుగుబ్బచన్నుల యన్నులంగొంచి కన్నులవింటిజో దంపతులకువచ్చిన యీాద
పతులకుం జలువ చప్పరంబుప్పరంబు గామి చెప్పకప్పటి కిప్పటికిం జొప్పడ దిక్కు
కి కట్టెండ నెట్లుండ నేర్చితో యని కటకటంబడు కటతటాశ్రుధారాపాతభార
న్విత వియుక్తశాతోదరీ సముదయంబును సముదయంబున్నైన కౌముదీజాలంబుచే
జాలుకొన్న మున్నీటి పన్నీటి పట్టికల పాషాణపుఁ బట్టికల మెట్టికల నీరుఁగా
చి భవదీయ విపంచికాసంచిత సమంచిత సంగీతభంగిం గరంగిన రాల జలంబనెడి
జనఖుల నిఖిలముఖస్తుతికి నంగీకరించుకురంగీలాంఛన శిలాంచన చణవితర్దికాంతదే
విశ్రమణశ్రేణి విశ్రుతశ్రేణి వైణికశ్రేణియుం గరంగి రేఁటని రాణించు నయ
వసరంబున.

క. అటవి దిశాకటకస్మ, త్కటనిష్కుటవాటి గోపికాపికవాణుల్
నిటలాక్షభయదభల్లక, భటకుటిలభ్రుకుటిభగ్నభగ్నాశయలై.

క. కటికి తొగరాచయెండలు, పిటపిటఁగాయంగ మేను బీఁటలువాఱెం
గటకట శిలవిశంకట, కటికేలానిలువ నీరు [illegible] ముసుంగా

క. ఒంటిని నెటులుంటివో వా, ల్గంటిని జేరొక్కన్నఁ గళవళంబున నాపే
రంటిన పలుకులు గనునీ, కంటి కరయో! నిదుర యెట్టుఁగంటిమురారీ!

క. గబ్బిచెలీ! గుబ్బలి నీ, గుబ్బని మది నుబ్బి కేలఁ గొని యెత్తితిఁగా
కబ్బురువునకేనాయిది, దబ్బర కా దన్న వలపుఁ దలఁపు మురారీ!

క. బాల భవ దధరశర్కర, వేలాగులఁ బ్రోచె దానవీధవకృతముల్
నాలుక చేఁ దుదరము మ, ట్రైలాడు నటంట నుఱచితేమి మురారీ!

ఉ. రాతిరి ఱాతిగుండె నధరం బిడకుండిన రాక యుందువే
వా తెర దొండపంటి చవి వాసిగదా కొదదీఱెనంచు రా
వైతివి బింబసేవనమయా రెవఃహోమతి హానిసేయుదే
యాతఁడిఁజిల్కరాచమువు లింతి యుదాహరణంబు లోహరీ.

ఉ. క్రిక్కిఱియం గవుంగిట బిగించెదు నీయెదకౌస్తుభంబు నా
చిక్కని గుబ్బసందిటను జిక్కను దుత్తుము రా నటన్న నీ
చక్కరమోవి మానికమె చక్కఁగఁ జిక్కె నదేటి కన్న మే
ల్గ్రిక్కన నెక్కళావతికిఁ గానుక చేసితొ నందనందనా!

ఉ. పాటలగంధి నీపెదవి పైకొను నాపలుమోపఁగాఁ జువి
మీ టమృతంబు కఱటె నని మెక్కుమఘాన్నము వ్రజి సత్రపుం
గూటికి మాధురీమహిమ కూడదు సున్మనుకొన్న ముచ్చటల్
మాటికి నేవఘూటికి సమర్పణ చేసితొ కేశిమర్దనా!

సీ. కేలీవనీవేణుగీతాగతభుజంగభీమ తప్పృక్షశ్చపేటపములు
చుంబనవితరణాసులభాంతరంగమత్కంఠపీఠార్పిత కౌస్తుభములు
గళనఖాంకావలోకనరక్తదృగనుక్తమద్గా త్రపతితత్వదుస్థతములు
భూపగోష్ఠీదార్ఘిమాపరాధానీత పరలబ్ధమణిసాలభంజికములు
శారికోటీరితాన్యోన్యసరసతములు, వింతలు దలంపవైతిగా యింతయైన
యనృతసంసార బర్హిబర్హావతంస, కంసవిధ్వంస హృతగోపికారిరంస.

సీ. హరిశిలాసారంబు హరియింప నెఱివేణి కనుదోయి బాణరేఖను హరించె
మధురాధరోష్ఠంబు మధువిదారణ మానఁ దాళభేదము పయోధరము లానె
రోమాళి వ్యాళవిరోధంబు నొందిన శకటాంగదమనంబు జఘన మొందె
నూరుచారుత వారణోత్పాటనముఁ బూన హంసాపహృతి పూనెయానమహిమ

మహిఁ నీయొక్కయంగంబు మారుగలదె, యేనెదురె నీకుఁ దప్పు సహింపు మనిన
దయ దలఁపవైతి హరి హరిహయమహీజ, హరి యమునావిహారి మురాసురారి!

సీ. అతను తుపాకిగుం డటులుండు మనియెఁగా యతినిష్ఠురశరాగ్రి మడ్డగించి
వలరాచతూపు దైవము తొలంగించెఁగా యతులకృపాణిచాఁ టగుటఁజేసి
దర్పకకరవాలధారఁ దప్పించెఁగా యనుఁగుఁజేనుఁగు మఱుఁగైకడంగి
రతిరాజ భద్రేభరాజంబు నిలిపెఁగా బలితంపు రాతెట్టు గలుగఁబట్టి
యంచుఁజెలియంచుఁ జలియించు నసమభసల, కుసుమకిసలయ పికశాఖలెసఁగఁగాంచి
పంచశరశాత శరజాత పాతజాత, భీతి యేరీతిఁ ద్రోచెదో బిసరుహాక్ష.

సీ. నీసోగజడఁ జూచి యాసూటి సాన నంపముగఁ బట్టించితి నందకంబు
నీచిన్ని బొమదోయిఁ జూచి మేల్బంతిగాఁజక్క దిద్దితి వంక శార్ఙ్గమునకు
నీమోవిజిగిఁ జూచి నిన్నమొన్నను మెఱుఁ గింతవెట్టించితి హృదయమణికి
నీచొకారపుమేనుఁ జూచి పచాటేంటి వన్నియఁ గూర్చితి ధర్మపటికిఁ
గలికి నీజంఘ పసఁ జూచి కౌదెమకర, కుండలంబులు చక్కఁ జెక్కుటకు నిడితి
నొక్కనిమిషంబునినుఁ జూడకుండఁగలనె, యనినమధురోక్తి మఱవితే యంబుజాక్ష.

మ. విమలాంగీమణులందు నీక తగుఁబో వేణీభరం బెంత యం
దమువాటిల్లె నటంటి నాఁటికి ముకుందా నేఁడు నీకేటికిన్
యమునావీచివిహారమో, భుజగభోగాగ్రికలాస్యప్రపం
చమొ, తాపింఛవనీతలాంచశిఖిపింఛప్రేక్షణాపేక్షయో.

శా. మందారాగమకేళి హేలితనయాంభఃక్రీడనాభోగ మా
బృందాళిందవిహార మామురళికాభిస్తారణాకృష్ట గో
బృందప్రోన్నమిత శ్రుతిశ్రవణసంపీయూషపరం బట్టి యా
నందం బౌనొకొ యింక నొక్కపరి కృష్ణా వృష్ణివంశాగ్రణీ.

గీ. అనుచు గోపిక లోపికల్ హావణుపడక, తమి నిలుపలేక తా మట్టి తమునిఁ జంద్ర
మీనకేతను లిద్దఱి మింట నుంట, మండుచును జెండుచుండు దంభమున కలిగి.

సీ. మొదల వనగ్రామమున జన్మమొందుట పాడయెమ్మె నెమ్మేనఁ గడలుకొనుట
పాంథసంఘములకు భయమింత చూపుట గట్టిగా వృగి ననిఁ బట్టుకొనుట
పశుపతి శీర్షంబుపైఁ జౌకళించుట నఖరపాదాహతి నాటుకొనుట
గుణపు సత్సంతానమున వాసి లోఁగొంట పుండరీకపదాఖ్యఁ బూనుకొనుట

బెబ్బులికి నీకు నింతైన భేదమేది, పదరి కన్నులముందఱఁ బడ్డవానిఁ
గాని చెనకనిగుణ ముంకు దానియందు, నొకటి కారుణ్యరహిత యోయుత్పలహిత.

ఉ. తెల్లని మంటగాని యిది తిన్నని వెన్నెల గాదు కంటివా
హల్లకమిత్ర్ర నీదుసెక లంటమి మింటికి గందు వొందునో
నల్లనిదానో కల్వ నిశ నైల్యము నొందునో మేను గందునో
యల్ల తమోగుణంబు నలుపందునో కాళిమ రాహు వొందునో.

ఉ. వెన్నెలచొక్క చల్లి యరవిందకులంబుల నిద్రదెర్చి పై
నున్న సిరిన్ హరించినటు లోహరిణాంక వెలుంగు కత్తులం
గన్నెలయంగము ల్నిశినిఁ గన్నము చేసి ప్రమోద మెత్తగా
మున్నెఖిలాఙ్ఞ కర్తుఁడవు ముచ్చులరాజవుగాక రాజవే.

శా. న్యగ్రోధాంకుఁడు సోముఁ డంధకహరుం డాఖ్యైణుఁ డీవొటనో
యుగ్రత్వంబు ఘటించె దింతిపయి నోహో యైన నేమాయె నే
కగ్రీవంబుగఁ గంతుఁ డుం దిరుగఁబోఁగా వానిఁ గ్రోధాగ్ని సో
మగ్రిం గాంచిన నీవయీశ్వరుఁడ వాహా రోహిణీవల్లభా !

గీ. ఉదయరాగంబు నీకెక్కుడిది మృగాంక, కామినీకంఠరక్త మాకంఠముగను
ద్రావఁదక్కొంతి వెలిఁగ్రక్కెఁజూ వెకాక, యున్నఁగడు పిట్టితన్నులుదన్ను టెట్లు.

క. కలహించెఁ గాని నినుమొ, క్కలమున రాహువు గళంబుఁ గబళించినచోఁ
గళ దాఁకి పడినచంద్రా, కలకంఠీకులము లింత కలవర పడునే.

క. ఉదయాస్తమయములకు నీ, కుదనిధియుదరంబె మార్గ మొక మకరియుని
న్నదమడఁగింపదు కరిబలెఁ, దుదినేటికి నైనఁ జేరి తోయజవైరీ!

గీ. పంచశర నిన్ను వజ్రి చేపట్టి పిడుగు, తునుకనంచు గిరీశుపైఁ దూటునటుల
నచలకుచలందు గర్జించె దార క్రీడఁ దోడునీడలపై దాడిఁగూడు టెటులు.

ఉ. ఏయెడ విల్లునమ్ము లొకయించుక యేమఱ కుంట పాంథులం
గూయఁగఁ బట్టి గొంతుకలు గోయుట యీశ్వరునంత వానిపై
సాయక మొక్కఁడేసి పగసాదుకొనం దుది నూడుదిప్పటన్
బోయకు నీకునంతరముఁ బొందునె యెందును శంబరాంతకా.

మ. తొలుదొల్తన్ హరిచేతఁ బెంపుఁగని తోడ్తోడన్ గిరీశున్ హాళా
హాళిమై నోర్చ మహాసితాంగరుచి సామర్థ్యంబు మీఱ న్సదా

నలసద్విగ్రహారాగహారి వగుటఁ ధాత్రి స్వాతం జెట్టుచో
నిలయందు న్మనిపోటకా దశనిపై తేనుందు శ్రీనందనా.

సీ. నారీకవచునోర్చి నగెఁ గాక భృగుసూతి నారీకవచు నేసెనా శరాళి
విఱిచికొనియెఁగాక విలు జానకీజాని విఱుగ నేసెనె యుమావిభు మనంబు
వింటి పిట్టోడిచెఁగా కొంటిపోరున శూలి వింటిపెట్టునఁ భార్థు వెతల నిడెనె
యనలంబు సొత్తెఁగా ననియెఁగా కహితుపై ననలంబు వర్షించెనా నరుండు
నాకరణినంచు విలుకాండ్ర నైకమునకుఁ, బుండ్రధనువున వేతురా పువ్వు విరుదు.
నిన్ను నీచాప ముగ్రులై యున్నవారు, నమలి పైనరె తమత్రాణ నలినబాణ.

క. ఏనారిసుఖము చెందదు, నీనారియె నారి యైన నీనాళీకం
బేనాళీకం బైనన, యోనాళీకాక్షి తాప మొందునె మదనా.

క. గారుతమాహాత్మ్యాశన, ధీరుతమా మలయ నేల భృతమధుకరవా
మారుతమా మలయాచల, మారుతమా నీదు కానిమది మారుతమా

క. అలయించ నేల మహిళ, తలతాలవనాచలంజె తలతాలవనా
నిలయంబునీకు గంధపు, మలయానిలమా యటైన మలయానిలమా

క. పవనము బంధించు ముని, ప్రవరులు లేరైరొ సతులపైఁ బగ యతి నొం
పవలసి యంపిన జతరో, ద్భవశిఖిఁగూడితివొ సిగ విదిర్చెదుపవనా

క. కలకంఠులెంత సర్వ, జ్ఞులకుం గుత్తుకకు డిగని జూటందురు ని
న్నలినీకులమాపరిచిత, నలినీకులమా గరంబు నలినీకులమా

సీ. హరినాయవారిదంతగిరిదుర్గసమయయామికభుజగోన్నమితదీపిక యనంగ
శీతాంశుసారంగశృంగరంధ్రకృతాచ్యుతజాండఘటలిప్తసుధ యనంగఁ
దవ్యక్తతారాద్యపుష్పాలివేళార్చకార్పితవిష్ణుపదపుండరీక మనఁగఁ
బాకశాసనముదానేకపోక్షిప్త హస్తలతాగ్రమన్మథఫల మనంగ
శకునిశబ్ద సమారంభసంభ్రమమున, కవసర గణాధినాథోపహారమపుడొ
సర్ప నిడు నారికేళఖండం బనంగ, దిక్కులటఁ జొక్కుచన వేగుఁజుక్క వొడిచె

చ. కనుకలిపాత్రపై నిడుజగంబు తృణంబున నెట్టు లీడ్చె నన్
బని వినిస్నేహమున్విడక బల్లశ లోఁగొని యోజబంతిచూ
పినవహికిం బితామహుని ధీరువు మెచ్చి స్వకీయరూపశో
భనకళలిచ్చెనో యనఁగఁ బాండురరూపము లయ్యె దీపముల్

శా. ప్రాక్కోణాంబరవీథిరీతిఁ గులటాపాళీముఖాబ్జంబు తె
ల్పెక్కం బాంథుఁడు ధట్టి గట్ట దనవి ల్లెక్కాడ్చి నాల్గింటిపై
లెక్కమ్ముల్గొనవైవ భావజుఁడు బల్లెక్కార్వ ప్రిక్కల్గినన్
గొక్కొక్కోయని కుక్కుటచ్ఛటలెలుంగుల్ లెక్క నల్దిక్కులన్.

సీ. ఈతమ్మిమొగ్గతూపిభగామినీస్తనకాఠిన్యమింత ని కాంచి వచ్చె
నీసంపగిలకోరి హేలావతీతనూమృదుభావ మింతని యెఱిఁగి వచ్చె
నీకల్వనారసంబిందీవరేక్షణాదృఢ్ధైర్య మింతని తెలిసివచ్చె
నీకెంపలిరుఁజిల్క రాకేందువదనాపదారుణ్య మింతని యరసి వచ్చె
ననుచు శరసాహసము వసంతునకుఁ దెల్పఁ, బథికభీరుభిదాలసబాహుకలుక
నతనితోడమీఁద శిరసింతహవణు పఱచి, పువ్వులంగడిఁ గనుమోడ్చెఁ బుష్పకేతు

క. రజనిం బెడఁబాసి తారా, నిజసౌఖ్యము డించి కుముదినీసతి విహ్వాలతం
ప్యజియించి యట్టియెడనీ, రజనీవరుఁ డపరదిక్కుపక్కకుఁ జేరెన్.

గీ. అమరులారగించునట్టి పళ్లెర మెత్తి, వేళ పేరదొంగ వేగు బెఱిఁగి
ప్రొద్దుగ్రింకఁదూర్పుభూమిఁ జేర్పఁ దలంచి, విపధిపై చె. ననఁగ [illegible]

చ. చనుసెడ రేయికే లొడియఁ జందు విదిర్పఁగ నందు మిట్టి రా
లినయమృతంపు చిందు లన, లేమను బాసిన సోముఁ గాముఁ డే
సినవిశిఖాళినా, శశి నిశీధిని తమ్మిసిరిన్ హరించి పో
వను వెనుకొన్నహంస భటవర్గములో యనఁ, గ్రుంకెఁ దారకల్.

సీ. ఇనుఁ డగ్నిరుచి చేర్చు టెఱిఁగి శైత్యము శశి తన కిచ్చెనా గాడ్పు గనియొఁ జలువ
రవివచ్చు నని యంబరముఁ దోంచి చను నిశాధిపు నవ్వె ననఁ దూర్పు తెల్లనయ్యెఁ
దనరాజుఁ బ్రహసించి తనరారు ప్రాక్ప్రమద నదల్చెనా ద్విజోత్కరము మెఱసె
ద్విజకోటి నిజవాటి విడిచి పోఁ బ్రాంచి కన్నెఱ చేసెనా రాగ మింత తోచె
వేగ నలవాసరేశ ప్రవేశమునకు, గగనగృహశాంతి కిడు పూర్వగవ్యాకీంద్రి
కలశచూతప్రవాళ రేఖలో యనంగ, దినమణిమయూఖములు కొంత దోచెనంత.

సీ. జంభారి హస్తాంకుశత్రుటత్కరికుంభతలనిర్గళదసృగ్ధార లనఁగ
వృద్ధశ్రవో దిగ్మహీధ్ర వేణూద్ధితకృద్ధ దావానలాంకురము లనఁగ
కుత్కీలపత్రినిర్భిత్కతుద్భిత్తికాశ్రితశోణమృత్తికారేఖ లనఁగ
సౌధాశనాధీశసౌధవీథీధ్వజప్రజక్షౌమకాండవర్గము లనంగ

స్వర్గదుర్గాధినాథ దిశావిశాల, శరధి కూలప్రవాళవల్లరు లనఁగ
దరణి కిరణప్రకాండము ల్దరణిచక్రి, చక్రవాకావలోకోత్సవంబు నెఱపె.

క. నడయాడు మబ్బు కఱదుగ. నుడుమార్గముఁ గాంచి మఱి యునొక్కటి యి
జ్జడధి యనిక్రోల వెడలిన, బడబానల మనఁగఁ గడలి భానుఁడు వొడిచెన్

మ. కరమయ్యెం గరమయ్యె డంగలువకుం గంజాప్తుఁ డేతేర మే
దురమయ్యె దురమయ్యె దానురతులందుం గోకికిం దిక్కుభా
స్వరమయ్యె న్స్వరమయ్యెఁ దమ్మి తిమిరవ్రాతంబు వ్రుక్కె తారకం
దరమయ్యెం దరమయ్యె నిచ్చలము నానాఘూకపాకాళికిన్

సీ. ఒకమయూఖంబు నిర్వికసిత సారసాళిక కూరిరపుం జెఱల్వీడిపించె
నొకగభస్తి నిరంకుశోద్వృత్తిఁ గదిసి యున్మదకుముదిని రేకు మడఁగఁ గొట్టె
నొకఘృష్టి యింత కొంచక చిమ్మచీఁకటిగిన గర్వాంధ పటలి దిక్కులకు తొత్తె
నొక కిరణం బింత సకల దోషాకరవ్యథ గన్నయన్నుల వడఁకుఁ దీర్చె
నప్రతీప ప్రతాపానలప్రభుండు, చక్రపరిపాలన క్రమావక్రమూర్తి
రుచివిజిత రాజ పరమేశ్వరుండు సూర్యుఁ, డుదయగిరి సింహపీఠిపై నున్న వేళ

మ. అరిరాజన్యక జన్య జన్యజయవారాధేయ రాధేయ ఖే
చరవిత్తేశ సమానదాన కలనాసారస్య సారస్యదా.
శ్వరజోల్లంఘిత చక్రవాళ సకలాశాఖాంత శాఖాంతరా
హరహాసకమ్రసురద్రుకీర్తికృత సోమారోపమా రోమాపమా.

క. దుర్మదరిపు మర్మదలన, ధర్మ పరేతరతర ప్రతాపతపన ది
జ్మర్మ సతీ కంతాలం, కర్మ కృతియశః పరిపూర ఘనకధ్వారా
భ్రమర కూజితవృత్తము.

శారదాలలితశారదాయి ముఖ సారసాంకురిత సౌరభా
సౌరభాసు పవిహార ఘాలశిఖి సన్మహః పవన సారథీ
సారథీనమిత గీరథీన కవి సంస్తుత స్వగుణ గౌరవా
గౌరవారిరుహ హీరవాద ఖిలగద్యశఃకృ తవిశారదా.

గద్య. ఇది శ్రీమద్వేంకటేశ్వర సమగ్రకరుణానుగ్రహాశాశ్వతైశ్వర్య ధుర్యతామహే
రూపరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్యసకలకలావిచక్షణ సమాశ్రితవిద్వత్
క్షణదక్షవీక్షణ యినిగెలగోత్రపావన పరిపంధిరాజకల్పితపాదసేవన దామరల వేం
ధీశపుత్ర చెన్నభూపాలకకలితసామ్రాజ్యగురువమాంబాగర్భశుక్తిముక్తాఫల గురువ
భవఘవశేషభాషామనీషాబల ప్రతిదినాగతార్థి జనవరప్రదాయకశ్రీ వేంగళ సాం
ణీతంబైన బహులాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

బహులాశ్వచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీవేంకటేశసేవా, ప్రావీణ్యా విరోధిధరణిపాలశరణ్యా
పావన సద్గుణగణ్యా, శ్రీవేంకటభూవరేణ్యా చిరతరపుణ్యా.

వ. అవధరింపుము జనమేజయజనకునకు శుకుం డిట్లని యానతీఁ దొడంగె సాత్త్వ
సత్యస్సమాయాత సాత్రాజితీ సమేతనేతకుఁ బ్రాతరుద్భూతఖద్యోత సముద్యో
జాతసంజాతవాతపోతశీతల ధౌతవదనారవిందునకు విందుఁ జెప్పి యాద్యజనక జన
కుల తిలకంబు జలకంబాడి నిత్యకృత్యంబులు నిర్వర్తించి కందర్పజనక సమర్పిత
త నాడింధమపాణింధమ మణిబంధ మణిభూషణాదుల పనులు గావించి పురాయి
కులాయికోపరి పరివేష్టి తోష్ణీష దక్షిణభాగ భాగాయిత లిఖిత శుభ్ర కలాశక
వ్యాహస్తపుట ఘటిత సంపుట పుటీ పటిష్ఠ కార్ణాటిక గణకగణ విభక్త భర్మ
సంఖ్యాసంశ్రవణంబునకు శ్రవణంబొసంగి సంగీత భృంగీతత ఒకుర్వానకరప్రకట
ద్య పద్యకలా కలకల హృద్యవిద్యామంటపప్రాంత కాంతనిశాంత లతాంత
సేవక జాతక నీతకరవీర కేతక కేశక హల్లకఫుల్ల కనకమల్లికా మాలికా పాలిక
లోకించి కించిదీశానదిశావిలోకిపాకశాసనశిలావిశాల సమీపసమీచీనపటీర
టీరకుటీరతటీరమణీయ పేటికాశాటికాగ్రంథివిభేదనమాత్రఘుమఘుమాయమాన
త నిస్తులవాసనావాసితవలయబండారపరిచారికదత్తతూలోపల పరిమాణపరిమితప
మిళితఘనసారనారంగమద కాశ్మీరపేషణవిశేషణనిపుణభృత్యపాణిపాషాణతర్జని
వనమార్జవంబుజ్జగించి మజ్జనగృహాభిముఖనఖరమయూఖనిఖిలాశ్లేష వాసవాసజని
జ్యమాన నానాప్రసూనచయకాచవిచలదాచ్ఛాదితపనసఖండకుండికాకాండ నా
జ్జికోజ్జ్వలజలశీతల కరతలస్పర్శనంబునవిమర్శించిదర్శనీయశయ్యాసన్నభిన్నభిన్న
నేక శాకానీక గుబగుబధ్వానోచ్చసూచ్యానినాదభేదాహీనవాయ్వంగకనహింగ
మాషసర్షపమారీచాదిగంధబంధుర మందిరప్రాంగణ వితర్దికాసంగత దేవతా
తామాత్యనికేతనాగతానూతనవేణుపుటికాపూపభూమీపరిపాకచూతావళీపనసఫల

తాపవాతాచ్ఛాదభేదవిచ్ఛిన్న సౌవర్ణపాత్రిజాత శాతకుంభరంభాపర్ణపూర్ణసౌభాగ్య భోగ్యాశనశతాంగభోగ్యహితాయోగ్యజాంబూనదాంబరాభరణమృగనాభీముఖ్యసమస్త వస్తూపాయనంబులఖిలదేశాధిపత్యమాత్యవర్గంబులకుం జూపిగోపికాపికానులాపికాంతరగృహాపర్యంకకుంకుమ కళిపుతలోత్తానశాయితసత్యాసత్యమధ్యమాంకేమూర్ధోపధానతామానవపత్త్రతాంబూలీదళ ప్రసారితకరాంభోజతాక్రీడిత పాదనిష్పీడితవ్రీడావతీకుచకుంభకు యశోదాకృశోదరీడింభకుం జేరి జలకం బవధరింపుఁ డని విదేహామేదినీభర్తకర్తకు భోక్తకు భక్తకుటుంబసంభరణ జంభసంభేదితరువునకుం దరువు వెట్టిన.

ఉ. గ్రక్కున లేచి యాచిగురుఁగైదువు జోదును గన్నమిన్న సొం
పెక్కిన కెంపురాపనులయిక్కగునొక్కెలు సేరి మజ్జనం
బక్కడనాడి భూషణతులాంబరచందన పుష్పమాలిక
ల్చక్కధరించి మేచకకచానిచయంబులు చెంతఁ గొల్వఁగన్.

క. వెన్నుఁ డిటు లున్న సన్నపు । వెన్నడుము వడంక వచ్చినిద్దపునవలా
మిన్నయొకబోనకత్తియ । యున్నతకుచ వంట యమరియున్న దటన్నన్.

ఉ. అంగమునం గురంగమద మందముగాఁగ నలంది మాళిసం
పంగివిరుల్ సిరుల్గన రుమాలు ధరించిరుటంపుటంగిపై
రంగుమెఱుంగు బంగరుచెఱంగుల రెంటెము నాల్గుకొంగులు
నిరింగులువారఁ గట్టి సుమణీరమణీయసరాభిరాముఁడై.

మ. నలువైపుందలకందుకాన్పుపసనున్నందామరందంపుఁబొ
క్కిలిచే మిక్కిలి నిక్కువాఁడు మెఱుఁగుం గెంజాయగింటెంబువాఁ
డలరుంగత్తిదొరయ్య యొయ్యరపుటొయ్యారంపు నెయ్యంపుఁదొ
య్యలు లేతేరఁగ భోజనంపుటరఁగొయ్యం జేరి తానయ్యెడన్.

శా. అప్పూవబోఁడుల కొక్కరొక్కరికి స్వర్ణాప్పాత్రము ల్జాళువా
డొప్ప ల్గొన్నియుఁ గొన్నిగిన్నియలు గిండ్లుం గూర్చి నల్వంకల
న్గొప్పల్విప్పలు లేఁతలౌనరఁటియాకుల్వైచి వైచిత్రిరాఁ
జొప్పల్గానడలేర్పరింప హరి కూర్చుండె న్వధూయుక్తుఁడై.

ఉ. వన్నెమురారి దుప్పటిని వ్రాయఁగఁజాలు పిసాళి మేనులు
న్చన్నమరేలఁదెచ్చు నగుమోములు గ్రొన్ననవిల్తుఁగన్న య
క్కన్నియయిల్లు నిల్పు తెలిగన్నులు క్రొమెక్కులు గన్న ఫాలము
ల్చెన్నులు చింద నందఱును జేరి సువారపుటింటిముంగిటన్.

ఉ. పుట్టెలుమోయఁ గష్రుచి మార్బలయం గడకంటిబేడిసల్
మిట్టిపడం బయంట చనుమిట్టల కట్టిటుఁగాఁగఁ జెక్కులన్
బెట్టిన కమ్మతల్కు మిఱుమిట్లు గొనన్ నునుగీలుగంటు వె
న్పట్టుఁగనం గనత్కనకపాత్రిక లెత్తిరి జోనకత్తియల్.

గీ. కూర లందఱు నంద మంకూర మొందఁ, జేత నందలి యొకతె హస్తారవింద
సారవల్లిలఁ గొనియె నాకారవల్లి, కారవల్లిన ద్రాఘిష్ఠకారవల్లి.

గీ. శ్రవణనక్షత్ర నిభ మణిచణములైన, శ్రవణతాటంకయుగచకచకలు నిగుడ
రవణ కంకణపాణిపల్లవను సాఁచి, లవణ మొక్కలతాంగిలలాను నిడియె.

ఉ. బంతులు గట్టి గట్టిచనుబంతుల మెట్టిన తారహారముల్
గంతులువైవఁదుమ్మెదల గంతుల వంతులు తోడఁ గొప్పునే
వంతులు కాంతు లూన గుణవంతులు వంతులకున్ నులింపఁగా
నింతులు కూరఁగాయ లిడి రింగువ సొంతి తగుల్ బుగుల్కొనన్.

గీ. అంపంపఁ దిరుగఁ బోఁత బు, గం దింపఁగ గుడము నిగుడఁ గమ్మని నేతం
బొందుగ వేఁచిన వేఁపుడుఁ, గంద ముకుందాదులకు నొకతె వడ్డించెన్.

క. రోఁకలి కైదువదారతోఁ, దాఁకలిపప్పులు హరించె నంచుం జెన్నై
గాఁకరబోండ్లు హరిం గని, కాఁకరపాట్లాదిగాఁగఁ గదియించె రెడన్.

గీ. తనుసుమధ్యమ గెనుసు చందనసుగంధి, పనసకాయ సునాస రంభాశలాటు
బిసరుహేక్షణ పెసరప ప్పసదృశాంగి, పసిమిఁగందని వంకాయ బంతికిడిరి.

క. గాఢకనకాంబరం, బాషాఢకనచ్ఛంచలాప్రచారము చూపన్
బ్రౌఢకలకంఠి చేరిచె, నాఢకసూపంబు నృహరి సారివాణమున్.

క. అప్పప్ప పసిడివండిరి, మెప్పింపంగాదు నిజము మే లని పంతం
బప్పటి కొప్పిరి కొందఱు, కుప్పలుగా సెనగపప్పు గుప్పినయెడలన్.

క. తలతలమను మల్లికలం, గలఁకల నిడి తమ్మిపూలఁ గలకలనగుచున్
మిలమిలనై తలతలనై, కలగల కలమాన్న మిడిరి కలగలలలనల్.

సీ. పొన్నట్టుఁదట్టఁ జేబూని యన్నము వంచె వలచేత లతవిరుల్ వంచెనసఁగ
నీయన్న మాన నీ కిచ్చ యిచ్చితి నన్న జాడ నన్నము ముట్టె చక్క నొత్తె
నంగనమ్రిత చూడ్కి యవనీతలం బంటె వెడవిల్తుఁ డెక్కిడు విల్లువోలె
వంటందికొన నిల్చి వామ వేణిక నల్లై వెనుగన్న యొకర్తు డప్పు ధను వంగ

గీ. అంగసలు వడ్డనకుఁ దెచ్చునట్టి పసిడి, యట్టికలు లాగి శాకముల్ పెట్టెఁ గాని

యట్టియెడ నెట్టియెడ కంఘ్రి మెట్టకపుడు, చెక్కిళవిరాళిగొని యొక్కచక్రజఘన.

గీ. నుదురు జాబిల్లిపిల్లతోఁ జదురులాడ, నెదురు కాఁగెడుగుబ్బల యింతి యొకతె
కుదురుగా గిన్నె యిడి వంచె గోఘృతంబు, విదుర విందారగించిన విదురునకును.

క. గంబూర మృగమదంబుఁ గ, దంబించిన మంచి చల్లఁదనపుంబానీ
యంబుల జాంబూనదపుం, జెంబుంచిరి సాంబుతండ్రి చెంతం జెలువల్.

క. బంగారులభృంగారుల, రంగారు నిజాంగకచభరస్తనభరలీ
లం గారులు వల్కు సతుల్, భృంగారులు నిండజలము లిచ్చిరి ప్రజకున్.

క. జలసేవనఘుళఘుళ లం, ఫలముల పళపళలు భోక్తృభళభళ లబలా
వళి పటబెళబెళ లంగద, ఝళఝళ లేకీభవించె జనము నుతింపన్.

క. పులిచారువంచె నొక్కతె, పులిచాఱలచీరఁ గట్టి భోక్తల కేకా
వళిచారు చంచరీకా, వళి చారు చలత్కచాళి వహి మహిఁ బొగడన్.

క. అజ్జలజముఖులు కాఁచిన, మజ్జిగరసమేమి చెప్ప మఖవంతుం డీ
వజ్జిహ్వారుచిఁ బగిలిన, మజ్జారే యమృతరసము మఱికొనఁడు సుమీ.

గీ. ఆమ్ల మారీచ లవణ గుడాదికములు, దండిగా వండి గొప్ప పసిండిగరిటె
వేఁడివేఁడిది వడ్డించె వేఁడివేఁడి, నాతి కూష్మాండఖండకాండంబు లొకతె.

ఉ. చెక్కుల నాభినామమును జిన్నిరటాల నిటాలసీమలన్
వాక్కులఁ జంద్రఖండములు వంచినవైఖరి చంద్రఖండముల్
జొక్కపుచందిరీఖండములు సున్నన వంచె పెఱుంగుఁజేతులన్
మక్కువ జెల్వితండములు మాఖకళాకృతచంద్రఖండముల్.

క. తేనెతొలల్ వలె విలసిలి, తేనెతొలల్ చిగురులనెదు తియ్యపాతెఱలన్
దేనెతెరల్ గల తెఱవలు, తేనెతొలల్ పంచి రెడల దెప్పలు గాఁగన్.

క. ఉక్కెఱకున్ బులుబడలపైఁ, జక్కెరకున్ వడలపై నొసఁగు తేనెలకున్
గుఱిక్కిళ్లు మ్రింగు టరుదా, పుక్కిళ్లంబెట్టుఁ జందములు విన్నయ్యల్.

క. జిడ్డుంగడలిదొళల్లుం దొడ్డుకొనందొడఁగెఁ గేళియొడ్డు న్నవలా
లిడ్డ తెలినిగ్గుటిడ్డెన, వడ్డనకుం దొడ్డలడ్డువాల్ పంచుటకున్.

క. కలకంటరత్నమగాత్రలు, గల వంటకుఁ జపులు తెలుపఁ గలఁ కంఠమునన్
బెళుకంటఁ జెలఁగఁ జెలిబం, తులవెంట బయంటచెఱఁగు దుసికలఁ బడియెన్.

గీ. మొగడచన్నుదోయి జగడంబు దెల్పెడు, పొగడపువులచేల పొగడు గనఁగ
నగరిబోనకత్తె నగరిపూపలవేణి, శిఖరి వంచె నొక్క శిఖరిదశన.

క. రసదాళి చెఱకుపాలొక, రసదాళి రసాలసాలరసబహుళహత్తి
రసదాళివేణి వాణిక, పసదాళి సురారి విసరు బలియున కొసఁగెన్.
గీ. కంద బజ్జి సమర్పించెఁ గంపకబరి, పాలతిమ్మన మిడియె శంపాలతాంగి
పాయసము వంచె జలజరూపాయతాక్షి, ఖండశర్కర వెట్టె శ్రీఖండగంధి.
క. పిచ్చినకలువలపైమురు, పిచ్చిన దృచ్ఛరచరీక మే భ్రమరగోనన్
కిచ్చడి పండ్లరసావళి, పచ్చడి యొక కృచ్ఛడీక బంతుల కిడియెన్.
క. కారుమెఱుఁగు తనునారుల్, న్వారుజ్జ్వసిసి విలోకనమ్ముల నాకుల్
నూరాలు వగలఁ బెట్టిన, యూరుంగాయలు ఘటించి రొండొరులకున్.
గీ. నెచ్చెలియొకర్తు వడ్డింపఁ దెచ్చు పెరుఁగు, వచ్చుసుధసాటియన [illegible] దెచ్చు పెరుఁగు
దాని రుచిచేత శుచికరాతపము పెరుఁగు, వెఱఁగుపడు వెన్నముచ్చిలువేలుపెఱుఁగు.
క. ఆవులనేతికిఁ గమ్మని, తావులపరమాన్నములకు దధికి పయస్సం
సేవకొకకేలు చాలక, గోవిందుఁడు భుక్తిఁ దలఁచెఁ గుడికేలిసవన్.
మ. మృదులాన్నంబు మృగీమదోపమఘృతం బింపారగాఁ బెల్చ్చితా
ళిదముల్ కమ్మనియార్పులుం బడిదెముల్ క్షీరాన్నముల్ తేనెలుం
ముకురంగాఁగిన పాలు చక్కెరలు జున్నుల్ బజ్జులుం బచ్చడుల్
కదళీముఖ్యఫలావళుల్ దధియుఁ దక్రంబుం బ్రవర్షింపఁగన్.
క. సూపములతావి సకలా, పూపంబులవలపు శాకములసౌరభ మా
జ్యాపారపరిమళము నా, నాపాయసగంధ మొదవె నలుదిక్కులకున్.
క. శ్రీవిభుఁడు భక్తకరలీ, లావిస్ఫురద వీజ్యమాన లామజ్జక రా
జీవృత వీజన ధావ, ద్దావానలగరళఖర్వ తపనుండయ్యెన్.
మ. అమృదూష్ణంబు సమర్పితాన్నము మరీచాయుక్తముల్ శాకముల్
సమలావణ్యవిదూరముల్ బడిదెముల్ పౌరాపణానీత మా
జ్యము నిర్మాధురికంబు పాయసము ఘుస్రిం బర్కలంఘ్యం బసా
ఖ్యము నీ వేగతి నారగించెదో కదా క్షాచేలధానాపహా.
సీ. మారీచవైరికి మారీచమహితశాకానీక మిది ప్రియం బౌనొ కాదొ
ధేనుకాహితునకు ధేనుకామితపయఃపానసౌఖ్యము హితం బౌనొ కాదొ
మధువిభేదునకు మధురసాస్వాదనాహ్లాదనం బిది మతం బౌనొ కాదొ
హంసవిద్వేషికి హంసోదకిని సేవనాభిముఖ్యం బిష్ట మౌనొ కాదొ
గీ. యెఱుఁగము గదయ్య తప్పు సహింపుమనుచు, వేవిధంబుల భయభక్తి విన్నవించు

జనకభూభర్త సరసోపచారఫణితి, నాదిఫణిశాయి నవ్వుచు నారగించె.

క. సలవణమై సహజంభల, ఫలజలమై యేలకావిభవసురభిళమై
విలసత్సౌందర్యపరీ, మళమిళితంబైననీరుమజ్జిగఁ ద్రావెన్.

క. అజ్జారే కజ్జాయము, మజ్జారే బజ్జి నీరుమజ్జిగ భళి లా
మజ్జకసౌరభ మజ్జల, గజ్జల మన్యూరె యనిరికౌశికముఖ్యుల్.

సీ. కడియెత్తుచునె క్రోలఁగాఁదయ్యె పానీయ మీవేఁడి చేరింత ద్రాగఁబడె
మొదలనుండియు శాకముల నేటి యలవాటు కమ్మని పప్పింత కలపరాదె
చెప్పరాదని కూర చప్పరింపఁగ నేల యప్పళంబుల చవి యానరాదె
పిండి వంటల పిండిఁ బెట్టనేటికి ఘృతప్లుతభక్తకబళముల్ గొనఁగ రాదె

గీ. బజ్జి భుజియింపుఁ డల్లంపుఁబచ్చడులకు, పెరుఁగుకూడిగురుంగూర వరుగులేల
వరుగు నన్నంబు వరుగంచు ననిలమంచు, నించువేడుక భుజియించి రెల్లమునులు.

గీ. అనఁటిగెల నుండి పండి తనంతఁదానె, యవసి రాలిన రసదాళి యువతిపంపఁ
బుటికలనోలంది నవసుధాఘుటికలనుచు, గుటుకుగుటుకున మ్రింగె సజ్జనీకులంబు.

శా. శార్ఙ్గంబే మురువంచు వంచుకొను చంచద్విభ్రమభ్రూలతల్
జార్గోప్యం గొరకొప్పు చొప్పడరు నల్లంజిల్వచెల్వంబు నా
గార్గోముల్ వలికమ్మవాతెఱల తీయంబొండ్లు మేలూరఁబిం
డ్లూర్గాయల్ జనపర్ణభాజనములం దొప్పార నర్పింపఁగన్.

సీ. మెత్తనై తావులు హత్తి యావులువారు తీఁగిమల్లెల సన్నయోగిరంబు
కమ్మనై నవనీతగతి నేకపాకమై పేరిన నెయివంటి పెసరపప్పు
చొక్కమై సరిగాక శోభిల్లు మృగనాభికాఘుమంఘుమల సద్యోఘృతంబు
తెల్లనై శరదాగమోల్లసత్కల్హారవల్లభప్రభ యుల్లసిల్లు పెరుఁగు

గీ. జంభరసగుంభితార్ద్రిక శకలములును, సర్షపామ్రాదికోపదంశకశతంబు
నంచుకొంచు నొకించుక దించబోక, లోపలికిదించె తాపసద్విపిచయము.

సీ. నారదుం డీజీవనంబు శ్లాఘించునే పాలివి చాల్ మందపాలమునికి
నీపుట్టతేనియ యింపె వాల్మీకికి మెప్పించునె మరీచి మిరెపురసము
నేడూరుఁగాయ శాండిల్యమౌనికి నెంత యగిశాకుచా రగస్త్యఋషికరుదె
బాదరాయని రేఁగుపండ్లపచ్చడి మెచ్చు ముద్గలుం డీసూపములు గణింపఁ

గీ. డనుచు జనకుండు సరసోక్తు లాడుకొనుచు, నుపచరింపఁగఁగలనైన నొక్కమెతుకు
గుఱుతెఱుంగని జటిలోకకోటి నగుచు, దృప్తివహియించి గట్టున ద్రేన్చె నపుడు.

క. ఆ యేడువగల చాఁదు, ల్లా నువిధంబుల రసావళుల్ వేయుసహల్
కూరలు బచ్చళ్లు ఖర్జూరం, బ్లూరుంగాయలకు లెక్కయుఁ మఱికలదే.
క. లెక్కలు పెట్టఁగ వచ్చుం, జుక్కలఁ దద్భక్ష్యభోజ్యచోష్యాదుల క
మ్మక్క మఱి లెక్క యెక్కడి, దక్కడి యొక్కొక్కకడి వెయ్యాఱులు సేయున్
శా. అన్నా యొక్కొక పత్రభాజనము చాన్నాం బోరివగుం జక్కెరల్
తిన్నల్ సద్దయుపూపముల్ వఱదలై దీకొన్న యాజ్యంబులున్
మున్నీరై ప్రవహించు తేనెలు ఫలంపుంగుంపులున్ దిప్పలౌ
జున్నుల్ కాల్వలుగట్టినట్టిదధి రాసుల్ గొన్న యన్నంబులున్.
గీ. యాదవస్వామిఁ గూడి గంధోదకములఁ, జేతులకు వార్చి నిర్మలచేతులకును
మునుల కొక సౌధవీథిఁ దాంబూల చేల, జాలము లొసంగి బహుళాశ్వ జనకనృపతి.
మ. ఘనవజ్రన్ మణిపీఠ నుంచి శయశంఖుం బేలు పన్నీట నా
టినపాటీరము మేన మెత్తి మెయి రెంటెంబుం బదార్వన్నె రే
కునుంను పళ్ళుపరాగమూకు తెలనాకుల్ నిక్కు పేరుక్కు చ
క్కని కెంపుం గిరుణింపు కెంపు వగ బాగాలుం సమర్పించుచున్.
క. మంజుల మణి మౌక్తిక బల, భంజన రత్నాచ్ఛ గుచ్ఛభర్మ ప్రసవా
రంజన్నవనసనాళీ, కుంజరపట్టుపటి విధునకున్ గట్టించెన్.
క. తొగరాచూరి బావకుఁ బ, న్నగరాట్కోటీరసఖుఁడు నలుగోటులకున్
జగరాజు తెలుఁగనమ్మిన, మగరాపతకంబు జనకమహీపతి యొసఁగెన్.
శా. కొంచెంబా సహనిబ్బరంబు కడమా కృపదప్పించెముల్లోకముల్
పంచెన్ దీని బలారిలాయమున నేలోకాన నేరాణువం
బంచారించిన యట్టి వారువము చెప్పన్ వింటిమే యంచు ము
న్నెంచన్ రాజిలు తేజి గంధకరిఁ గానిక్కిచ్చెన్ మురారాతికిన్.
క. ఆతఁడి దైతేయారికి, నాతం డడ్డపడి తెచ్చి హరిచరణసరో
జాతము శిరమున నురమునఁ, బ్రీతిం గీలించి మధురరీతిం బల్కెన్.
ఉ. యాదవసార్వభౌమ సదయా వసుదేవసుధాబ్ధిపూర్ణచం
ద్రోదయ చక్రి శౌరి పురుషోత్తమ హృత్తమ ముత్తరించు నీ
పాదముఁ గంటిఁ గంటి మును పంటితపఃఫల మెమ్మెయిన్ ద్వదీ
యాదర మిట్టి దంచుఁ గలనైన నెఱుంగుదునా జనార్దనా.
ఉ. అంబుజనాభ త్వావకపదాంబురుహంబుఁ దలంపఁ జాల దేం

దంబునఁ బ్రీత్యహంబు గగనంబును జూచెద నీదుపాదపా
దం బొక చిన్న మెత్తుఁ గొనుటజ్ఞుఁడఁ గాన భగీరథప్రియఁ
త్నంబుగ నెంతు నేమిఁ గని దాసునిఁ జేసితి దానవాంతకా.

ఉ. ఎక్కడుగాదె ద్వారవతి యెక్కడ హా మిథిలాపురంబు నేఁ
డెక్కడ సామివార లిటు నింటికి వచ్చుట యెంటి నేడ నే
వెఱ్ఱిక్కితినో తలంచితినో క్రొత్త లకారణబంధుఁడౌట నే
డిక్కడఁ గానవచ్చె సమదేభమనోభయభారభంజనా.

ఉ. నన్మునికోటి కెన్నఁడుఁ బ్రసన్నుఁడుగాఁడు విదేహమేదిని
భృన్మణి యింటికై యరిగి పెట్టెడు నన్నముపట్టెడుఁక్ భుజిం
చె న్మధుసూదనుం డనఁ బ్రసిద్ధి గణించితిఁ జాలుఁ జాలు నా
జన్మము ధన్యమయ్యె నిమిసంతతి పావనమయ్యె మాధవా.

సీ. ఒకయింతగుడిసెలో నొదుగుట యొప్పెఁగా నలజగత్పరిపూర్ణుఁడైనతండ్రి
యడుగుదోసెఁడునీటఁ గడుగుట కలరెఁగా మిన్నేఱుఁ బదమున గన్నప్రోడ
త్రావి చేరెఁడుపాలఁ దనిసెఁగా నిల పాలమున్నీటిలో నోల గన్నమేటి
యిచ్చిన యొక్కసొమ్మైదఁ బూని మెచ్చెఁగా సిరికిఁగాఁపురమైన యురమువాఁడు

గీ. భక్తియే కారణముగదా భక్తులిడ్డ, యొక్కతులసీదళంబున నుత్సహించి
భుక్తిముక్తులు దయసేయు పుణ్యమణికి, జగతి ననిపించితివి పుణ్యజనశరణ్య.

వ. అనిబహుప్రకారంబులం బ్రణుతించి యాదిఫణిశాయియైన యప్పరమపురుషుండు దా
శరథియై త్రేతాయుగంబున సీతాశాతోదరిం బెండ్లియై మదీయగోత్రంబు పవిత్రం
బు చేసిన చరిత్రంబు తెలుంగు మీరెఱుంగుదురు వినంగోరెద నానతీయవలయు న
న్న విశ్వంభరుసన్నిధి విశ్వామిత్రుండు బహులాశ్వవిశ్వంభరాభర్తకు కిట్లనిచెప్పం
దొడంగె.

ఉ. నందకపాణి దైవతగణంబులఁ బ్రోచుటకై దయక్ దశ
స్యందననందనుండయి నిశాచరి నొంచి మదీయయాగ మిం
పొంద సముద్ధరించి మునియుత్పలలోచన శాపమోచనా
స్పందన చేసి యాశివుని చాపము ద్రుంచి ప్రతాపశాలియై.

చ. జనకు ననుజ్ఞ నప్పుడు బిసప్రసమోల్లస దంశుమత్పలా
త్కనకపతాకికా మరకత స్ఫుట తోరణ దర్పణార్పణా
ప్వనమరుఘంటికా చమరవాల విశాల వితానహల్ల నూ

తన నుతిఁ గాంచెఁ బట్టనము దంతురపట్టపటీపటిష్ఠమై.

ఉ. సున్నముపూసి చిత్తరువుచూపి పటోత్కటకాయమానముల్
వన్నెగ వైచి మంచివిరవాదులు గట్టి ఫలాంశుమత్ఫలా
భ్యున్నతి నిల్పి తోరణములుంచి సహాటకశాటికాచ్ఛటా
చ్ఛన్నవితానసంపద లొసంగిన రాజభవనంబు భాసిలెన్.

క. జనకుఁడు రాముని జననీ, జనకుల రప్పించి స్వర్ణసౌధంబులయం
దునిచి మునిగేస్తునిం జే, సిన మేటిం బెండ్లికొడుకుఁ జేయుండనన్నెన్.

శా. వేశ్మాగ్రాగ్రిమణి జేర్చివాసవమణీవేదిధరిత్రిన్ సుధా
రశ్మిగ్రావసమగ్రపీఠమునకున్ రప్పించి తామ్రోపడా
యశ్మప్రాణవదాన్యతా పట సదోప్య గ్రీణు రాజ్యోలికిం
గాశ్మీరంపునలుంగు వెట్టిరట రాకాచంద్రబింబాననల్.

చ. కనజవరాండ్రుగా నొకతెగా యనిపించిన మౌక్తికకాంతిచే
సవతొకయింత పత్తునను సామజయానల యానవాబ్జముల్
ధవళరుచుల్ గనం దమకు దైవతయావలి మీదుజోడు వా
ధవళము వాడి దిద్దఁటు సుధాకరబింబముఖీశిఖామణుల్

మ. తళుకుం దాయెతుచే రెడల్చి కచబంధంబూడ్చి యుర్వాయి వా
కలనల్ దీరిచి తావిసూనెఁ బ్రసృతిన్ హత్తించి చేనొత్తి కుం
తలముల్ గూడఁగ దువ్వి కొనుఁ గుచముల్ ధమ్మిల్ల మల్లాఁడఁగాఁ
దలయం బెన్ గలకంఠి యొక్కతె జనస్థానాసురధ్వంసికిన్.

క. ఇందుముఖి వల్పుటటకలి యిడిగొను నొకతె
తిలకవతి యొూర్తు పన్నీట జలకమార్చె
సుదతి మృదుశాటిఁ బెన్నెరుల్ చుట్టెనొకతె
సిక యొకతె వైచి శిరసార్చె క్షితిపమణికి.

సీ. దరహాస సంపెంగ దండ చుట్టెడుచోటఁ గొఱజాదివిరిలేని కొఱఁత దీర్చె
బల్లవారుణ పాణిఁ బాటీర మలఁదుచోఁ గుంకుమ లేదనుకొదవఁ దీర్చె
నలికులాలోక పొమ్ములు మేనఁ దొడుగుచో నీలము ల్చెక్కని వెగులు దిగిచె
సుమగంధి తాలవృంతమునను విసరుచోఁ దావిపన్నీరిని తప్పు ద్రోచెఁ

గీ. జలువ లందిచ్చి ముస్నె కాంచనశరీరి, యురిదిపనిలేని యుఱగోర్త యుత్తరించె
నిలువుటద్దంబు మెఱుఁగిని వెలితిఁ బోలఁదెఁ, బ్రిమిమలకపోల రఘుకులగ్రామణికిని.

మ. సుముహూర్తం బరుదెంచె నంచు నపుడా శూరాగ్రగణ్యుం డుద
గ్రమదేభాగ్రణి నెక్కె నూతనపతాకాపుండరీకావళుల్
ద్యుమణింబోలిన పంజులుం బగలువత్తుల్ మంచియాకాశబా
ణము వింజామరకోవులుం బిరుదులున్ బ్రహ్మాండము న్నిండఁగన్.

క. ఢక్కానినాదభేద హు, డుక్కా పటహచ్ఛటా పటుధ్వనులును స
వ్యక్కాహళికారవములు, దిక్కాండము వ్రక్కలించె ధిక్కారముగన్.

మ. నగరిన్ స్వర్ణగరిష్ఠసౌధముల నానాహంస యానామణుల్
మగపుట్టొందిన నిట్టులుండువలదా మమ్మారె యాజానుదో
ర్యుగళం జౌర గళం బయారె యుర మూరుద్వంద్వ మమ్మక్క మేల్
నగుమో మన్న కిరీటిపచ్చ మెయి మిన్నా పూర్ణచంద్రాననా.

ఉ. కన్నులయందమా కలువకచ్చుల యెచ్చుల కేమి తమ్మిరే
కన్నులయందమా యెఱుఁగవా మగువా తొగవాటమే సుమీ
నెన్నదు రంటివా కుముదినీవిటునీవిటు లాఁతి నీడుగా
నెన్నదురంటివా రఘుకులేంద్రుఁ డుపేంద్రుఁడు వోతలోదరీ.

క. చూచితిమే కద సుమనా, రాచధరాధర ధనుర్ధురంధర బంధు
ద్యోచర వరతనయుల నీ, రాచకొమారునికి సాటిరారు లతాంగీ.

మ. కరటిగ్రామణి నెక్కె లక్ష్మణుఁడు వెన్కన్ వీటికాపేటికా
ధరుఁడై వీడె మొసంగ నద్దొర పిఱుందం జామరద్వంద్వ మె
క్కారుఁ డిర్వంకల వీవఁ దెల్లగొడుగుం గైపొంది కోటీరభా
స్వరుఁడై వచ్చెను రామచంద్రుఁడు దయాసాంద్రుఁడు చంద్రాననా.

సీ. కుఱులుకూడని నాఁడె యిఱులుగ్రాసిన మేని రాకాసి నేసిన రవ్వయితఁడు
రెండవవేల్పుఱేఁడుండ వన్నెగఁగూర్తు మనువాని జన్నంబు మనిచె నితఁడు
జడదారి యొయ్యారి వెడదారితీరువో నడుగునెత్తమ్మి దు మ్మిడియె నితఁడు
ముక్కంటి బలువింటి యుక్కంటి విఱిచిన చేబల్మి కల్మిచేఁ జెలఁగె నితఁడు

గీ. దుక్కిలోనుండి మనరాచచిక్కఁ జేని, యక్కఱఁ బుట్టినట్టి యాయనుఁగుఁబట్టిఁ
బెండ్లియాడఁగ నేతెంచు పిన్న యితఁడు, చూడఁగదరమ్మ కన్నుల వాఁడుదీఱ.

శా. అంగం బంట మనోజుఁ డేసె భవదీయాంకంబు వీక్షించు సా
రంగాక్షీమణి నన్నుఁ ద్ర్యంబకధనుర్భంగంబుఁ గావించి తా
భగిం జెప్పకుభానువంశతిలకా పంచాంబకాంచద్ఘను

ర్భంగిం బింపుక చేసినప్పుడుగదా బాహుబలం బెర్కఁడున్.

ఉ. కంటికి విందవైతి తెలిగంటికిఁగంటికి బాసయిచ్చు నీ
వింటికి నారినైన మనసిత్తువుగా యది గూడ జేని నీ
వింటికి నారినైనఁ గొద వీడదె మంచిగుణం బటంచుఁ జే
కొంటి ధుచోద్యమే కరముఁ గొప్పునఁ గూతుఁ నృగా రఘూద్వహా.

చ. అనుమక్రశాంగి యోతుఁ విరు లమ్ముచుఁ బూనరు లెత్తి రాము నెం
పొసఁగఁగఁ జూచి యిట్టు లనె నోయి రఘూద్వహా నీవు నన్నుఁ జేఁ
డొసపరి కౌఁగిటం గలయకుండిన నీకుడిపువ్వులేకువిూ
ప్రిసవశరాంబకంబులయి బాముల బెట్టెడు నన్ను నైపడిన్.

ఉ. రామునిఁ జూచి కామునిశరంబుల గాసిలి చేష్ట దక్కి కాం
తామణి యుండె నోతుఁ రఘునందనపాదరజంబుచేత మం
గోమలిరేఖ రాతి కొనఁగూడెనొ లేదొ యటంచు నెంచి లీ
లామహితాంగ మొందఁగ శిలామయరూపముఁ దాల్చెనో యనన్.

ఉ. అంచు వధూటు లెల్లఁ బురి హట్టములం గన దేవతాతతుల్
కాంచనగర్భ దిక్పతి నికాయ శుకాదులు పాదచారులై
యంచల నేగుదేఁ బురి యంచులకేగి హజార మారకే
తెంచి రఘూద్వహుండు బలదిగ్గజ మక్కడి డిగ్గె డిగ్గినన్.

ఉ. వాకిట వాకిటన్ విబుధవర్గ కరార్పిత పూర్ణకుంభముల్
కోకపయోధరల్ మణులఁ గూర్చిన యారతి పళ్లెరంబులున్
శ్రీకరదర్పణంబులును జెల్వుగఁ గాంచి గృహంబు సొచ్చి యి
క్ష్వాకుకులాగ్రగణ్యుఁడు వివాహ వితర్దికఁ జేరెనంతటన్.

సీ. జలకమార్చి మెఱుంగుటలకల తడియొత్తి కొనబు పావటఁ దీర్చి కొప్పు వెట్టి
మొంగలి యీకలు చెక్కి మొగడ సంపఁగి దండ యుద్దండశృంగార మొనరఁ జుట్టి
శోభిత మృగనాభి నాభినాభముఁ దీర్చి చొక్కంపుమణుల చెక్కడపు చేర్చి
కుంకుమ పంకంబుఁ బొంకంబుగ నలంది కమనీయహార మొక్కటి ఘటించి
అవిక హావణించి నెరుక యేర్పడిన చంద్రి, కావిపైఁ గాంచికా దామకంబు చుట్టి
కోటి చేసిన యొక తులాకోటి మొరయ, సఖులు దెచ్చిరి సతిఁ బెండ్లి చవికె కడకు.

క. ఆకల్యాణంబున గా, రీకళ్యాణంబుల రఘు హరిం బొగడిరి నా
నాకళ్యాణులు కోకిల, కాకళ్యాణపద కంఠకూజనధ్వనులన్.

క. అక్కళాశాలి పెండ్లి నాఁడొక్కలాగు, వక్కలాకులె యక్కటా శాక్కలాప
కబరికాధర గతరాగ గల్లభాగ, ధిగధిగద్ధిగధీతితి ధిక్కరించు.

క. ధనువింత దునిమిధరణీ, తనయాగ్రణిఁ బెండ్లియాడెదను నేననిము
న్మను గంకణంబుఁ గట్టిన, ఘనుకరమునఁ గంకణంబుఁ గట్టిరి విప్రుల్.

క. కుంఠీభూతేతరకల, కంఠీకల కంఠగళము కల్హారవనీ
కుంఠీకృద్విభుకులరా, ట్కంఠీరవమపుడు తాళిఁగట్టెన్ హాళిన్

క. జలజాక్షి పసిఁడి గిండిం, జలములు వర్షింప జనకజనపతి రఘురా
ట్కల మణికేలొగ్గఁగవి, ప్రులు నేర్పవమంత్ర తంత్రములుపచరింపన్

క. ధారాధరకన్యామణి, ధారన్ ధారుణిఁ జెలంగు తనదుతనూజన్
ధారాధరధమ్మిల్లన్, ధారాదత్తంబు చేసి ధన్యుం డయ్యెన్.

క. అల కీల్జడ యిలదేల్చడ, మలఁ గేల్కొనఁజక్కనిక్కి మహిపతి కనుపా
పల డాలెల్లప్పల నాల్కొనఁ, దలఁబ్రాల్ వోసెన్ నృపాల దర్పకుహాళిన్.

ఉ. హోమకృశానుధూమమున కోరఁగఁ జేసిన గోను మోముచే
రాముఁడు చూచె సీతయధరంబు పయోధర మాదరంబు చే
రాముని బంధుజీవసుమ మచ్చటఁ బిండియఁ గన్నయట్లు చిం
తామణి గన్నరీతిఁ దనదండన మేరువు గన్నకైవడిన్.

ఉ. ఇంచటి మించి పల్కెడు మనీషి వెషో యువి మావి దక్షిణల్
ముందువిడెంబు మాది యొక ముక్కయు రాదట నీవుసన్మతిన్ వే
యంచలు శుద్ధశంత యితఁడందురు మిన్నసుచున్ వితా శతా
నంద వసిష్ఠ శిష్యుల కనంతకచాకచి యయ్యెనయ్యెడన్.

మ. పరమేష్ఠిప్రముఖుల్ త్వదీయపదసంస్పర్శంబుఁ గావింపఁ బ్రి
స్తరమే దుర్లభ మింతియైన నిపుడో ధర్మాత్మ యంచున్ న్నగన్
దురితోత్పాటనమైన కేల సనికల్ ద్రొక్కించె నక్కామినీ
చరణాంభోరుహ మంగుటంబుఁగొని కౌసల్యాసుతుం డంతటన్.

శా. కళ్యాణావహము లీక్షితాన్నఘృత లోకంబుల్ ప్రవర్తిల్లినం
గళ్యాణాంబర చేటికాశ్వగజ సంఘుం బిచ్చి శాపాన్వితా
హల్యాకల్యవతార భేదనవపాదాంభోజుఁ గళ్యాణియా
కుల్యారత్నముఁ బుత్రికన్ జనకుఁ డేగుంబెండ్లి నాఁడంపినన్.

క. ఆశేయి రూపరేఖా, ధారేయి మెఱుంగు వంటి ధారేయింబల్

గారాము తోడఁ దోడ్కొని, శ్రీరాముని సౌధమునకుఁ జేరిచె నంతన్.

శా. ఆనుం బచ్చని చిల్కపచ్చపనులన్ హత్తించి క్రొంజాళువా
 జేనం జందపు దారబంపు సిరు తేరిరాచరాటంకసి
 స్థానస్థానమున తావుపట్టు తెరవింతన్ గన్న గందంపు హీ
 రా కెంగేలి దొమిగారి వాసిరసపు కింటు గెంపుజాలిన్నియన్.

ఉ. గొప్ప పసిండి కోళ్ల కొనఁగూడిన గచ్చు మెఱుంగు పట్టెలున్
 ముప్పిరి పట్టుపట్టు తెలిముత్తెపుఁ గుచ్చులతో రవాణపుం
 దుప్పటి కప్పుతోఁ బటువుతో నొరపుం బఱపుం జొకారమా
 చప్పరమంచమందు దొరచందురుఁడై కళలొందె నుండఁగన్.

ఉ. గంపపుఁ బూఁతతో గొనబు కస్తురి బొమ్మునఁ బూఁతకానరా
 నంపపు పల్లెవాటు రుటమందిన దుప్పటితో రుమాలుపైఁ
 బాంముగఁ బల్కు చిందు సిగపువ్వులతోఁ జెలినిగ్గుటొంట్లతోఁ
 గెంపలిరాకుబాకు దొర గెల్చిన రామునిఁ జూచిరా చెలుల్.

క. చూచి భవన్ముఖ దర్శన, సూచక పులకాంకురాంక సూచక దళితా
 నీచక కంచుళి చుళికిత, మేచకకచ మహిళఁ గంటె మిహిరకులేశా.

చ. వృషమని రాచయిండ్ల మఱి పుట్టు సెయీవగకొమ్మ యమ్మరో
 కొడెదేఁడు సెమొగ్గంబు తళుకుం దెలికన్నులు చేరెఁడేసిగా
 పిడికెఁడు గా నుసుంగవును బెన్నెరులుం దెగ బారెఁడేసిగా
 నొయిపిలా తోడల్ నడల్ మురువు లోయి యయోయినవంశభూషణా.

క. చెలకు పన్నెయొసఁగు సీ, తాలక్ష్మికిఁ బులకసస్యతతులు ఫలించున్
 నీలనిభకృష్ణసారసమున, నీలఘనాభోగమే గణింపఁగ నేలా.

క. సీతాసతి యలుక మొగంc, బై తానున్నది రఘూద్వహా పరిరంభా
 స్వీకారం జేయఁగఁ దగదా, చేతులు పట్టుకొన నీవి చెకుఱునీకున్.

క. పడఁతి విడెమిడిన నడచెద, నెడవిల్లునియనికిన నెదు విలువిడిచిన చి
 మొడకయ్యం దొట్టి కంతుడు, కడబోమ విలుచాయ చిగురుఁగన -ంచు

ఉ. సీమపటాలంతులట్లు రఘుశేఖర యీపువుబోఁడి కాదు గా
 రామున రత్నగర్భ యుదరంబునఁ బుట్టిన మిన్న మొన్న సూ
 మాముకరాంక రాజ్యరమ మానిసి యాట యెఱింగి యూడిగం
 బేమియుఁ జేయనేరదు సుమీ యని చెల్వలు చెప్పి వెల్వడన్.

క. శయ్యకు రమ్మా బాఁగా, లొయ్యనఁ బెమ్మా యయో ప్రియోక్తవు కమ్మా
నెయ్యపు కొమ్మా గుబ్బల, పయ్యెద యిమ్మా భుజాంకపాళికఁ గొమ్మా.

ఉ. మొగ్గలు గోరి రా వివరముం బయికొంటకు మోగు మేఖలా
యుగ్గపు ఘంటికల్ మణిత యుక్తికి మొత్తపు గుచ్చుచండ మెం
డొగ్గిన కాఁగిటన్ గజమనోజ్ఞ సందిడిసండ నీకయో
డొగ్గకయింత లేని ఒరుదింత తలోదరి సిగ్గు లేటికిన్.

సీ. ఆసను చెన్నగు మదనంతాకార మొందిన శ్రీమనోహరకటి పృథ్వియయ్యె
గురుపయోధరపాళి గోత్రాకృతి వహింప వసుమతియై తనూవల్లి మెఱసెఁ
జపల నేత్రద్వయి విపులమై విలసిల్ల నుల్లత్కబరిక యుర్వియయ్యె
భవ్యోరుయుగళి రంభకు ధాత్రియై యొప్పఁ గుంభినీ గతియయ్యెఁ గులుకునడయు
నెల్లయవయవగుణములఁ దల్లిఁబోలె, ధారుణీచందనను క్షమాగౌరవంబు
చాలననిపించుకొనుటయే సరవి నీకు, ప్రిడకూడునె నీవంటి ప్రియకైన.

ఉ. తిన్నఁగఁ దెల్లనాకుఁ గడ లేఁజిగఁ జీలిచి క్రొత్తగోరునన్
సున్నము రాచి చుట్టి నను చుట్టకడల్ తనపాటిఁ దుంచి తా
వెన్నెల రాచరాజరణి విద్రుమ రక్తిమ నిక్కవక్కలా
కన్నెయొసంగె నవ్వలి మొగంబయి రాట్పవిపాణి పాణికిన్.

చక్కని పాలిండ్లు జక్కవలంచునో రాజచంద్రకరంబు రాయనీదు
లలితవేణి వనోత్పల శ్రేణి యంచునో యొకయింతయిన కరంబొలయనీదు
మహితోరుయుగళి రంభాస్తంభ మంచునో రఘుకుంజరకరంబు గ్రమ్మనీదు
చారుకపోలంబు చందురుండంచునో వరకరవ్యాళంబు ప్రాలనీదు
గంధసింధురయాన వసుంధరాస్త్ర, నంధయీామణి యీకున్న సింధుబంధు
బంధన ధురంధరుం డిలాభర్త నీవి, బంధమోచన సంబంధ పటిమఁ దలఁచె
కాంత పయోజహాటక ఘటములుండ, నధరమణియుండ నటువెట్టి హాళిపుట్టి
పోఁకముడికిఁ బెనంగె రాట్పుంగవుండ, యౌరె పుష్పధనుర్ధర ప్రేరణంబు.
కామినీ చిత్తచోరుఁడు రాముఁ డింతి, గురుకటీపటియీకున్న గోలుకత్తె
దారి చెనకిన గండంబుఁ దప్పుకొనియె, గొమ్మ చెక్కిలి జైవాతృకుండు గాన,
మోవి యొసంగ దాఁడ దోక ముచ్చట గుబ్బపయంట వీడఁ జే
వైవగనీదు కాదు కడ వక్కయు నాకిడి కొమ్మటంటకై
మ్రొవగనుండి నాఁడో ప్రాపయేశుఁడు గుండియు గూడుపట్టి తా

దేవుఁడు గానఁ గొంత కడతేరె మనోభవుధాటి కన్యకుఁడే.

ఉ. భూరమణుండు కోమలికిఁ బొందుచు గండవరంబుపైఁ బ్రియా
భారముఁ జూపి తానొడలిపై విహరించెను గాంచి మీఁదటం
గైరహి చేరితెంచి నగసాళి కావనకాండము సొంపుమీఱు పే
రూఁక గ్రహించెఁ బోరసిలె నుద్ధతి నవ్వలరాచవీటికిన్

క. కామిని సీతాభామిని, సామినిమీలితదృగంబుజాతను గా నా
సామి నిమిషంబులోన, య్యామినిఁ జొక్కించె దర్పకాహవభూమిన్

సీ. గాఢోపగూహనసక్తానన్యవృత్తినావల్లి వివిస్యవీటికావినిమయంబు
నన్యస్సమక్షశితాస్త్రలబ్ధమణితంబు కచభరగ్రహగళద్విచికలంబు
రదనచ్ఛదచ్ఛిద్రదారోపరిలపనపట్టి నఖరత్రుటద్గల్లనసహాదృష్టి
బంధసంబంధవైభవనిభవాలనన్వృత్తి బహునయానునయపుంభావభూతి

గీ. భూరిమరోత్కకిక్కృతిభుజాభుజివిరాజి, సౌఖ్యపరిణామకుచకుంభశయనసకలుఁడు
నందితాననసౌరభ్య మిందువదన, నుదనకదనంబు మహిభర్తమదిఁ గరంచె.

క. ఈరీతిఁ బెనంగిరితా, మారాతిని నాతియుం బురారాతిధను
ర్ధారియు నంత నయోధ్యకు, నారాజిర్వరను జనకుఁ డంపెం బ్రేమన్.

శా. సీతారాముల మాళవిభరతులన్ శ్రీయూర్మిళన్ లక్ష్మణున్
ధూతాఘున్ శత్రుఘ్నకీర్తి కీర్తినిధి శత్రుఘ్నుం దశస్యందనుం
డీతానందముతోడఁ గొదుకొని పోయెన్ నాఁడయోధ్యోర్వికం
జాతండీకతఁ బెన్పియజ్ఞవసునికి హర్షంబు నొందించినన్.

మ. రఘువంశంబునఁ బుట్టి యధ్వరము సంరక్షించి మౌనీంద్రు స
త్యఘనుం గాంచి విల్లుఁ ద్రుంచి మహిజం బ్రోషించి తాతోక్తిఁ జెం
ది ఘనారణ్యముఁ బొంది యందు ఘన విద్వేషిక్షితి న్వ్రాఁడయో
ధ్య ఘటోర్గోజనుగూడి రాజ్యసుఖివౌ నారాజవీవేహరీ.

క. ఈవిందుండిన మనరే, యీవిందులటన్న నతని యింట వెలందుల్
తావిందు లారగింపుచు, గోవిందుం డందునుండెఁ గొన్నిదినంబుల్.

క. ఈరీతి జనకు నింటను, శౌరాతి దయన్ వసించి యంతట నొకనాఁ
డారాజొడఁబడకున్నం, ద్వారక కేగుటకుఁ బ్రార్థనల నొడఁబఱచెన్.

శా. ఆద్వైత్యాంతకుఁ డిత్తెఱంగ శ్రితదేవాస్యంబు కన్గొంట పా
సాహోర్విం ద్విజనాళిచేఁ బ్రసవపూజల్గంట విప్రస్తుతుల్

మోదంబందఁగ విందు భోజనములం బూర్ణాత్మ్ము సంతుష్టి నుం
టూదారి సుందరదారి ద్వారకకు దా నానుజ్ఞ గైకొంటయున్.

క. దైత్యారి యపుడు జనకున, కత్యాదరలీల వాంఛితార్థప్రదుఁడై
సత్యాసత్యాది కళా, వత్యావృత్యాప్తిఁ బురము వాడల వెడలెన్.

సీ. ఈరామ కతనఁ గాదే శౌరి జాంబూనదంబు వర్షించు రత్నంబుఁ గనియె
నీ భామ కతనఁ గాదే భూధరోద్ధర్త నరకాసురజయంబు నాఁడుగొనియె
నీ వామ కతనఁ గాదే చక్రి పారిజాత ప్రపాటన నటత్ప్రణుతిఁ గనియె
నీ లేమ కతనఁ గాదే మురారాతి రుక్మిణిచేత నిజము పల్కించుకొనియె
రామ యీరామఁ గన్న యా రాజమౌళి, భాగ్యమే భాగ్య మబ్జాక్షి బ్రతుకె బ్రతుకు
మఱియశోదా కృశోదరీ మణికిశోర, సార్వభౌమాభిరామ యీసత్యభామ.

వ. అంచుం బౌరలోకానీకం బవలోకింప.

సీ. నునుసొంపుఁ గనుచెంప పని క్రొంజికిలి ద్రొక్కి నిడుదయొంటులనిగ్గు టుడుగుజాలి
సిగమొగ్గ సంపంగి చెందిరపు రవలు జిగి యొంట్ల కడకెంపు సిరులునింప
డావంకఁ గళలు గట్టని యంగి పైతాళి నెఱకెంపు కుంకుమ నీరు చల్ల
నిజకటీతటిఁ జెక్కునీలంపుఁ బిడిబాకు కనకశాటిక గుల్ల కావి గట్ట
క్రొత్తలాతంపు గొరజి తాకుల నొకింత
కణుకణుగుమంచు రానేల బఱుతసఱుగు
కఱుఁగుసాంబ్రాణి కంఖాణిగతికిఁ జొక్కి
యెక్కిచనుదెంచు చక్రికి నెదుట మ్రొక్కి.

సీ. మద్దికాయలనాఁడె మద్దివ్రాలఁగ నులూఖలము లాగినబలిమికాఁ డితండు
తనమామ డవిణ యిచ్చిన యట్టి పట్టంపుఁ జెట్టిఁ గొట్టిన జగజెట్టి యితఁడు
కట్టల్కఁ జదలేటి పట్టిపైఁ దనచుట్టుఁ గత్తి యెత్తిన శౌర్యఘనుఁ డితండు
రాణివాసపుఁ బోరు రారాపునకు వేల్పు చెట్టుఁ దెచ్చిన జయ శీలుఁ డితఁడు
శకట కైటభ ముర జరాసంధ సాల్వ, ఖరతృణావర్త బక మధు కంస హంస
బాణ శిశుపాలకవ్యాళ భంగశృంగ, నిజభుజార్గళుఁ డితఁడంచు నీటుగనుచు.

శా. రాధానాథ వధూటు లీవు నిటకున్ రాఁగా జనాళీ జరా
బాధల్ మాసెను వ్యాధులెల్ల నడఁగెన్ దాధిర్యముం బాసె ఘో
రాధుల్ క్రుంగెను బంగులుంబరువు డాయం జొచ్చి రంచును న్మరా
జీ ధీరాగ్రణికిం బ్రజావ్రజము జేజే వెట్టి హట్టంబునన్.

మ. అప్పు డాపట్టనభూమి వెల్వడి శుకవ్యాసాత్రిమైత్రేయక
శ్యపశాకల్యపరాశరచ్యవనవిశ్వామిత్రుల న్నిల్పి జా
నపదత్కోణులు దాఁటి జోఁటిగమి వెంటన్ రా శతాంగాశ్వహ
స్తి పదాత్యున్నతి శౌరి ద్వారక ప్రవేశించెం బ్రమోదంబునన్.

మ. బహుళాశ్వప్రితదేవు లాశ్రితఘృణాపాంగుల్ వినీలాంగు న
త్తుహినాహార్యతనూభవాసవన సంతుష్టాంతరంగున్ మహీ
మహిళాభర్త జగత్త్రయాంబుజవనీమార్తాండుఁ గీర్తించుచున్
మహితానందముఁ జెందిరచ్యుతకథామాధుర్యధుర్యాత్ములై.

ఉ. అందఱిరాజు భాగవతుఁ డౌటను జేసి పురంబులోని వా
రందఱుఁ బుణ్యులందఱుఁ గృతార్థులు భాగవతోత్తముల్ వణి
జ్జందనుఁ డౌ కళానిధిగుణంబులు కానివిప్రచిపైచి గో
విందునిచేత మెచ్చుఁగొని వీరల నిద్దఱిమించె నిద్ధరన్.

వ. అనిన మునిసార్వభౌమునిం గనుంగొని పరీక్షిదవనీరక్షి వణిగన్వయపయోనిధి
నిధి కళానిధి కథావిధానంబు సవిస్తరం బానతీయవే యని యడుగుటయును.

శా. తుష్టాగాదిహయాధిరోహణకళాదోర్భ్రత్న తుష్టేచనా
మష్టాద్రిల్లి సెపంచకోటి హుకువిూ మాహీపవ్రతీ మాహురీ
దిక్షుండేందునిటాలకాకుచనుటీదేశార్ద్రికాశీశ్వర స
మ్యక్షాభాక్ప్రభుపతిప్రతాపతపనీయాహార్యధైర్యోదయా.

పృథ్వి. సగంధగజసైంధవాసముసమగ్రనీతిక్రియా
యుగంధరధరాధురాయుతభుజాగ్రజాగ్రత్ప్రథా
యుగంధర వారాశిభూహుతభుగర్చిరుచ్చైరహో
దిగంధఘలమసప్యశస్త్రిమితమత్తధాత్రీధవా.

గద్య. ఇది శ్రీమద్వేంకటేశ్వర సమగ్రకరుణానుగ్రహశాశ్వతైశ్వర్య ధుర్యతామహేశ్వర రూపరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్యసకలకళావిచక్షణ సమాశ్రితవిద్వత్కవిరక్షణదక్షపక్షణ యనిగలగోత్రపావన పరిపంధిరాజకల్పితపాదసేవన దామరల వేంకటాధీశపుత్ర చెన్నభూపాలకకలితసౌభ్రాత్రగురువమాంబాగర్భశుక్తిముక్తాఫల గురువనజసంభవభవశేషభాషామనీషాబల ప్రతిదివాగతార్థి జనవరప్రదాయక శ్రీవేంగళనాయకప్రణీతంబైన బహుళాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునం జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

బహుళాశ్వచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీమహిళామహిళాలాభద, యామహిమాంభోజనాభ యతిలలితసుధా
ధామోదిత శ్రీహరిసే, వామోదితవేంకటేంద్ర వైభవసాంద్రా.

వ. అవధరింపు మయ్యుత్తరాతనూభవునకు బాదరాయణి యవ్వలి కథావిధానంబు విని
పింపం దొడంగె.

సీ. ఆమిథిలాపురియందు రత్నాకరుం డను వైశ్యుం డొకండు ప్రియపుత్రితాఖ్య
తనయుం డాతనికళత్రంబు భాగీరథి కొడుకు కళానిధి కూర్మితనయ
కమల సత్యామలాక్షిం గళ్యాణమొనరించె గోవిందుం డనియెడు గుణనిధికిని
గొమరునకును పత్నీకాంతుం బెండ్లి యొనర్చె రోహిణియను వరారోహ నతండు
తనకుం జుట్టంబు పక్కంబు తల్లిదండ్రు లన్నదమ్ములు మనుమలు నాలు బిడ్డ
లెల్లఁ గల్గుండ్రు నిల్లండ్రు నుల్లసిల్ల, ననిశముం గుబేరసంపద నతిశయిల్లు.

గీ. ద్వాదశి నమాస సంక్రాంతితతిని గ్రహణ, మహృదర్ధోదయమహోదయములనొక్క
కాసు భూసురునకు నీఁడుగాని గడనఁ, గోరు ధనవంతుఁ డయ్యునయ్యార్యరాజుండు.

క. ఆదాయమునకుఁ దగినది, లేదాయెన్ వెచ్చ మంతలేదా యెవ్వా
టాదాయోదనిధియను, ఏదాయ గదయ్య యక్కటికచిత్తునకున్.

ఉ. కట్టఁడు యోగ్యశాటిఁ బొడకట్టఁడు రాచనగళ్లకుం జెవిం
బెట్టఁడు కీర్తి తారమిడి పేర్కొనుచో నరకాసు బేరముం
బెట్టఁడు ధర్మచింత సరిపెట్టఁడు గట్టిమనంబు దిట్టఁడ
క్కట్టిఁడి వైశ్యుఁడన్యుల కగణ్యము గాఁగఁ గణించె రొక్కమున్.

చ. దిన మొక కూర గాని మఱి తేఁకుఁడు శాకములంచుఁ బల్కువం
డిన పలు గూరఁ గాంచి జగడింపఁగఁ జొచ్చు నటంచు వాని నొం
టిన భుజియింపఁ బెట్టి కడ నిచ్చ భుజించెద రింటివార ల
య్యనుపమశాకసూపకలమాన్నఘృతాదుల వాంఛ లుంగ మిన్.

క. పెసరుంబ ప్పేమిటికని, కసరు స్నెయి గొనఁడు పండుగను గొయ్యకూరకే
కారుం బలుచని చల్లయె, మొసరుం గనఁడతని లోభమున కేమందున్.

క. పన్నినియాకుం దానికిఁ, బుచ్చిన గొంటొకటి సమలుఁబో మొలఁబూనం
జెచ్చోచ్చెమాయనోయని తెలి, పచ్చడ మటుపెట్టి యొంటిపంచె నెతిరునగన్.

మ. కరఁగుంచాఁ బొరుగమ్మకాన కెదురంగళ్ళం గొనంబోవ ద్ర
క్కుఱగసంఘాతన్ మరలించి వారలకిడుం గాసెచ్చుగా జేరముల్
తెరవాటించదటి వీడు వెచ్చమునకున్ లేకున్న నేమాయె ని
త్తురుగా కొయ్యున నంచుఁ బోకయడకొత్తుం జేతికిచ్చున్నడిన్.

మ. పడి కొంతెంబుగ రాచు నుప్పుడులకుం బానీయ మర్పించుఁ ద
క్కొడ గట్టుం దిన మెచ్చు గుందులుగఁ బూసెన్కన్ సేతిలోనూనిడున్
మిసుమ న్నూనియ నాముదంబుఁ గలపున్ మేలాముదంబందు పె
ల్లిడినించుం గదియించుఁ బ్రాఁదవుడు హాళిం గ్రొత్తబియ్యంబునన్.

క. త్రాఁచేన కప్పు పెట్టెడి, చోఁ జాతిక వడ్డిఁ గొలుచు సుమ్మిద్దుగకున్
ప్రాఁబిన్నపడిని గాసాక, టీఁబోఁడీతఁడుగ వెచ్చమిడుగుదువడుగున్.

క. శాంతుల సొమ్ములు వెలచేఁ, గొంత పడిం గొంత కొలను గొంత హానాదిన్
గొంత సారించుఁ గువాళపు, దొంతర వైశ్యుఁడు పశ్యతోహరుఁడుగ నాఁ.

గీ. క్రొత్త తినవాఁడిఁ గని ప్రాఁతరూక యంచుఁ
బ్రాతహాణఁజూచి నాఁడెంపుఁ బణమటంచు
చాణకి మెరయంచు నొరయైన నాగరంబు
ధవళి నెడవెట్టటంచు వట్టంబుఁ దివియు.

క. ఆరణ్యకమునకు శ్రం, గారకళాశాలితారకాహితరేఖా
హారికళానిధిపుష్టిన్, బౌరాహారమున నమృతభానుఁడుపోలెన్.

ఉ. చంద్రుఁడు కాంతిసంపదల జారువికాసవిలాసరేఖలన్
జంద్రికఁ దెల్లచోటు నెఱుకల్లెడువాఁడు వితీర్ణవైఖరిం
జంద్రకిసాదితంద్రి తల చల్లనిపూవు ప్రసన్నతం గొరల్
చంద్రసముఁ డక్కళానిధి కళానిధినామము వానికేతగున్.

సీ. అంభోజరాజహార్యంగదీధితివాఁడు శ్రవణభూషణవిలాసములవాఁడు
విపులచందనపంకహిమకరంబులవాఁడు కస్తూర్యుర స్తటాంకంబువాఁడు
ద్విజబుధేంద్రుల కెల్లఁ బెగుదారి యగువాఁడు రేఖాఫలితనమ్రస్థిరములవాఁడు
శాపలేనిసిరితోడఁ గూడఁ బుట్టినవాఁడు గురుశిక్ష చేవిద్యల బరఁగువాఁడు
కావ్యభాష్యప్రపంచముఁ గన్నవాఁడు, కన్నవారికిఁ జల్లనైయున్నవాఁడు

రోహిణీభర్తృరత్నాకరయనికుమారు, ధీయనిగళానిధిని వినుతింపఁదగదె.

ఉ. అంతట నొక్కనాఁడు వణిగాత్మజుఁ డందఱుఁ జూడఁబోవ వా
సంతమహోత్సవంబు మహిజాపరిణేతకు నేఁడు గొంతవి
క్షింతమటంచు స్వామిగుడికిన్నడచెన్ గుడిసేవ చూడరా
దింతయు నన్నతండ్రి పలు కిచ్చ నటింపఁగ ముచ్చటించుచున్

ఉ. చేరెఁ గిరాటజూటమణి శ్రీరమణీశనివేశగోపుర
ద్వారము హావచోముకుళితస్వస్పృగధ్వగపూజితానిలా
ధారము సేవనార్థిజనతాపవిపాటికవాటపీఠపా
టీరము నానటత్స్ఫటికశీరతటీకనటీకుటీరమున్.

ఉ. అక్కడనుండి దేవనిలయంబునకున్వలచుట్టుచో నహో
పక్కసుమాసవస్రవణపత్త్రమహత్తరశీతలత్వస
మ్యక్కృతవాతచూతరసమంజులవంజులకూటపాటలీ
భాక్కుటజద్రుమద్యుచరపాదపవర్గగమార్గగామియై.

క. కనియె వణిఙ్మణి వసధ్యో, దనసద్యోఘృతసితఫుల్లప్రతిపూపా
ద్యుపమపరిమళమోదిత, జనజాలవిశాలపాకశాలల్లలన్.

శా. గ్రావస్తంభపవిత్రపాణ్యశనభుగ్గ్రామీణపర్యంతభూ
వ్యావల్గత్ప్లవగంబు శీర్షగతపూర్ణాపూపపాత్రీధురా
ధావద్ద్రావిడబాడబంబుగణికోద్యల్లీలవల్లీసక
వ్యావృత్తాశయమైన దాశరథిదేవస్థానమీక్షింపఁగన్.

గీ. రండుకోవెలసేవలరాజముఖులు, రాకయుండినవెఱుఁగుదురే కదయ్య
వచ్చుగుడియధికారి చీవాదుపెట్లు, తమకుబలెనంచవసరంబు తమకుమెఱయు.

సీ. తలగడగావట్టి దార్చికూర్చినొలేనొవశిద్రుళ్ళిపడిలేచి వెడలువెలఁది
బారాపదియటంచుఁ బాచికల్ వైచియల్లటఁ బాళికడఁద్రోచియరుగుసతివ
తెలియవెట్టినచనఁ దెలియదుపొమ్మంచు నామంబు దిద్దుచు నడచునాఁతి
మాటలాటగఁజూడ మీటుఁజుట్టముఁ బిల్వమనుతల్లిఁ దిట్టుచుఁజనెడుచామ
పడకయిలుసొచ్చి పిడెంపుమడుపు లిచ్చి, మోవిచవిచూపి యెచటఁ జన్ను మొనలు మోపి
విటునిటుఁదు మిదేవస్తునటనిగుడికి, నడుగిడుపడంతి యయ్యె నయ్యవసరమున.

గీ. ఆధరపయోధరలలోన నాథునీఘ, రీణరీణాద్యవిద్యాధరీకృతాజ
టీసమ సమాఖ్య , గణికపల్లసుబుధసుధాగణికవెలయు.

ఉ. అగ్గలికాళిఖామణి విటాగ్రణికౌఁగిలి వీడనాడి వే
జ్జ్వలరోచి మేఘము కళేబరలక్ష్మి స్ఫుటియించు మూఁపుపై
మెఱ్ఱిగిన సుబ్బుగొ్రొబ్బిన విద్యుల్లరియుంగ మెఱుంగుఁ గమ్మటన్
నిగ్గులుగుమ్మరించు నగు నిబ్బరపుం జనుగుబ్బ లుబ్బఁగన్.

సీ. విటుబాళి యటు లుట్టు వచ్చఁ బెట్టిన తమ్మి కరియంటె నాఁగ గట్టఁగావినిగుడ
నాటెంపు ప్రతిబింబహాసంబు సంపెనా నింపువాతెఱ కెంపు కెంపుమురియఁ
గనుపాటు మిసిమి ఘనగతిఁ గమ్మదియుత్తెనా మున్న చెక్కులి కాటు గెక్కునిక్కఁ
గమ్మంద టరపంబు గనిపించె నా గుబ్బ మెఱుఁగోర పచ్చిగోరొరవు తెలుపఁ
గొంటెకా వెలబాలుంగనిగ్గింతవింత, కౌఁగిలింతల వసివాళ్లు కౌఁగిలించు
మించు నెమ్మేను బడలిక ముంచఁగని, నిండు గయిదండఁగొని వచ్చె నిలవేణి.

సీ. నిమనోఁగజుఁ శ్రీగనెడు నాగరకులపైఁ గమ్మవిల్వాయ చేకత్తిసూఱ
నునుఁజూపుగను భూపులను బాపురే యని పంచాస్త్రుఁ డమ్ములపాలు సేయఁ
బెనుజిందులను జిందు చను మొందుగను బ్రజ వెడవింటికలగుండు వడఁగఁ జేయఁ
జారురూపనుతశోభ నతినాభిఁ గనెడు రాజుల మనోజుఁడు వడిసుళ్ల ముంప
వచ్చి యిచ్చిన్నవలరాచలచ్చి యుల్ల, లచ్చికురబంధసంబంధ లలితగంధ
వలిత పుష్పంధయశ్రేణి తలిరుబోణి, శ్రీరఘూద్వహాంగుడి ప్రవేశించె నపుడు.

సీ. తనమందహాసంబు ఘనమనోజ్ఞకటాక్షవీక్షణచంద్రిక లిమ్ము వెడలఁ
దనదీర్ఘతరవేణి లసణపాంగచిత్తభూశింజిని జీతమడుగఁ
దనరోమరాజి నవ్యన్యగ్న్యాలోకపాకభిన్నిలము ల్భదగ్రిమునఁగఁ
దనతనూలతను బాంధశ్రేణిదృక్కోణదర్శనజపలాళిదండ మనఁగ
నుబ్బునెఱిగింపు చనుగుబ్బరాయిడులకుఁ, గాను జడియ వచోరీతిఁ దేనెజడియ
గడియు వడియంగ గుడియుంబు పడఁతి మెట్టె, మడఁతిగమిగొట్టు మెట్టాడు మండపంబు.

క. ఇచ్చట మణిసుంజరి లే, దిచ్చెలువలు గుడికి రాఁగ నేఘలమనలో
నచ్చపలేక్షణ వచ్చిన, వచ్చెన్ బ్రాణంబు పల్లవప్రజ కెల్లన్.

ఉ. అచ్చపుమావితోఁపునకు నామని వచ్చిన యట్టిమాడ్కి భా
స్వచ్ఛపలాక్షికి న్వయసువచ్చిన లీల మనంబు దంతికి
న్వచ్చినవైఖరింభువనవాంఛితఫించిక నెమ్మిబోదకు
న్వచ్చినకైవడిన్గుడికి వన్నియవచ్చె లతాంగి వచ్చినన్.

శా. ఆవైశ్యాగ్రణి మండపం బపుడు డాయంగాంచె విద్యుల్లతా

శ్రీవిశ్రాణన విశ్రుతశ్రవణ మిశ్రీభావశాఖంజనీ
జీవంజీవ సఖీభవన్నయనతాజీవ న్మనోభూభుజా
జీవాతు న్మణిమంజరి న్విటమణీజీవైకసంజీవనిన్.

సీ. అక్కలానిధి మెఱుఁగం బాసక్తిఁ గనుఁగొన్న గనుఁగవ్వలకుఁ దెల్పి గడలుకొల్పెఁ
జెక్కుటద్దంబుఁ గాంచినఁ జొక్కరక్కొల్పు కనుదమ్మి యరమోడ్పుగా నొసఁగె
నోరబయ్యెదచెఱం గొకయింత గనుఁగొన్న మెఱుఁగు చన్గక్కవ మెఱుఁగుచేసె
దయఁజూపు వెన్నెల ల్పయిఁజల్లఁగాఁ జల్లఁ దెచ్చుకోల్తమి గొల్పె దృక్చకోరి
నిమువ పెన్నెఱి జడఁజూడఁ గుడికి నెడమ, కటునిటును దువ్వికటికిఁ జీఁకటులు రాల్చె
ననదృశాదృశ్యమధ్యమ శ్యామ రామ, యల్లవేశ్యాలలామ వైశ్యాగ్రసీమ.

సీ. పెన్నెఱిగుంపుపై భృంగినాట్యముసల్పి చటులదృక్కులమత్స్యపుటముపైచి
వెలఁది నవ్వులమీఁద వెన్నెలాలో యని కలవరాయని నెమ్మొగమునఁ దెల్చి
పాలిండ్లపై మించుబంతులాట ఘటించి యూరువుపై యమునావిహార మాని
ప్రోన్నతశ్రోణిపై భూమికవాటించి తరుణాంఘ్రియుగళి నైత్తమ్ము లాఁడి
విడిచిపోఁజాలవయ్యె నవ్వెలఁదివెలఁది, నందిదండల సంది తేఁజందమామ
కందువకు నందమని పొందెఁ గాని యర్య, లోకనము చివిభేద నాలోకనములు.

ఉ. దాని ధగద్ధగిత దర్పణ దర్ప కపోలపాళికిం
దానిసుధావిధామధురతామహితాధరసీధుపీఠికిం
దాని చకచ్చకచ్చపలతాచణలోచనచారురోచికి
నా మనస మిచ్చి మారనిజమార్గణవర్గనికృత్తచిత్తుఁడై.

ఉ. అక్కట యిక్కటాక్ష మళి యక్కట చక్కని మోము సోములో
చుక్కట చొక్కటం బయిన చుక్కట గోఱు మెఱుంగటద్దమీ
చెక్కట యక్కటారిజిగిచిక్కట క్రీల్జడ మేను జాళువా
యిక్కట యొక్కటంగొదవె యిక్కటకంబు పధూటి సాటికిన్.

గీ. ఖంజరీటంబులకు బొమ్మగట్టునయన, కంజరీతి తటిన్మంజిమంజరించు
మంజరీసుకుమార కీమగువసాటి, కుంజరీయాన కీమణి మంజరికిని.

ఉ. లంజలు లేరె యాతల నిలాతలదైవనివాస భూవస
త్కంజముఖీశిఖామణులఁ గన్గొనమో రతిరాద్ధనుర్లతా
శింజిని పుంజి నిట్టు నటు సేయు నిరు ల్నెఱులీనగంటిమా
మంజులవాణియైన మణిమంజరిఁ బోల్గణికావతంసమున్.

గీ. అమ్మనములాడుఁజనుదోయి నిమ్మపండ్లు, బంతులాడుఁ జుమీయన వింతగాదు
బొమ్మరములాడుఁబోయన్నఁ బొసఁగకున్నె, మున్నె దీనిఁగలాపతి యన్న నేమి.

గీ. ఒడలిజిగిబిగి కడలి నెన్నడుముఁగట్టు, రానుసేతువె యీరామ లోమరాజి
కట్టఁదీఱిన దరివైచు గట్లు గుబ్బ, లవలఁదిరిగెడుసుడి నాభి యనఁగరాదె.

గీ. అతివకటి భారమై కల్పలతయు నొసఁగఁ, గనిపసిఁడిగట్లఁదులదూఁగి కామినీస్త
నంబు కరికుంభజాతార్పణంబుఁ జేసెఁ, గలిగె హేమాద్రిఁ జూచినందులకు ఫలము.

గీ. ఉదిరిబిళ్ళల తులఁ దూఁగి యువిదగల్ల, తలము ద్విజరాజునకు వసూత్కార మొసంగి
మొగమునకుఁ గానివానిఁగాఁ దగుల మింట, వ్రేలుచున్నాఁడున్యగ్రోధవిటపమంది.

గీ. నంపదరవిందనయన నాంతంబు లైన,
హసనములతోడ వర్ణసామ్యంబు నొందఁ
దుడిఁ బిసాళించిన లతాంత మది తలంపఁ
దాంతమగుఁ గాని యెంతైన నాంత మగునె.

క. కౌముది హాసము మోవి య, హోమణిసారంబు కువలయానందము కం
దామాగలు గాదె యువతిల, లామప్రిసన్నానము కళానిధి గాదే.

ఉ. చిందులు వ్రొక్కనేమనసు చెల్వకుచంబులు తాళము ల్సుమీ
యందఱు మ్రొక్కఁబోదురె యొయారినొస ల్శశిరేఖయే సుమీ
యందము లంచుఁ జూతురె లతాంగి కపోలము లద్దము ల్సుమీ
యంపతిడెందము ల్మునుఁగు నాచెలినాభి కొలంకవుంజుమీ.

ఉ. పుత్తడిగట్టు గైకొనినభూరిచయంబున కెందఁద్రోచి తా
యెత్తె సరోజజాలముల నీడిచెఁ బంకములోనికిన్ మదో
న్మత్తములైననాగముల మస్తములై బిరు సింత చూపె నీ
బిత్తరిచన్నులందుఁ గనిపించెఁగదా కఠినంబు లౌటకున్.

ఉ. ముక్కఱపూస యొప్పె సతిమోమునకు న్మఱి బొండుమల్లె తూ
పక్కమలారి నాటు క్రియ నన్నెలప్రక్కలఁ బైన జల్వకు
న్రిక్కొను చంద్రఖండములునాఁ గలువ ల్చిగురు ల్మొలినాఁ
జెక్కులుఁ గన్నులుం బెదవి సిబ్బితిసవ్వులుఁ గ్రొవ్వులూ జెడిన్.

సీ. సాంద్రకేశములకుఁ జామరంబులు చెల్లుఁ నెలనవ్వులకుఁ బూవు లింత చెల్లుఁ
గమ్మవాతెఱకుఁ జెంగావిపావడ చెల్లుఁ గంఠపీఠికకు శంఖములు చెల్లు
గాత్రదీధితికి బంగారు టెక్కెము చెల్లు నవలగ్నసీమకు తవిణ చెల్లు

జంఘాయుగమునకు సన్నగాళెలు చెల్లు గోళ్ళకు ముత్యాలకుచ్చు చెల్లుఁ
గలిగి కచరుచిలోఁ గొంతగలుగుకాంత, కురులకును [illegible] చెల్లు
నన్నియంగంబులఁ బ్రవీణ యసమబాణ, సమరసమయాప్తి యీజోటి కగణితపేటి.

సీ. రాహువు గదిసిన శ్లోకహాహా యిటఁ బశ్చిమాంగస్థలము [illegible]
బరులయుల్లములకుఁ భల్లమై కొంసాగి కనుదోయి తలచుట్టు [illegible]
జగజెట్టిబలె జాతి చనుగుబ్బగుబ్బలఁ జెఱగొంత భుజమధ్యసీమఁగట్టి
ఘనతరోన్నతికిఁ జక్రము పంపుసేయంగ నుల్లసత్కటి [illegible] నొత్తి
బాల్యమూఢాధినాథునిఁ బాఱఁబట్టి,
జవ్వనపురాజు సెలవిడ్డ శంబరారి
బలము లాతాఙ్గమము లనంగఁ బంతుమీఱెఁ
బొగడవిరిబంతి యాయింతిఁ బొగడఁదరమె.

సీ. కమఁగొనల్బొలుచుచూచిననాఁటిదృష్టికై పడసిపైచినపూవు పంకజంబు
కడుమోముఁ జూచిన కనకై సురాళించి కడవైచునెఱగూడు కొడపుఁజందు
లలితాంగమిచ్చు కల్యాణంబునకు నివాళించినయారతి మించుఁదీవ
గబ్బిగుబ్బలఁ గన్న క్రొంగలకై బలిగొని విడచినకోడి కోకపాక
మేబిసరుహాక్షి సాటి యేయిందువదన, యీడు నేఁడేతటిద్గాత్రి జోడు మఱియు
నేరథాంగీపయోధర యేగణింప, మగువసిగమిన్న యీమణిమంజరికిని.

సీ. కరువుగట్టిన గట్టికటికిచీఁకటి చెక్కితీర్చిన నీలాహి దీనివేణి
కోటికొక్కటి మించుఁ గొని కాంచి చేసిన తీయవిల్తునితూపు దీనిరూపు
మిహిరాంశు గరసాన మెఱుఁగుసానలఁబట్టి దిద్దినయద్దంబు దీని మోము
తెరాచపేరెండ తేకులు సాగించి తీర్చినపిరిప్రోవు దీనినవ్వు
గట్టిగవ నున్పు బటువు రాఁ గట్టినట్టి, బొమ్మరమ్ములు దీని కుచయుగ్మ లహహ
చుక్కగమి చక్కఁగాఁ జేర్చి చిక్కటించు, నవ్యపూరాళి భళిదీని నఖరపాళి.

సీ. పలుమొగ్గ లాణిపాణులచవులనఁగ నేల యాలఁతి వజ్రపుమోసు లనఁగరాదె
నెఱికురుల్నెఱనాచు నిడుప్రోవు లననేల యరిది నీలంపుఁ బైరనఁగరాదె
జిగివాతెఱ సిరాజి పగడమా యననేల నునుమానికపుఁబంటయనఁగరాదె
కొఱనవ్వుకపురంపుఁ గ్రోవి యనా యననేల గొనబువెన్నెలరాశి యనఁగరాదె
తనువుసంపంగిదండ యౌననఁగ నేల, యందపుం గుందనపుఁ గోట రనఁగరాదె
యిబ్బిసరుహాక్షి నాపాలి కబ్బె నేని, యబ్బలవిభేది నగుటయేమబ్బురంబె.

సీ. భ్రమ మెుందుటయుకాక భ్రమరము ల్నవ ములా పత్త్రశయోన్నతిఁ బాదుకొనఁ
మిట్టిపడుటె కాని మీనము ల్నవియుల్లా కువలయంబు వణుఁకఁగ నోరయున్న
మొనచూపుటయె కాక యెనయకానె శిఖిఖము లాజసారంగోదరముఁ బడిన
బయలు దిరిప్పటె కాక ప్రీతియె చకోరము జ్యోత్స్నకావశశక్తి జొక్కి నిలుచఁ
బారిప్తకల్యాణలోయముఁ బంకభావ మలఘు
జాలస్ఫూర్త్యభద మనిశప్రసన్నవృత్తి
మెఱుఁగు పఱుఁగమి పదుఁపగుల్పుఁ జుమటనుది
నాభ్యుదయ మెుందుఁ గాంతపృగంతచులకు

సీ. అలివేణిచరణద్వయము లాదులకునైన సితవిలోచన నడ సిఖికినైన
బింబోష్ఠికటి ధరాభృచ్ఛయంబునకైన దరకంఠిమధ్యంబు హరికినైన
నున్నతకుచనాభి పున్నాగములకైన వినుతోరు మోము సోమునకునైన
కాహాళీజంఘువాక్యము శుకులకునైన బిసరుహాపద నెరుల్పాంగికైన
నరిదినుతి కంఘ్రికపరిభృత్యరుణమాంస్య, పృథుతరోన్నతికార్శ్యగాంభీర్యకాంతి
మృదులతామేనకద్యుతుల్మెచ్చఁదరమె, యితరకోటికి నీజోటియేటిసాటి.

క. గట్టెంతగ బుట్టచెండ్లం, గొట్టుట యుబ్బరమె కలశకులశైలములం
బిట్టోటుపఱచి నీళ్ళం, గట్టెలు పోయించు దీని కఠినకుచంబుల్.

క. కాఁగెడు గుబ్బచనుంగవ, కాఁగెడువిరితేనెగురియఁగలవాతెఱయుఁ
గాఁగెడుకుందనపుఁదళు, కాఁగెడు మెయి సోయగము లాయారికయాకే.

క. నగరాట్కుచపలుసిరిజిగి, నగరామగణాల జనులునగరా మెుగముం
దొగరా వగరా వాతెఱ, తొగరా పొగరాను చిగురుతో సరితొగరా.

క. రాజీవానన మరునా, రాజీవాగణికులకును రాజీవారూ
పాజీవా బహువిధరతి, పాజీవాదాస్య జీవపజపాజీవా.

క. అనివణిగగ్రణిసుతమణి, కనలుతఱింపేవళమునఁ గాహాళధకా-
నినదహుంభుకా- శంఖ, ధ్వనిపటహారవాద్యము రజ నాద్యము లొదవెన్.

మ. అలచట్టుం దలచుట్టుఁగన్నులికిఁ జేయంజాలు రావేల్పుఁగో
వెలచుట్టు న్నునునోవతంసనరణి న్వేంచేయఁగాఁజేసి మం
జులకంజాతవితానమండపనివాసుం జేసినైఖానసు
ల్తలిఘుల్నేటిన దారగించి మహిజాతానేత శాతాతుల్గఁడై.

సీ. అవసరాపూపికాయాత యోగ్యతఁ గెనిగతవైష్ణవశ్రేణికల్పకంబు

వైష్ణవసాష్టాంగవందనక్షిత్యయుక్ఛందనవ్యాపయదార్ణాంపసంబు
సముదరార్ణవనశ్వరశ్రీపరికరాబ్జదానదక్షకటాక్షధనగణికము
గణికేష్టవాగ్బద్ధకంచుకిక్షతసాటిసాసిపాణ్యాగ్రహీద్ధాధికారి
తదనుచరహుంకృయానిరుత్తరతరప్రి, జాస్తిమిత హైమనదశశతస్తంభమండ
పంబునడుచక్కిఁ జలువచప్పరములోన, జానకీజాని కొలువున్న సమయమునను.

క. కేళిక కెవ్వతె నవరసా, యాలేమం బిలువు మనిన యధికార్యగ్ఘో
త్రాలబ్ధిలోనె సరసో, నిర్మలఝుణంఝుణితకింకిణీనిక్వణయై.

సీ. తనకళాచిక మెచ్చి దహళాధినాథుచేతన కళా॥ కఁగొన్న తలిరుబోఁడి
యంగహారముఁ జూపి యంగాధిపుమనోహరాంగహారముఁ గొన్న యుష్ణవదన
యురుటెంత గనిపించి హూణాధ్యకెంగేలియురటుఁ గైకొన్న నీలోత్పలాక్షి
కట్టడల్ప్రకటించి ఘోట్టాణుచే నేలికట్టడల్ గైకొన్న కమలగంధి
డవిణముందఱ మొరయు నడప్రవిణగాత్రి, వచ్చి ముఖవీణ మురజమావజముపాంగ
మును విపంచియు ఘుమ్మన , మలరఁ దెరమాటు హైఁ గొంత నిలిచి యంత

క. సరళఝుణంఝుణనూపుర, చరణగతిస్ఫురణమునకు జనములనూనముల్
దరువుగ నిజ రఘువరుపై, దరువొక్కటిగొనియె నెందుఁ దరువుపదలిర్పన్.

క. కడలి తెరవచ్చునచ్చెర, కడిమిం జలదంబు పొందుఁగాదని కడఁకన్
విడివడు మెఱుఁగన గవిసెన, యెడసిన యాదర్శమన మహిళ తెర వెడలెన్.

క. కంతుం డోలి యమూడ్చిన మణి, కుంతం బనఁ గుబుస మూడ్చుకుండలికులరా
ట్కాంత యన నింతి భూషణ, కాంతిఁ దళుక్కనియె యవనికానిర్గతయై.

క. బెళుకె నటి మఱియు ఛళిఫు, త్తడితెఱమూర్తీభవించెఁ దధ్యంబనఁగాఁ
గెలకులఁ బట్టిన పంజుల, వెలుఁగులు పుంజీభవించి వెలసె ననంగన్.

క. పుష్పామోద సమాంఘ్రిక, పుష్పాంజలి యిచ్చెఁ బుష్పపుటమునఁ బద్మ
జ్ఞస్పాండిత్యము లనుచుం, బుష్పాస్త్రుఁడు వాఱఁజల్లు పొదితూపులన్.

ఉ. కైయడవుల్లడల్కొలిపి కై మొరయుం డివుటంబుశబ్దమూ
రాయన దేసి కట్టడిఁ దిరంబుగఁ బట్టి ధరాధిరాడ్ధను
ర్ధేయునిపైఁ బ్రబంధములు గీతము చేరువచూపి చూడ్కిక
య్యాయతలోచనాతిలక మప్పుడు మప్పిరి యొప్పగుప్పగన్.

సీ. లాలించు మైరాగలవారిభోగినిభంగి నొఱయుశబ్దము నెలయురుముగరిమఁ
గోపెత్తుఁ దొలుకారుక్రొమ్మించు మించునఁ జిరులాగుఁగొనుఁ బుట్టచెండుపగిదిఁ

తిరుగింత గనిపించు మురుభూస్కురములీల దళసంచువెంచు రథంబునడక
మైసిరిగను మంసమురజాష్టదీపము ట్లుంటుగానము కంచుగంటకరణి
చుఱును రవగాలు లయ తాళశుద్ధబుద్ధి, యుదుట రేఖాప్రమాణంబు లుదుటుము సప్త
సయుధరంబులు ఘూజగన్నటుల కీటుల, మొనప దనిపించెవెలయాలిముద్దుశక్తి.

లయగ్రాహి.

కెంజిగురుటాకు పదవిం జిడుము వామపదకంజమదనీలమణులం జాఱుకుఁగెంపుల్
పింఛిగొను గొప్పురము సుంజాలఝుళంఝుళలకుం జూరఁ గరాబ్జమఁపరంజిచిఱుగంట
ప్రంజిగొను సేఖలపయింజఱచి మంజులరశింజితఝణంఝణల ప్రంజె గనుపించన్
లంజెలశిరోమణి యనం జెలఁగు లోకశుకపంజరితహాసమణిమంజరినటించెన్.

వ. అలఁతి యలంతిఁ దీర్చికొన సంతవసంతపికానులాపికా
సళికనూలుంగుఁ గోర మురుపల్పులకోరిగతిం ధురీలున
న్వొలునడేఁ దాళమంటి తననిల్కడకోపు నయంబు రేఖయు
న్వెళ కొమరింపు సొంపొసఁగ బిత్తరిపాదరసంబుకైవడిన్.

చ. తిగుసుతత తత్తత త్తకిట ధిక్కిటధిక్కిట ధిక్కతోంతఝం
ఝగఝగ ఘుక్కుఝుక్కు కిణఝుంకిణయంచులతాంగిరంగమం
తగఁజొరఁబాటి కైమొరఁగ సంబుగడల్చ పతత్పదోద్ధత
న్విగళమఁ ద్రెంచుకొన్నరతి నేత్రుమహోగ్రమదావళంబనన్.

సీ. అగ్రాభినయవేళ నంగరేఖాయాశి గల్లకెల్ల విజాతిగానికోపు
కడకల్లరిమలత్తకారగౌరవముకై మొరయుగ్గడించుచో ముద్దుఁబలుకు
లయగయికొనుచోట లాస్యహావప్రౌఢి యాదిగూడినచోటియందగింపు
జతిరయుల్త్రొల్చుచో జతగన్న పాదలిక తీరుమానముచోట తేటసొలపు
కాంక్షఁగనువారి నీరుగాఁ గరఁచివైచె, నున్నయన్నాట్యపాటవం బుండనిమ్ము
పాటలాసూప యొకపాటఁ బాటపాడ, మాటకుప్పురో ప్రమోటుమాన్ తేటలాత్తై.

సీ. సరసానుచితవాద్యమురజినెట్టిఁగఁజూచు వాల్జూపు మరుతూపువాఁడి దద్దఁ
దెత్తెయ్యటంచు ధాత్రికిఁ జూపుపదఘాత మెత్తనెత్తికుఁడైన నెదకుఁగోర
పదవాక్యస్ఫుర్త్వాబాహాభినయలీలఁ ననుఁబిల్చుటయొగాఁగ కమను లెంచఁ
గదలెనా కదలదో సుదతిపుటాలమేనప్రురంచుఁ బ్రజచూడ్కికవ్వఁగరింపఁ
జెట్టుకొశయశాటికాఘే దగళీస, లలితతాళావసానోల్లలత్కపోల
ఘుర్మజణకణ సౌందర్యకలన కొప్ప, నతనుఁ దత్తన్నినృత్తాన్వితతఁ జెలంగె.

క. ఈ మెచ్చులకో పుంజాలదె, యామెచ్చులగా నొరులశిరము లూఁచెంద టుసు
న్వెయ్యాలుగు దిగురుంబోం, స్త్రోయార్యరులు సరియె దాని రొయక నైసిరిక్.

సీ. నిలచినసిలా డెల్ల గణనీయము, చూపినచూపు లన్నియుం
కొలకరిమించు లిందుకనుకుంపళు కిచ్చిఁ జూచుచూడ్కులయుం
గలువలకోరికోల కడకట్లను వెంటనె యొగ్గు శస్త్రము
వ్వాల జని కెట్టి పాత్ర తలపం పని మెచ్చిరి జాణ లచ్చెరిక్.

క. వసువింత బీజ నొరులాం, దరు పింతగనెంటెన ర్తనం బనిసంబాల్
లరుపరిపట్టరు మట్టిరి, తిరుపటిపాత్రలునుతించు లేఖపకునంటెక్.

గీ. దానికేలికచేఁబ్రిమోదంబునొందె, దానికేలికిగుడిజియ్యఁ యూరలంటి
దాంకేలిక మైభోగతిరము లిచ్చి, పదిలరములోన మోచ్చుకట్టుసలపె.

ఉ. జెడెసె గ్రీడనల్పుటకు దేవసహింపు ప్రటన్న గన్నెనం
జూడఁ బోసంగుభృంగినిభ చూలికకేలికఁ జూడఁగూడున
వ్వేడు కాంద్రపడిండు నిజవీక్షణపూలిక పన్నె వైద్రన
త్రిదశశీకటా యుకసతిసుకరీన్పృగ నాభిరేఖలక్.

ఉ. చిత్తరి పైఁడియుయ్యెసటుఁ బిచ్చినటుంచుదురు కొంద రాంగనల్
గుత్తని కొంప తావుంపరు కోవెలజియ్యల కియ్యెదారక్
హాస్తునసంపుఁ గొంద జుప్పసందురు పేటతలారి మేలునాఁ
డిత్తలితాకుఁబోడి కని యొంతురు కొందరు ఆనిర్గమనోత్సులక్.

ఉ. అంతట సేవశీప వణవాదులు ప్రమోదముగ తేని జానకీ
కాంతుఁడు వారకాంత లిపుకప్రపుటారతు లంది శివిక
ద్వాంతముఁ జేరినం జెలియ లన్నియుఁ జేటియు మాల జీత గాల
క్రింతట నంలట న్నయిుడి యిచ్చినవేమక కాంద్రుడు వెన్నెలక్.

సీ. కుచకుంభముల నెట్టుకొను పట్టుసుకట్టు కానెగా సనిపట్టి గట్టుకట్టి
పరిపెణలోరాయు బియదుఁ జెండేరంబు గమకపు సొలపొసాంచాలు
చెక్కులచెమటఁ జెర్చినమృగీమద రేఖ కుంకుమపంకంబు గొనబుపూఁత.
మెరయువెన్నదుటి చందురువంక నామంబు ముందఱయురుప్పగా నొజయు జవిణి
వెలయఁగంకణకరమింత పిడికొనుచు, స్మరసముసిన్నిభ ప్రసంజరస సంగ
ముపగమనంబునం పసయుందిరసున, సుందరంబుగఁ జనుచెంచెఁ గుంపరదన.

శా. ఆలానన్యావల్చకలంసను నికాయంబుల్ప్రవేశ చున

ప్రేళ్ల వ్యాప్తశోకరాగ చిత్తజభుజావేల్లత్ప్రసూనస్రస్త్రికా
జ్వాలజ్వాలిత కాక బోకశిరశిఖ్యుంపమంచాక్షుండై
నాళీకాక్షుడిలాసక్రియలు నానాప్రయాసములై ప్పుడున్.

మ. కనుఁగొన్నన్నయ్యలు వండు వంటసుబిలింపఁ గైకొకయాపేటక
తినవిమాశ ప్రపంచ వింటసరకే తెంచెంగదా యన్నవి
నునకపంతేగ్పక దర్పకప్రసూరసంద్రోహాహారిస్వాంతుఁడై
తనయిహాంతము చేరదైత్యసుతుఁ డంతశ్చింతఁగంపల్గొనన్.

శా. ఓ యన్యాయుల్సరిసాటివారు నటన న్హావాంబుజాళువాచిల్వరా
మా యన్యాయుల్లల తీఁగెబోంట్లఁ గవనా మర్ది క్షమన్లక్ష్మమా
వెయ్యాలు ల్లసకీన చేటినులెక్కి స్వాప్పించి పంచెపు కా
త్క యన్యాయుల్లకిమాన్సకొందు నకటా సంతాప మింతేటికిన్.

శా. వైశ్యుల్లస్విస నవ్వని కటకవిద్వత్తో కటిచేటీభటా
వశ్యాపుల్లండని పల్కి నం బలుకనీ వాణిజ్యపూజ్యల్ ధనే
స్త్రేశ్యల్కంగపప్రోత్సహాత్తపని మండే త్రోఁచినంత్రోవనీ
వేశ్యాకర్ణుకపోల చుంబనకళా వృత్తిం బ్రవర్తించెదన్.

మ. అని యా రేయి వరీయుఁ డర్యమణి శబ్యంగూర్కునోలేదో వే
విన వేశ్యాగురు విప్రునిం బిలిచి వేవేలిచ్చి యికార్యము
త్త్రిన సంకేతవ కొంతునాసి భవసంతే నాసినిం గూర్చ్చుదా
యన నాఁ డాయన వేగనట్టుకగి యుపాజీవకుం దెల్పఁగన్.

చ. విడిచినచీరయు న్మడచు వేనలి పుప్పులు తల్లి దాల్చు ప్ర
త్తడి చెయుంబులుం దనదు తేము న్మనికొమ్మ మెఱుంగుఁ గవన్నలుం
దొడిగినచ్చి దానికిని తోడనె బుద్ధులు చెప్పి చెప్పి తా
విడె మొకటిచ్చి యుప్పగెక వేషనుపం జనియెన్ రయంబునన్.

చ. చనినట చేరికా చయము చక్కనిముచ్చటలాడు వెచ్చగా
డనుగని పేనుజూచు జగడంబులు దీరపనిల్చుఁగాని పో
యినపని గొబ్బునం గనమి నెక్కడి యేలిక సాని కష్టతా
డన మొదరించునో యనదుటంబు స్వభావము మాన్యశక్యమే.

శా. నక్తంజాగరణారుణాక్షితను నానారజ్ఞఘూర్ణాతాదిశం
త్యక్తక్రీడ పునః ప్రనష్టటన యుద్ధమిల్ల స్వస్వామినీ

భుక్తోన్ముక్తసుమాంబరాభరణతాంబూలార్ద్రజిహ్వాంచలా
సక్తాలోకనమేకకానకరవేశ్యాదాసి యేతెంచుచున్.

సీ. ఎదురైన సతిసిల్పి యీపండిగురివింపయొంటిపే రెంతకుఁ గొంటివానాయుఁ
గొప్పఁ బంటఁ బోటుకువఁ గొటికి యెవ్వతె సని నెంటిపల్లెపాటిచెయొప్పసనుదు
నాకతెముంగిటఁ గాంచి యుముకప్పట్టదె తట్టునీగోముయం బెండపాగెననుచు
నీళ్లపోయు నెలంతనిలుమని దినమెన్ని పంటులు పట్టునీయింటికనుచు
వచ్చె వెలబోటిచేటి యవ్వైశ్యనాటి, తెలుపుగలశాటి ముక్కుఁ బట్టిఁ గనవోన
యెంతవెట్టియు దొరతనంబెఱుఁగదయ్యొ, నెందుజాతిగుణంబు మానదు గలదె.

క. గడవోతుదాసి యపుడం, గడికడకుం డాసి వాసి గడియించుఘనన్
విడఁధిపనందనరాకా, నిడధిపుఁగని వచ్చెసట్టి నిజకథఁ దెలుపన్.

క. మిన్నంటి దానిసుద్దికి, మొన్నంటికళావిలాసములు చేకొనుచున్
సన్నుతగాత్రి మొగంపుఁ బ్రబ, సన్నత కేదయిచ్చి వేగపారసు మానెన్.

సీ. పసిమిగ్రమ్మెడు నిమ్మపండ్లమ్మఁ దెచ్చిన నంటక సతిగుబ్బ లంటఁ దలఁచుఁ
జొక్కెంపుఁ దెలిజీనిచక్కెరల్ దేవెలకంపక చెలిమోవియందుఁ గోరుఁ
గనకంపుదనకింత దనకమ్మఁ దెచ్చిన నొరయక తరుణిమే నొరయఁ దివురు
నొప్పసీలముఁ బ్రియంబొప్ప నీకిడెదన్న నొడియ కింతికచంబు నొడియఁగడఁగుఁ
దేనె యని నానె నానెకుఁ దేనె నానె, తేనెలకు నేయి నేయంచు దిగ్వ్యవమురు
కాని గొనివచ్చి నించుకవిల్కనికాని, కోలసడఁగన్న తొడగన్న కొడుకుమిన్న.

సీ. కవితెనిల్చినయప్పు జవిలిప్రాయఁగఁబోయి బుజపైచె వేమాళ్ళపూటలెక్క
నొక్కనికొకకొన్ని రొక్కరూక లొసంగి కాసులలెక్కలొ వ్రాసికొనియె
నక్కలలోఁ దక్కువకు వైచినబరీదు లొకనికి సరకుతో నొడిని నైచెఁ
బైకమిచ్చిన నొంటిపడి కంగడికి నిడ్డ కలపెసల్గం పెడుఁ గొలిచివిడిచె
మాటయరవిన్క నొరునిపై నాగుఁ జూడక
బయలుపయికంబునకుఁ జాచుఁ బౌణిలంజె
తగవునకుఁ గొంతపిసవెట్టినగవు గనియె
వేశ్యసుద్దికిఁ జెవియిచ్చి వైశ్యసుతుఁడు.

గీ. సెట్టితోఁ రేలు విటుల నన్నాట్టిలంజ, సుద్దు లొకకొన్ని లేనివి బద్దుకొనుచు
ననఁటిపండ్లొల్చి చక్కెరనద్దుకొనుచు, దాసిపసివెట్టి తొళ్ళసూత్రంబుచిక్క.

గీ. నుట్టిడక సెట్టితోఁ జెవి కొఱికి కొఱికి, సరవిగాఁ దనకేలికసానివారి

మర్త్యకర్మంబు లెల్లను మట్టుమీఱి, చిరకాసించినయడి గెంబొనోరఁ గెడుచు.

క. నుడిగి రహస్యోక్తులు దా, నుడిగి ప్రసంగములనిబద్ధ యునమణిమంజూ
ష్యుండము రాణ్మత్రిగుణా వైఖరి, విదగ్ధప శేఖరునితోఁ బ్రహేళికఁ బలికెన్

ఉ. మానిని ముత్తియంబు వెలముద్దియలుం బలెఁగాదు పల్లవ
ప్లేసిన భాగ్య పుత్త్రుణి చిత్తరుబొమ్మ రతిప్రవీణ వీ
జ్ఞాసరనాగ్రగణ్య మృగనాభిమృగంబు ధనంబు రాశిగాఁ
బోసిన ప్రోసమా నుతియు భూభువనంబున బుట్టఁబోదురా.

చ. ఎఱుఁగవు గాక యీకలికి యెంతయొయారి దిగంతరంబులన్
మెఱవడి గన్న కన్నె దొరమెచ్చు మిటారికటారిగాఁడు మే
లరువడి మేరమానసి యయో కడునుబ్బరికత్తె మిక్కిలిన్
గుఱిమిఱి వాగ్విలాసమునకు న్మనసుం గొనియాడ శక్యమే.

క. కనకంబునకు న్మందు, న్వెనుకయుఁగనఁ గేల యెూయి నీకంటెనా
ధనమున్నీ పుగడించితో, నినుధనముగడించెనో వణిక్సంశమణీ.

సీ. పసులు కూఁకటితోనఁ గూడినంతనె కుంతలాధ్యుండు సవరంబు లడుపలేదె
చనుబోయి పొటమరించిననాఁడె అవికెజోడల్లపైఠాణిరాజంపలేదె
జఘనభారము కొంత జనియించు నెడఁగాంచికాధినాథుఁడు కాంచి యంపలేదె
మందయానవిలాస మందినతఱి కటకాధీశ్వరుఁడు పెండె మంపలేదె
యంగనసమర్తవెట్టిననపుడె నన్నుఁ, గుస్తరించని విటులేరి నేస్తమునకుఁ
బూర్ణచంద్రాస్యయౌవనాభ్యుదయమునకు, నెదురుచూడనిదొరబిడ్డఁడెందుఁగలఁడె

ఉ. అంగకళింగరాజులు గృహాంగణమందగన కాచినారల
న్నంగియికోదు వారిదు ధనం బది యక్కరొ చక్కఁజూడుమ
న్నంగడకంటఁ జూడదు కనత్కనకాంగి తనంతఁదానె నీ
యంగడిదాఁకఁ బొమ్మనుచు నంపెఁగదా యిదినీకుఁ జాలదా.

క. దానిశరీరము నీదసు, హానిశతాంశంబు లేదటంచున్ ద్రవ్యా
ప్తానిశమదయై బానిస, యీనిశికే తెమ్మటంచు నింటికిఁ జనియెన్.

ఉ. మున్ను విటుల్ కచాకచి సమున్నతి దెచ్చిన కుంతలాళి బా
రన్ని రసించునంచు బలురాయిడిఁ బ్రాలిన చన్నులద్రిఁబోఁ
దన్ని నవంపు నుబ్బులకుఁ దాళిన యేండ్లవి పెక్కులుండఁగా
మొన్న సమర్తవెట్టెనని ముద్దియ డబ్బిన నుబ్బెనయ్యెడన్.

క. అప్పు డతఁడు పణ్యాచపలా, విపులాక్షీమణికిఁ బిలచి విపణిపాలఁతిపొం
దెప్పు డను తఱి నపరనగం, బు పయింబడి పొరలి ప్రొద్దు పోటుకునఁ గ్రుంకెన్.

సీ. నీకుఁ గాఁగాఁ జేడె చేకూడెనది గాక కొంచెగానికి నవకూడు దెట్లు
నేను జుమీ దాని కెచ్చరించినవాఁడ నామాట జవదాఁట దా మృగాక్షి
మఱివారి మేనమామకు నాకు నోయి ప్రాణస్నేహ మెప్పు డింతనాఁట నుండి
వయసువాఁడా రూపసంపఁదా యంచును నచ్చెల్ల యడిగె నన్ను గ్రుచ్చి గ్రుచ్చి
కుచ్చితం బింత యెఱుఁగ దమ్మ చెప్ప కంటిఁ
కంటి విఖ్యాతి నాతిఁ గైకొంటి వనుచు
నచటి జూఁటలు నసగొంటు లతని వేఁడి
వేఁడి మీఁదనె దోఁచిరి వెఱ్ఱి రేఁచి.

క. తల్లల నావలనానం | పుల్లదృగంభోజభల్ల భుగ్నాత్మకుఁడై
యల్లతఁడు హల్లకాహితు | డల్లంతటు నుండగానె యంగడిమూసెన్

సీ. సఖునిచేఁ బడిఁగన్న సికమల్లికలు జుట్టి క్రొత్తసందురుకావిగడ్డఁ గట్టి
మునుపంటివలెఁ గాదు నునుపంటనిడుమన్నఁ బొందికఁ గస్తూరిబొట్టు వెట్టి
నీమోమునకుఁ గావు నిడుపయొంట్లవిబాగు గద యన్నఁ గదువపౌకట్లు దాల్చి
యాఁకోకకుచ కట్టు నీకొకవగ లన్న వలిప సేలువు వల్లెవాటు వైచి
చెలినడుగు నీటు మెడనిక్కు చిదుగుపాట, చదురుపదరులు జముడాళిసాము పహిర
హింప వైశ్యాత్మజుఁడు వేశ్యయింటికడకు, వెడలెబాపనచెలికాండ్రు వెంటనంట.

క. ఒకనికిదుప్పటి యొకనికి, సికవస్త్రము వేఱొకనికి సికతాయెతు లిం
టికివచ్చి యిత్తుననియెన్, శకునము బాగాయె నన్న సంభ్రమపరుఁడై

సీ. బకదారు లోకదారి శుకశారులనయు మానికెదారిచెల్లెండ్రి నిలయమమరు
ముంగిట నిఱు తిన్నె మూయని మద్దెల కుట్లదండెయుఁ గుడికూటిగూఁడ
కోవెలటెక్కెంపుగుడ్డ వాసెన కాఁగు కుంటెనకొండిగాఁ డింటిబంటు
బొజుగిడ్డకావలిబుడుత గొడుంగులఁ గబ్బిగుండఁడు రసమబ్బు వెజ్జు
ముందుబొడ్డాసఁ బాఁతిన మునుఁగు జూటు, చిగురుచల్లనిబలుపూఁత చెందిరంపు
వాస్తుబొలికట్టు గేస్తురాలుస్మరించు, నూరబవినీఁడుగలగృహం బొరసి విటుఁడు.

సీ. వారకాంతామాత వయసునాఁడెక్కిన ప్రాఁతపల్లకి కొమ్ము పరులు చూడఁ
గట్టిపెట్టిన మిద్దె గడచిపోఁబనివెట్టు చుట్టుకొలారింత చూచునటుల
విటుల విరాళించినటు లచ్చెరువు చెంతఁ బటులాంగలికపాళిఘటనగన్న

పటువైన యుబ్బుఁ జప్పర ముప్పరం బైన పడకింటి మంచపుఁజెలికత్తెన్నె
యన్నెలతివాసిపై దిండ్లు వెన్నముద్దు, గ్రాసపు బాపఁడు చదివించు విప్రుఁడనఁజ
భరతమయుగారు విడెమిచ్చుపడఁతి గొలువ, నచ్చెలువ యెక్కి కొలువున్న యతఁడికెన్.

గీ. సురటులు లోకరెండు గోవకస్తురి జవాది, గాజుగిన్నియ చందురుకావి ఆకి
కొప్పుసవరంబు పోఁక లాకులు దుకూల, ములుపగాఁ బట్టి సెట్టి కూర్చున్న శకిని.

ఉ. కప్పు మెఱుంగు కొప్పునగ కాయలు కాయల కొప్పు దండముం
జొప్పడు దండమట్లు రహించు గాపిన మేరువు మేపువుం బలెం
దప్పని మెట్లు మెట్ల కొకదారిగ నేర్పడు శిల్పితంత్రిలుం
జెప్పఁగరాని వీణె యొడనచేతికిఁ దమ్ముఁడు తెచ్చి యిచ్చినన్.

ఉ. కోమటి చూడఁగాంత యొకకొంత పదం బొకకొంత పల్లవిం
జేమెరవట్లు చూపి గుడుచెంతకు వీణియఁ జేర్చి దీనిపా
టేమహిపాలకుం డెఱుఁగు నేయని వైశ్యునికాన్క గన్గొన
న్వేమఱుఁ గాంచి యమ్మఁబిలువే యని చేటిని బిల్చె నంతటన్.

గీ. నలుసినలుసిన చికిచికినెఱులు బొమలు, పాదములు పెద్దపుట్టుంబు పడగజోడు
పూతదేవాదులకదెంబు మూతినిట్టు, తెల్లవెండ్రుక పీడెంపుఁజొల్లు నిగుడ.

సీ. ఒదిగియాత్మవయోవియోగంబుచే నంచనడక సడల్చెనా నడకపూకింపఁ
బుష్పంబు లుడివోనఁ బొలుపువోవాడిన తీవయో యన మేనిచేవఁ ద్రోవ
మున్నె పయోధరంబులు వ్రాలకళ డిందు కమలమో యన మోము గానుపింప
నధికశరత్ప్రాప్తి నవతరించిన శుభ్రమేఘమో యనఁగ ధమ్మిల మొనయ
నొంటిపలు సొంటి తలపట్టు కుంటినడక, కంటికాటుక యొడివక్క కాఱిత్తి
వ్రేలియాకొత్తుఁ జెందియ వ్రేలవెలంది, తల్లిదేతెంచి విటుకాన్క తెల్లఁగాంచి

క. ఎవ్వరు దెచ్చిరొ కస్తురి, దువ్వట మీఁటివి కెలవతులు సవరంబీ
జవ్వాది యన్న నవ్వెల, జవ్వని యూరవ్య శయనసంజ్ఞం జూపెన్

సీ. ఇతఁడా కళానిధి యీకళానిధిపేరు దగు నీతనికె యెంతదాత జాణ
స్నేహింపఁ దగువాఁడు చేపట్టుకుంచంబు ధనరాశివాఁడు పేదలకు దిక్కు
చుట్టాల సురభి రాజులు చేతినిమ్మపండే రాజు వీఁడె బంగారమయ్య
వెయ్యేలు లిచ్చె నీవిని దొడ్డ కొంచెంబు నేరఁడే వేళ జనిమ్మంచినాఁడో
నేఁడు మొదలుగ మఱియొక్క నీటుకానిఁ, బిలుతువు గదా యహో వెట్టి
నీవెఱుంగుదు మనపాలి దేవుఁ డితఁడు, విడకు మని కూఁతు నదలించి విటు

సీ. ఏరియుండుమురె కదా వెలయాండ్రి తీరుగా దీకాపు పగవారు మింతే మేము
చెప్పమానిని యాటం గన్నె కన్నెతికాన నెంతేని రాఘవా లింటికినపు
మేమి కావలసిన నిచ్చె కొమ్మ మేమురమ్మనిన వచ్చిన నొప్పవైతి వేని
వాక్యైన విని పుండుపాటు చేసెద మిదె యంచు వచ్చెదు ముద్దుపంచు నగలు
పెట్టెదం డంచనం బట్టి నిన్ను ముట్టినాన, నీవుపోరానివాండవు నిన్నుగలో
యారిగుడిలోన నినుం జూచె నంటగదాప, రాకు తలుచరయ్యో నీపైపిరాలిం బోరలి.

ఉ. నీమహాలంతు లెల్లం బను చేతికి వచ్చినదాంక నోయి నా
సామి వితీర్ణ కర్ణ యనసాగుదు రంతటిలోన నోయి నీ
గామచూ నానుమెయ్యేదిరయొకా యనంజూతురు కూంతురాపగన్
గామిడికత్తెగాదు మిముం గన్నులం గప్పకొనంగ నేరుచున్.

ఉ. ఎవ్వనిం జూచినం గళల నింద్రుండం జంద్రుని నిన్నుం జూచిన
న్నివ్వనరాశి వేష్టితమహీ నరిహిం జూడగం జుచ్చరించు నా
జవ్వని పిండు రెండవ బిసప్రసవప్రదరుండవే ధృతిం
దవ్వపుంగొండ యిచ్చకము గాదుసుమీ తమతల్లితో డనన్

క. అచ్చెడియ తచ్చనలకు । నిచ్చమహోత్సాహ మంది యిచ్చెలువకు నే
మిచ్చిన ఋణంబు గాదని । బచ్చు రుటంబచ్చుపడంగ భావించి మదిన్.

క. భావించి సఖునిం గన్గొని । రావించి దుకూలములు వరాలుం దెమ్మా
యీవనిత కనుచుం జెలినని । యీవలం దెప్పించి మరియు నిప్పించుట యున్.

ఉ. అప్పుడు లంజెసాని సొగసాని కదుంబయితాణి యొప్పగం
గుప్పన మించ్రుచ్చి కుచకుంభయుగం బరనిక్క నీల్గి బ
ల్గొప్ప కకుప్పం గప్పరుచి గుప్పంగలేచి తటిన్మరీచిక
ల్గుప్పలుగాంగం జూచి గురుకుంజరు పీడ్కొని వేడ్క రక్కొనన్.

ఉ. మజ్జనశాలకై యరిగి మజ్జనమచ్చట నాడివచ్చివే
బుజ్జవమొప్పం దల్లి యిడు పూన్కి భుజించి ధరించి గొజ్జెంగ
ల్గొజ్జంగనీట నీటుగను కుంకుమపంక మలంది కంతుచే
గజ్జెలకోల బాల గణికామణి తారణితాంగదాంఘ్రియై.

ఉ. పంకజపాణిచక్కనిదు పావలుద్రొక్కి శయావశిష్టపుం
గుంకుమ పావడం దుడిచికొం చుడిగంపుంబడంతి దృగ్విలా
సాంకితచుట్టెయిచ్చు తెలనా కథరంబునం గొంచు రత్నతా

టంకధగద్ధగప్రభపటంపుతటిల్లతపిక్కటిల్లఁగన్.

సీ. ముడుఁగుఁదామరక్రింద నడఁగుక్రొంబఱపుతో నకినెలపట్టిమంచపు రుటంబు
డగ్గఱ నేస్తకాండ్రకు నిడ్డజగపీఁట తళుకుబంగరుకాసెఁ దగులుతగులు
వేఱెయొక్కయెడుకై విటమోహమున నూఱు బాగాలువైచు కప్రంపుబరణి
తెల్లజిల్లెడువేఱు పిళ్ళారి దివెగూడు గాజుటద్దము కావుకరవటంబు
పట్టుపుట్టంబు సొగటాలపాళినేఁత, ప్రాఁతచిటిచాఁప మంచి విపంచి మంచి
సుతులు గూడిన దండియసొంపుగన్న, పడుకయిలుసొచ్చె నిష్పడప్పణ్యమహిళ.

కం. అలరుందావియు గంధపు, వలపున్ సాంబ్రాణిధూపవాసన యిలు వా
కిలిసారముంచిన విటమణి, కలకాలం బిచట బ్రిదుకఁగాఁ దగు ననియెన్.

మ. రణనాటీకచరాలుతత్కలరవీరంగ ద్విటంకంబు టెం
కణలబ్ధాంగణవేదికాభవన భక్తత్కర మామోదనా
చణశయ్యాతలపీత శుభ్రపటవాసభ్రాజి పేటీక మ
గ్గణికాకేళినికేతనంబు విటవర్గస్వర్గ మీక్షించుచున్

కం. అగురుగురుధూప కుంకుమ, మృగమదపాటీరపంక మిహికాలవారీ
లగనఘనగంధగణికా, నగణితపర్యంక మర్యనందనుఁ డొందన్.

కం. పాటీరగంధిగణికా, జూటీరత్నంబు వైశ్యజునకుం దనకున్
వీటీదాస్యము సేయు వ, ధూటీమణి సమయమెఱిఁగి తొలఁగినపిదపన్.

సీ. పైపూఁత తమి లీలఁ బైవ్రాల జుమ్మన రనియె వైశ్యరాధేయునికిని మేను
కంకణార్భటుల బాగాలు చేనిడుపూన్కి నగరేశ్వరునియొడ ల్గగురుపొడిచెఁ
దెగఁగాఁ గొఱికి నోట నగ మెసంగినచుట్ట మలయజావల్లభు మైచెమర్చెఁ
బుక్కిటతమ్మలం బొక్కింత చవిచూప నుత్తమజన్మ మేను బ్బెఁ గళల
మోవి చిక్కించుకొని పంటిమొనల నొక్కి, దక్కితి నటన్న కలరవోత్కంఠకంఠ
కవకివధ్వనికిని గణికకు మనంబు, క్రియముగావించె నుద్యోగరాఘవుండు.

చ. సరసపుఁ బల్కులన్ బడకసంగతి కొప్పని గచ్చులన్ బయో
ధరతటు లంటనీని వెడతక్కుల నెయ్యపుటూదికొట్టులన్
సురతపుఁ దృప్తి లేనియరచొక్కుల వాతెఱతేనె గుృక్కిళు
ల్నెరపుటలన్ గిరాటవిటు నిద్దపుఁ జిత్తము మెత్తఁజేయుచున్

చ. అలఘునఖవ్రణంబులఁ గరాంగుళికాధ్వని నర్మమర్మపుం
బలుకుల రంగుముంగురులపట్లు భుజాంతరముష్టి ఘట్టనం

బులఁ బదతాడనంబులఁ గపోలచపేట విలాసచేష్టఁ జ
క్కిలిగిలిగింతకాటుల మృగీదృశ లోనగఁజేసె వైశ్యజున్
ఉ. చక్కెరమోవి యిచ్చి బిగిచన్గవ కౌఁగిలి యిచ్చెఁ జెక్కు కాఁ
టొక్కటి యిచ్చె గోరు కొన నూరులు చించఁగనిచ్చెఁ గాని యా
దిక్కునఁ జాచుకేలు సొరిదిం బిరుతివ్వక తట్టివైచె నాఁ
డక్కటి నాత్మురా లతని ప్రాణము చూడక మాటిమాటికిన్.
గీ. రవలిదండలు సడలించి అవికె దిగిచి, కాంచియెడలించి నెటికచెంగావి చుట్టి
పోఁకముడి యొంటికట్టుతోఁ బువ్వుబోఁడి, పడక కొప్పినచందంబు పతిఁగరంచె.
చ. పడకకు నీవజాణ వని పైఁబడి హాయని మోము మోముపై
నిడి వలచెక్కుటద్దము కయిన్వడి వెట్టి యురంబు తట్టి యి
మ్మశిగద యక్కతోడు మదిమక్కువ నీపయి యక్కరైన య
ప్పుడు వెల కమ్మకొమ్మ పొరపొచ్చెగాదు విధూ మనోభవా.
చ. నిలువునఁ గరంగఁ గళ నేర్పున నంటితి నీవు చాలదా
తెలియను నిన్న మున్న నొకతీరుగఁ జూచితి నీదుకౌఁగిట
న్వలవని యాటదింగలుగునా యని పైకొని నిల్చినిల్చి య
చ్చెలిపయివ్రాలి మోవి కఱచెం గరఁచెం గరచేష్ట నీరుగన్.
క. పికవాణీగళవిగళ, త్కకపికశుకకులనినాద కవకివరవయు
గ్వికవిక కిలకిలహాసన, ప్రకటవ్యసనముల కతఁడు పరవశుఁ డయ్యెన్.
ఉ. చక్కనివాఁడ వీవెకద జాణవు నేర్పరి వంచు నక్కుపై
మక్కువ వ్రాలి తత్కరము మైసవరించి సిగందివంచి య
చ్చెక్కిలి మిక్కిలిం గఱచి చేతికొలంది నురంబుగ్రిద్ది తా
నక్కడ ముద్దువెట్టుకొని యాసతి దాసునిఁజేసె నవ్విటున్.
క. ఇదియేపరమానందం, బిదియెపరబ్రహ్మ మనుచు నెంచంజంచ
న్మదనాగగామినీకృత, రదనచ్ఛదనచ్ఛిదా చ్ఛరాగచ్ఛలుఁడై.
ఉ. రాలినవాఁడుఁబువ్వులు ధరంబడువక్కలు నాకుఁజీరిక
ల్నెలను జిందు గందవొడి నిండిన తమ్మకరల్ కదంబముల్
వ్రాలిచివైచు కాగితము వత్తి రవుల్గొని మ్రగ్గుదివ్వెయున్
హేలఘుటిల్లు నప్పుడుకయిల్వెడలెన్ విటుమాళి వేకువన్.
క. నానాఁటికి గణికామణి, పైనాటినకూర్మి పేర్మి భర్మపటంబుల్

దీనారంబులుఁ జేర్చిన, దీనారంభముల నతఁడు తిరుగందొడఁగెన్.

గీ. ప్రత్యహము నూనె సీకాయ పంచదార, కొత్తపోఁకలు మిరియ మింగువ గుడంబు
ముత్తెసరులు పెసలెట్టి గుత్తలంజె, కత్తిపుత్తెంచి యంగడి రిత్తచేసె.

ఉ. అల్లుఁ డటంచుఁ దల్లి తమయాతఁ డటంచును గూఁతురన్నిటం
బల్లిదుఁ డేలికొననుచుఁ బానిసె వావిని బావయంచు న
చ్చెల్లెలు నచ్చినట్లుపయిఁ జేతులు వైచుచు ముద్దువెట్టి పైఁ
బ్రెళ్ళుచు నల్లిబిల్లివగఁ దీసిరి వాసివరాలు రాశిగన్.

సీ. రత్నంబులిచ్చి వారవధూటి దయఁదెచ్చి పుష్యరాగోదయస్ఫూర్తిఁ బడసెఁ
గలసొమ్ము చేర్చి మేల్గణికామణికిఁ గూర్చి కూర్చినభరణిపైఁ గూర్మి విడిచెఁ
దనమంచిలంజెపై మనసువెంచి పునర్వసూదార సంగ్రహామోదమడఁచె
గాదెకోల్చెత్తి వేశ్యాదరం బత్తి విశాఖలసత్ప్రేమ చాలునవియె
రోహిణీభర్త రత్నాకరుని యనుంగుఁ, బట్టిమున్నే కళానిధి పలుకులేల
చిత్తమిడెనేని యేమేమి సేయలేదు, కంతుహరునైనఁ బెల్లాటకత్తెతగులు.

క. అడుగనివానిదె పాపము, పొడఁగని పద్యంబుఁ జదివి పొగడఁగనిడు తా
నడుగని యీవులు వలరా, నడగనినుడుగులమిటారి నను పెట్టి ద్రొక్కో.

ఉ. వైశ్యకుమార మారపరవైశ్యధరాధరవజ్రధార దు
ర్వైశ్వహృదంతశల్య శఠవైశ్యభయంకర లోభవద్భవ
ద్వైశ్వభుజంగ యంచుఁ గయివారము సేయుచు దుస్సి రర్థము
ల్వేశ్యలు నట్టువ ల్మణితవేత్తలు మట్టులు జాతికర్తలున్.

క. ఉద్యోగరాఘవుం డని, పద్యంబులు నూకఁ గేరి పంచలఁ జదువన్
విద్యాధికులకు వల్లము, చోద్యంబుగ విడిచి లంజ చూడఁగ నిచ్చున్.

సీ. అప్పువెట్టినచోటి కడుగఁబోవఁడు గాని పణ్యాంగనలతప్పు పైఁడికరుగు
నొకరికిచ్చినవెచ్చ మొకటివ్రాయఁడుగాని మకరి వేశ్యాగల్లముకురివ్రాయు
సంజబేరములాడి సంచిగట్టఁడుగాని గణికాలలామకుఁ గాసెగట్టుఁ
దాసువర్ణముఁ దూఁచఁ ద్రాసువట్టఁడుగాని వారకాంతను సొమ్ము వహికిఁ బట్టు
నింతచిల్లరతండ్రి కండీఁడుగాని, యల్లవెలచేడియకు విడెమంది యిచ్చుఁ
జేటికా సఖికోటికాచ్ఛిన్నకటుఁడు, శాటికాహృప్తనటుఁడు కిరాటవిటుఁడు.

సీ. ప్రతిదినంబును జెంపపై రేఖ దిద్దించి ప్రొద్దోకవగ వన్నెబొట్టువెట్టుఁ
దనచేకొనని యా చకునకుఁ బొమ్మనిపల్కు నెలకట్టడలు సేయు నేస్తకాండ్ర

కొరువేడు నర్థార్థి కోయి రమ్మని యిచ్చు నొల్లనిచో బలిమి నిల్లుసేర్చు
సేరు కుంకుమ నూతి చెలికాండ్రపైఁ జల్లు గోణముతోఁబోవుఁ గొకలిచ్చి
కలఁడె నీవంటి బలువెచ్చకాఁ డటన్న, నధికు లీరెత్తెఁగినఁజాలు ననుచు బిగియు
దర్పణాలోకనీయకందర్పకేళి, ఫలితనఖపాళి పల్లవపాశమాళి.

ఉ. గాయకుఁ డొక్క గాయకశిఖామణి నాయెడఁ దద్దురు న్నిప
ణ్యాయతవృత్తి వతిణాలు ప్రియవ్రతసూనునిఁ గాంచి వైశ్యరా
ఢేను సుధీజనావలివిధేయ భవత్సుతుఁ డిచ్చినట్టి కా
శేయముఁ గంటె దానగుణశేఖరుఁ డంచుఁ బదంబువాడినన్.

ఉ. ఉల్లము జల్లనం గలఁగి యొక్కఁడు దక్కఁడకోల వైచి వీ
డొల్లఁడొ కాని విద్యలనియుంటిఁ గదా యని కొంత చింతతో
వల్లము పాఱవైచుకొను వైశ్యునిజాడ నిజంబుగాననం
జిల్లర బేరము ల్విడిచి చేరికుమారునిఁ దండ్రి యి ట్లనున్.

క. ఓరీతిరిగెడువేశ్యా, నారీతిలంకంబు తగులునంబడి యెటులం
జేరొక్కమిచ్చిచెక్కిటి, గోరొక్కటిఁ గొంటి కొంటిగొంటు తెఱంగుల్.

క. కేవలనైపుణి విపణిన, యోవలసిన బేరసార మొందక యెందున్
నీవలె నీవలఁ దిరిగిరె, కోవెలవెలయాండ్రనంటికోమటిబిడ్డల్.

ఉ. ఎక్కువ దెచ్చి తక్కువకు నింటికడ న్వర కమ్మఁ జూచుటో
వక్కలు నాకు లమ్మి బుధవారపు సంతకు జట్టిగట్టుటో
లెక్కలసంపుటంబుఁ బ్రబలించుటొ కోమటివారి పిన్నవాఁ
డెక్కడ లంజబేర మది యెక్కడ నెక్కడి కెక్క డక్కటా!

గీ. ఒక్కనాఁడైన ననువైన వక్క దినక, చిక్కచల్లయుఁ బెరుగుపాల్గుక్కఁ డెఱుఁగ
కెక్కుడుగఁ గూడఁబెట్టిన రొక్కమకట, యక్కడికిఁ జేర్పనీకుఁ జేయెక్క డాడె.

ఉ. చూడమె దాని యిల్లు రవిచూచినసూడియఁ గేరితూర్పున
న్వాడకుఁ బశ్చిమంపుఁ దలవాకిలి గచ్చుటరంగుగోడకున్
వేడుకకాండ్రయోటములు వింతలువ్రాసిన వీడు గాదెయా
కోడె మిటారి నాగడనకున్మతిపాత్రమె నేఁడు పుత్రకా.

శా. ఈచాకట్లపయిం బడైదులు వరా లిమ్మి మొద ల్వడ్డియు
న్వేచెల్లించెద మెప్పు నీవడిగిన న్సెట్టీయన న్గల్గినన్
మాచేనుండునె మెండుగా సరకుఁదేమా యందుఁ గా వారి మో

మేచందంబునఁ జూతు నాగడన నీయావు ల్బయ ల్చెసెఁగా.

ఉ. సంచులు మోసి బేరముల సంచులు నించిన కాంచనంబులుం
గుంచెడు మాటల న్విటులఁ గుంచెడు చంచలలోచనాళికిఁ
గొంచక పంచిపెట్టితిపి కుంచెడు కుంచము కూడఁబెట్టిన
న్మంచము మాయసేసె ననుమాట ప్రపంచము గాంచె నెంచగన్.

సీ. వెచ్చంబు చేసినఁబుచ్చినగొంటుపోఁ కిచ్చిననొకజాడపచ్చనాకు
కొమ్మన్న నలసందగుగ్గిళ్ళు కొణిదెఁడు పెట్టెడుచో నుప్పు పిడికెఁ డంత
యిందమనిన నాలుగే న్మిరియపుగింజ లిడుదేని తలకింత యిప్పపిండి
దయచేసినను గూరదంటు వేఁడినవిరెండొసఁగిన ద్రాక నల్లపసువుఁగొమ్ము
పాలుమాలిన యేనొక్కపఱకగాక, కుదువయిచ్చిన సొమ్మేమి కొకలేమి
తల్లిమెడనున్న నాసేమి దండలేమి, కొడుకమనజాతిలోలేనిగుణముగలదె.

ఉ. మక్కువ నొక్కవేళల సుమాళము వచ్చిన పంచె కొంగునం
దక్కరి పాఁతకాపులొక తారముగట్టి రమింపఁ బోయి మే
మక్కడ రొతు బంటునికి నందముగైకొని సానికూఁతురా
చక్కెర లెక్కరాదనుచుఁ జక్కఁగ వత్తుము రొక్కమిత్తుమే.

క. తారము గాకుండిన నవ, తారము తారము పసిండి తగువెలనవలా
బేరము మఱివైశ్యస్త్రం, బేరమునకె తగుదుగా కుబేరముఖులకున్.

ల. నెటికెలు దిన్నిచే విసికి నిక్కి యొకించుక యావలించి నం
జిటికలువేసి మైయొరగుచేసి భుజంగులవాతెఱల్నదా
ఘుటికెలు చేసి దబ్బరలు గూసి సదా సికరాసి మాడలే
పుటికలఁ బోసి వాసిగను పొత్తులతొత్తుల కేడ సత్తెముల్.

క. పండుగలని గుడిలోపలి, దండుగలనికొండలయ్య దాసళ్ళంచున్
మిండలమిత్తి మిటారులు, తెండోయని దోచకున్న దినములు గలవే.

ఉ. కంజభవాదులు న్మనసు గానరుగా నరులారతిక్రియన్
రంజిల జేయువార లపరంజి యొసంగెడువారు కన్గొనన్
గెంజిగురాకుఁ జూపిన భగేలున లీలని గుండెవారయో
లంజెలపొందు లింతలఁతులాహ్వాదయాంతమునం దలంతురా.

క. అచ్చిక బుచ్చిక లప్పటి, మచ్చిక వెచ్చకుఁడు గామి మచ్చరములపై
యచ్చక యిచ్చిన విటుఁగను, విచ్చి కనుట సొమ్ము సుమ్ము వెలవెలఁదులకు!

సీ. పడపుఁ బూఁబోఁడికి బత్తి యెదురుచుక్క పణ్యాబ్జపాణికి బాస దవ్వు
వెలవెలందికివిటవీథిపై దయసున్న వారవామాక్షికి వావి తవలి
పెల్లాటకత్తియ కెల్ల నంటు హుళక్కి గణికామతల్లికిఁ గాని వావి
లంజకు మర్యాదలాగు దుత్తారంబు వేశ్యకు సత్యంబు వీఁక దుద్దు
నాగవాసంబునకు వర్తనంబు టక్కు, సూళియకుఁ బ్రేమబిడ్డ బోగాలపాలఁతి
కిని గృతజ్ఞత యట్టిట్టుఁగనుక వెనక, వెనకవలదురూపాజీవవిశ్వాసనము.

శా. వియ్యాలందిన విందు నిందనముఁ గావించంగ నంగళ్ళనుం
గయ్యాలయ్యెను నిన్న మాపు గలఁతం గైకొంటి మేల్గాదె మా
యయ్యా! లంపట పెట్టనేల మముఁ జింతాపారసంతాపమై
యుయ్యాలయ్యె మదీయచిత్త మకటా యారవ్యవంశాగ్రిణీ.

క. ఈపాపఁడు నీకొమరుం, డాపణపణనిపుణుఁడా ధనార్జనమందు
న్నీపాటి త్రాణవాఁడా, యేపాటి యటన్న వారియెడ నేమందుర్.

క. అనిపలుకు తండ్రివచనము, చెనఁటితనూభవున కింత చెవిఁజొరదాయెన్
మన సాఘనసాంద్రికచా, వినయోక్తుల చేనుమేయ విడుచుటవలనన్.

సీ. తళుకురుమాలులోఁ దాయతుల్ గానరాఁ జెంప దుంపెసలారు సిగపుటంబు
చిటిగొరిజెలు దాటి జీరాడు ములగపూవన్నియ కండువా వల్లెవాటు
నుదిటి వెన్నడుచక్కి నుదిటించి విరిమించ దిద్దిన నెలవంకతీరుబొట్టు
మునివ్రేళ్ళఁ దగిలించుకొని చురుక్కనఁద్రొక్కు సకళాతుముచ్చెల జరుగు టెక్కు.
చెక్కుటద్దంబునకు నొక్కు నుక్కుగోరు, బెదవిపయి కెక్కు పలునొక్కు పెక్కురేఁగ
గచ్చిచల మెచ్చ యమ్మచ్చెకంటి మెచ్చ, వాడబచ్చిగఁ దిరుగాడు కోడెబచ్చు.

సీ. కంతపీఠికఁ బేరుగావైచి మెలిగొన్న తెల్లని యొంటి జందెంపుఁ బోఁచ
నేవళ మందంపు నెటిపూత గందంపు దాఁపలివలెవాటు పసిలుసేలు
పటికంపుఁ బిడివంకిపైఁ గట్టు మొలకట్టు బిల్లతోఁగనుపట్టు చల్లడంబు
వాడ ప్రోడలు మెచ్చ వన్నెపచ్చడమిచ్చి తాఁగొన్న గిలుకుటద్దంపుజోడు
వీటవిటకోటి యడగని వీడెమిచ్చు, బుడుత మిడుత యొసంగు చే పూన్కిపికిలి
చికిలిపలుకుంచనపుఁ దల్కు వెకలిసకుల, గూడితిరుగాడుఁ దొడగన్న కోడెకాఁడు.

ఉ. తేజనభాజనంబుఁగొని తిన్నని యాకిడి యన్నమాజ్యమున్
భోజనయోగ్యశాకచయమున్ నయమూనిన సూపముం గరాం
భోజనవీనతక్రదధి ముఖ్యములొప్పఁ బురోహితుండు దేఁ

భూజన మెంచు నంచపుడు భుక్తిఁ గొనుం గణికాకుటీతటిన్

క. తిట్టని చుట్టము దోఁచని, బట్టుం బచ్చనిభుజంగి బచ్చిరువారం,
బిట్టారఁజనని యొంటరి, సెట్టియెడంగసము సెట్టియింపెట్టిదియో.

గీ. తల్లిదండ్రులు నిల్లండ్రు నెల్లకడమ, కాసువీసంబు చోటుల మోసపోవ
నేఁడు రేపను వగలేని నీటుకాని, పనివిడనాడ కుండిన వేగదనుచు.

సీ. చేరొక్క మెత్తు కుబేరునంతటివానిఁ గాపుఁజేసి గడించు కసిరువాటు
కలనైన నన్యకాంతకుఁగాని కాపును గనువేసి విటునిఁజేసిఁ గయాళి
యేఁచి వల్లము దోఁచి గోఁచి చేతికినిచ్చి చిలుతసన్యాసిఁ జేసిన పిసాళి
యవలోకములఁదేల్చి యలద్వితీయ వసిష్ఠు శిష్టుని భ్రష్టు చేసిన బజారి
బిగిసి కూర్చున్న కోమటి బిడ్డఁజూచి, బొమలుముడివెట్టి వలదన్న ప్రతిఁదిట్టి
తారసిలిరోసపుఁగడంకఁ దలవడంక, ననియె నప్పుడు పణ్యవృద్ధాగ్రగణ్య.

గీ. పున్నమ యమాస యనుగడులెన్ని చెల్లె, మొన్నటికి మొన్నటంటివి నిన్నఁటికిని
నిన్ననాయెను నీయీవియెన్నఁడింక, తవళిదుత్తార నిన్ను వీడకతరంబె.

గీ. జోకఁబదియైదు లీకున్నఁ గోక యొకటి, కాకయుండిన నొకమేక లేకపోయె
రూకరుక్కైన నీవలెఁగాక వట్టి, రాకలక్షఁ బిల్చునా గణికాకులంబు.

క. సిగ్గుగల సెట్టియనుచుం, దగ్గఱనిడుకొన్న కూఁతుఁ దడవకయుప్పుం
గుగ్గిళ్ళముక్క కొనెడి ని, న్నెగ్గాడిన కొదువ మాది యేమనవచ్చున్.

క. ఏమీ మాసామున్కల కొరుఁ, డేమనునో పచ్చపైక మిచ్చుటకలదా
కాముని పున్నమ నుండియు, గోమటియుం జూచిచూచి కొమ్మనగలఁడా.

క. పెస లరపడేఁడుం బడిమెడు, పసుపున్ నేబెత్తు కొంతి పడి వసచిదరల్
గసగసలు సెనగపప్పొక, యిసు మంతయుఁగాక పైకమిచ్చుట కలదే.

క. దివ్వెలపండుగకేమో, దువ్వట మిచ్చితివి దాఁచదోసము కలదా
తవ్వెడు బియ్యము వల దొక, రుప్పైన నొసఁగనిచోటు రూపం గలవా.

క. బంగారు వంటి బిడ్డమ, ముంగైకొన దీవు వలల ముంచుటచే మీ
యంగడికి వచ్చు జోగులు, జంగాలేమందు లోనఁగి చనిరో నీకున్

క. అంగడిఁ బెట్టెదు మూల న, డంగిన వేశ్యలను వైశ్యుఁడవు గనకో యీ
దొంగవగ నోరు వెక్కస, పుం గోమటి వొక్కమీక బోసేయఁడుగా.

ఉ. అన్నకుఁ దండ్రికంబికకు నక్కకుఁ దెచ్చిన వక్కలాకులుం
దిన్నఁగ వెచ్చపెట్టి గృహదీప మొకించుక యాలిఁజూచుచున్

సున్నము పాఱవైచి వడిఁ జూపినచో జగడించు కూటముల్
కన్నకరాబి నీకుఁ దగుఁ గాక కటా జగలంజ కేటికిన్
సీ. సోదనయొకపడి చూపి యప్పుడ మార్చి వేఱొక్కపడిగొల్చు వెరవు గనుటొ
పరకపాతికగాఁగఁ బడిగొల్చి యాపడి పాతిక పరకగాఁ బొరిఁగనుటొ
యెత్తుఁదూఁచినచో నె యింత తక్కెడకోల మలుచుట్టుకొనితూఁచు మాటగనుటొ
సరకెత్తునకునుగొంచకతూఁచియును బ్రమొగ్గనటులఁదూఁచిభ్రమించుహరువుఁగనుటొ
కటకటా నీకు వేడుక కాని వగకు, నెంతదూరంబు నుసలించకిల్లువెళ్ళ
పీఁచమడఁతునో కోమటికోఁచయనుచు, వెలవెలఁదితల్లి మెడవట్టి వెడలఁద్రోచె.
క. త్రోపువడి లోనఁ గ్రుమ్మరు, కోపంబున గుడ్ల నీరు గ్రుక్కుచుఁ బూర్వా
టోపంబు విడక గణికాం, బా పరిభవ మింత బయలు పడ నీక యొగిన్.
మ. నిలుచున్ వాఁకిట మళ్లి పంచకడ తిన్నెంజేరు నందెవ్వరే
వెలివెళ్లం దనుఁ బిల్వవచ్చిరని భావించు న్నిరాశం దుదిం
జలియించుం దిరుగం గనుం బరుఁ బిలన్ సంధించి నన్నా యనుం
గలివోయన్ మఱి యుట్ల వంక గనుటల్ గన్పించె వైశ్యుం డటన్
మ. వెడలం ద్రోచినఁ జూచి నే వెడలినన్ వేఱొక్కఁ డత్తున్ విటిన్
విడరా దెక్కడనైనఁ దెత్తునని తండ్రింతల్లి నాఁడింటి కం
గడికింజేరఁగ నీమిఁజేసి శ్వశురాగారంబునం గమ్మలుం
గడియంబుల్ ముడుపెత్తి తొంటియటులం గాణిక్య వీథిం జనన్
క. అల్లంతట నూరవ్యజ, తల్లజుఁగని పల్లవీ మతల్లిక యనుఁగుం
దల్లి విటభల్లి రా యటుఁ, దళ్లి పదాగ్రమునఁ దలుపుఁ దటుకునవైచెన్
గీ. వైచి లోని కరుగు వాకిలిఁగన మళ్ళ, గడియ టగిచి మరల గట్టిసేయు
బట్టి గుత్తవగను పెట్టి యెక్కడఁ జొచ్చి, వచ్చునో యటంచు నిచ్చఁగొంకి
క. కడియాల జోడు విటుచే, ముడుపుం దలుపోరఁజూచి ముదిముదిత వడిం
గడియ సడలించి బెడగొం, దెడి పీథికవాటమింత దెఱచుచునంతన్.
క. నీవా! నీవనియెఱిఁగిన, నావంటిది తలుపువైచునా! యల్లా
కోవెలబాపడటంచున్, భావించితి దేవరాన బంధునిధానా.
క. పైఁడివగలేనివేడుక, కాఁడై వడతునుక చోసె కానుకలంచున్
వాఁడొక డీకడదినమొక, యేఁడై యెడఁదాక నాగ్రహింపఁగ వలసెన.
క. ఇన్నిదినంబులు చూచితి, వెన్నఁడు నీకడ్డ మొక్క యుంచుక కలదా

యున్నాతి యింటికి జపటి, చిన్నది నీకెడమె వింతసెట్టిపె మాకున్.

క. నీపై జేజే వాకోపము, చూపితిఁ గద వెనుకఁ గడుపు చుమ్ముటు చుట్టెన్
బాపంబుఁ గట్టుకొంటిఁ గ, దా పమచాయంటిఁ బిలిచి యడుగుము దానిన్.

క. నీపండు నాడినది నో, రాచేశముదా రెఱుంగరా యిన్నాకమా
మా దేవరఁ గుమీఁపమి, కాపరమునఁ బూజసేయ నప్పుడఁడవు చుమీ.

క. ఈయిల్లు నీదు సొమ్మని, యాయిల్లుని లోనియింటి కటఁగొని చనుచోఁ
జేయిచ్చెఁ గూఁతుమాటకుఁ, జేయిచ్చెం జేతిసొమ్ము చేతకొసంగన్.

క. ఈతనిపైఁ గూఁతుర నీ, వితజి పయదాన పగుట యెఱుఁగఁగ నిచ్చెన్
రాతిరినుండేయుఁ గింటికి, రోతుడై నిదు రెఱుఁగవే కపో యనిరంతన్.

ఉ. అక్కట నాత్మరాలు వెలయాలు భుజంగు నిజాంబికా భుజా
భాక్కరు రోక్కరూక లిడు బచ్చుఁ గవుంగిట గుచ్చిగుచ్చి నీ
చొక్కపుఁ జెక్కుటద్దములఁ జొక్కుచు నీడలు చూడకున్న నాఁ
డొక్కయుగంబు తావకవియోగ మయోపవియోగజింపఁగన్.

సీ. ఓరోరి నావేల్చికొక్కింత యుండనీ నాయని బటువులు నాఁచుకొనియెఁ
బల్లలమొలనూలి యల్లిక వింతంచుఁ దాగట్టు మొలనూలు దక్కఁబెనఁచె
యిదికత్తికంటెన నింతులెంతురటంచుఁ జెవులచొకట్లకు జిగురుపైచె
నీపూటకే కట్టి తీప యిచ్చెద నంచుఁ దెలిపావడము కట్టుదిగిచివైచెఁ
గడవకూడును బెడిదంపు గావుపోతు, పోతురాజన్యకంచును జేతివల్ల
వల్లము సడల్చి యుల్లము కల్ల కూఁద, కూచముట్టుగదోచె నయ్యూవిద యతని.

ఉ. దోఁచినముల్లె గాటగుట దోఁచిన మాయెదురింటిదానిపై
లేఁచిన మాపులేమి తుది రేవగలచ్చట రచ్చలేమి చే
చాచిన నిచ్చులేమి యిటఁ జాలును మీరటకే చనుండు నో
రాచిన సిగ్గెఱుంగ వని యాగణికాంబ కృథావలంబయై.

గీ. దొమ్మరులవీడొ పల్లికూటమొమ్మ మయిల, సంతొ బెస్తలసాలొ జాజంపు గట్టొ
రచ్చకొట్టంబొ తనమందిరంబు నీకు, గజిబిజియిదేమి నీ నేస్తకాండ్రు నీవు.

క. ఆచార్యపురుషులార్యు సు, ధీచంద్రులు జపితలంబ్రతిష్ఠితులు యతు
లాొచకొమాళ్ళను నిన్నుం, జూచిన మందాత్ము లెట్లు సుడియుదురిటకున్.

ఉ. పిట్టపగళ్ళ రే లిచటఁ బాయక యుండెదు మంచివాఁడవే
చుట్టమువచ్చు లెట్లు నినుఁ జూచిన నీగొడవేల కట్టుకో

బట్టయినట్లొ కూరకొక పాతిక కాసులొ యొట్టిగొడ్డు తా
కట్టని తొడనాస్పదకృకాటిక చేటికఁగన్నుఁగీఁటినన్.

క. పెద్దాపె కోపమూఱిన, నిద్దఱ మరుదెంతుమని బహిర్ద్వార్వేదిం
దద్దుర్మదు నిడి చేటిక, బద్దులపుట్టిక కవాటబంధ మొనర్చెన్.

క. అంటి కిరాటుఁడు విటుఁడై, యింటికి గాకెల్లధనము నిచ్చియు వెలవా
ల్గంటికిఁగా కప్పంటికి, రెంటికిఁ గొఱగాని తొంటి రేవణుఁ డయ్యెన్.

ఉ. తల్లడమంది పల్కు విటతల్లజుఁడెల్ల జగంబెఱుంగఁ దా
వల్లము చేత్రికిచ్చినను వల్లముసుమ్మన దంతెకాదుపో
కల్లలపుట్టినిల్లు మఱికల్లరి పల్లవవల్లవీఘురిన్
దల్లిని జేయవచ్చునె విధాతవృథా తరుణీమతల్లికిన్.

మ. ఒకనాఁడైన నభీష్టవస్తు విదితేవో యన్న లేదంటినో
యొకవేళం దనుద్రోఁచి నీచగృహకృత్యోద్యోగము న్సేయనో
నికటక్షోణి నిజాంగరక్షణకు మున్ దేవళ్ళకు న్మ్రొక్కనో
యకటా! యీజరఠాధమాధమకుఁ గ్రోధావేశ మింతేటికిన్.

క. కడియం బీనో పుత్తడి, కడియం బడిగినను దేనొ కంటెయుఁ గొననో
మడియవగతొత్తువాకిట, గడియ బిగించెన్ ఫలించెఁగద యనువేళన్.

సీ. వెనువెంట నొండొండువిరిరాల వరజాఱు వేనలి మూఁపుపై వీయమంద
మెఱుఁగుగమ్మలడాలు నెఱిమించుటద్దంపు నిద్దంపుఁజెక్కులునీటుఁజూప
సందిటియపరంజి జాజికాయలచేరు జమిలితాయెతులతో జతవహింపఁ
గుచ్చులదారంపుకొనతోడ సరిగంచుపైఠాణినెఱికపైఁ బరిఢవిల్ల
నిఱుకుఁజనుగుబ్బకవ పైఁట నొఱపునెఱప, సన్నకాటుకచుక్క బొట్టున్నగొలుప
నిగనిగనిమేన నలుఁగిడ్డమృగమదంబు, బుగులుకొన నిల్లువెడలె నప్పువ్వుబోఁడి.

చ. వెడలి విలోకడంబరము వెంబడినిం బడి యంగహావపుం
గడలి మునింగి పెంపుడు మెకంబులమెందున మిండపైకపుం
దుడుములురాఁ గలానిధియు దొంటిగతి న్వెనుడాయ డాసె న
య్యుడునఖరాశిఖామణి రఘూద్వహమోహన గేహదేహళిన్.

గీ. అప్పు డప్పల్లవాగ్రణి యప్పడంతి, యెప్పుడరుదెంచి తనదుమోమెత్తికనదు
చెప్పు దుడిగంబు ముదిగోదచీదరేఁగి, చెప్పియీరాజముఖియోజఁ జెఱచెనౌర!

ఉ. ఆటఘటించి ఘూర్జటిశరాసనశాసనవాసగమ్యమై
పైఁట సడల్చి గట్టిసగపట్టునునుంజనుకట్టు కట్టఁచో
గాటపుతక్కుజాఱుదొడికాసెపుదట్టి బిగించుచోననుం
బాటలగంధి చాఁటు తెఱవట్టుటకుం బిలదాయె దైవమా.

ఉ. చేటియుఁ దమ్ముఁ డిచ్చుటికిఁ జేరరు నాకిది వేళ నేఁడకో
లాటము దీరి దేవరకు నత్తఱి నీగొడు మెత్తిహత్తి తా
లాటపుఁ బాటవాడి నిలయంబునకుం జనుదీనివెంట నీ
పూటకుఁ గాసెమోసికొని పోయినఁ జిత్తము మెత్తనయ్యెడున్.

శా. అంచువ్రాయిడి వన్నెరాఁబులుగు ఱేఁడాసీనులూతల్గొనం
బంచాన్యంబులడుల్లుపాఁపదొర గ్రావ్యబ్రహ్మచారుల్దువా
లించం బచ్చనపాఁత లూడిపడు మేల్కుల్గుజ్జు మన్యంబులో
చంచద్వ్యాహము లుంచు మంటపముపంచం జేరి విశ్రాంతుఁడై.

మ. నలినాక్షుండు సడల్చె నెండు విరిదండ ల్గట్టిగాఁగట్టి దాఁ
దలకుంగొంత తలాడఁగా నడుముహత్తన్ మెత్తనై చిత్తము
త్తలిరుంబోడికిఁ దత్తరించి కలవిత్తంబెల్ల హత్తించితిన్
దలిదండ్రు ల్వదండ్రు దాని వలవంతంజింత యింతాయెఁగా.

శా. నేనాద్రవ్యము వెట్టి గట్టిగుడియేనీకట్టినట్లాయెనా
కానీ మీకు మణీకిరీటముఖ కైంకర్యంబుఁ గావించుటో
యానారీమణి కిచ్చుటల్ త్వదనుకంపానర్హుఁ డైతింగదా
యేనాదేవర మాయ దాఁటుటకుఁ దండ్రీ! జానకీవల్లభా.

ఉ. ఏటికి మిమ్ము దూఱనని యింతియుఁ దాఁ దలగంద నాఁటికి
న్నేఁటికి మీగుణం బిటుల నేకద యుండునటంచు నెంచఁగా
నోటికిఁ గంటినో వలదు నూటికి నొక్కటియైన నీకత
ల్మాటికి వింటినో రఘుకులప్రవరా యని కన్నుమూయఁగన్.

సీ. కరమబ్బు కరిమబ్బు మెఱుగుబ్బు మయితోడ సరిమిన్న నెఱిబన్నసరముతోడ
నలవాటుగలనీటువలెవాటుపటితోడ సిరిగప్పు నెఱికొప్పు విరులతోడ
ననిశమ్ముఁ గనుదమ్ములను జిమ్ము దయతోడ జగచందుజిగిచిందు మొగముతో
దనడాకడను జోకఁగను కోకకుచతోడ విలుజోడు బలుజోడువెన్నుతోడ

జవనజంఘావిలంఘిత స్తవనభవన, భువననిధిరాజపవనసంభవునితోఁ డ
భద్రేతరకీర్తి శ్రీరామభద్రమూర్తి, యతని కలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె

గీ. ఇట్లు బ్రత్యక్షమగుతండ్రి కెరఁగిలేచి, గాఢరూఢస్వభావంబుఁ గడచి రాము
హస్తమొకయింత మస్తవిన్యస్తమగుటఁ, బ్రీతిభవాస్తవ్యుఁ డిట్లని ప్రస్తుతించె.

దండకము :—శ్రీరామభద్రాయ లీలాసముద్రాయ సంభద్రశుంభద్రసాపాంగిశం పాయ భృత్యన్నిలింపాయ తీవ్రాంశువంశార్ణవాధీశరాకాశశాంకాయ ధావల్య లంకాయగాధేయనీతార్చనాభోగసంబంధగంధస్రజోనీలనీలాంబుముక్త్రినిభాంగాయ తేజోపతంగాయ కుప్యత్ప్రతీయాద్భగక్షిప్రకాశప్రతీకాశపన్నెత్రమానీట్కుటుంబప్రతిష్ఠాకృతిశ్రీష్ఠపాదాంబురుట్పాంసులేశాయ ధాత్రీతలేశాయదుర్వారదోర్గర్వభగ్నీకృతాఖర్వపూర్వోత్తరస్వామికోదండదండాయ జన్యప్రచండాయ సీతావ్యాయ పేయసీతారకాపూర్ణచాకోరకాప్తాయ దాసాత్మసుప్తాయ శర్వద్విశస్యం న్నాజ్ఞప్తిరుప్తిప్రియాసిద్ధబద్ధప్రతిజ్ఞాయ భాషానునోజ్ఞాయ జాతాపరాధాల్పమేధస్పురాధీశ భూరక్షణక్షోణిదృక్కోణదీవ్యత్తితీక్షాయ పంకేరుహాక్షాయ మారీచమాయాచమత్కారధిక్కారనిర్ణిచనారాచలాఖేటకాచార చామీకరాహార్యచాపాయ చంచత్కలాపాయ సుగ్రీవసంస్థాపనప్రోల్లలద్వాల్యురఃపీఠశాణోపలోత్తేజితాస్త్రైకహస్తాయ కారుణ్యశస్తాయ సౌవాంధసాద్వజ్జ్వలచ్ఛిందుసంధానకృత్కంధిరాడ్బంధ సంబంధ సేతుప్రసిద్ధ ప్రబంధప్రణీతప్రబంధాయ సత్కీర్తిగంధాయ శక్రాద్యనిద్రాణ విద్రావణామోద విద్రావణశ్రావణగ్రావభ్రన్నిర్భిద్భుజావల్లి వల్లద్ధనుర్జానిరాతంకటంకార ఘోరాయ శంకావిదూరాయ లంకాధినాధాయతాక్షీణదాక్షాయ ణీవల్లభశ్రేణి భృత్పాటనాక్షయ్యరక్షఃకనిష్ఠాగరిష్ఠాయ నిష్ఠాయ సైకేతనాస్తోక రైకేతనానేకసాకేతరానేకలోకైకసంశ్రీకసాకేతసీతాసతీసక్తపట్టాభిషిక్తాయ గోత్రాపరిత్రాణ వాల్లభ్యలభ్యాయ భాస్వత్కులేభ్యాయ సంరక్షితాత్రీయ సంకీర్తనాభ్యాసరోభ్యస్యసభ్యాయ నేమేశనాభ్యాయ తుభ్యంనమః

క. అనివేడ్క విట్కులాగ్రణి, వినుతింప న్విని వినీలవిమలాంగఘనా
ఘనసంపన్నస్వర్ణ, స్వనవాంశుకుఁ డంశుమాలి వంశజుఁ డనియెన్.

శా. వత్సా తొల్లి ఢికంటె దివ్యమణినవ్యద్రవ్య ధాన్యాదులుం
ద్వత్సద్మంబునఁ బద్మపాదుకొనుఁ జింతల్మాను మత్సౌధభ్రం
గత్సేవైకకిరీటపీఠముఖ కైంకర్యంబుఁ గావించి నీ
వుత్సాహంబున నుత్సవంబుఁ గనుమా యుత్సంగజాతాగ్రిజా.

క. అని యానతిచ్చి మెచ్చిక, జనకతనూజాధిపేత చనఁగ్రిక్కునమే
లక్కని చెక్కులఁ జాల్గొని తన, కనుఁగవ మోదాశ్రితాశ్రుకణములు గురియన్.

శా. సంధాతన్నవధాతటిచ్ఛపలవేశ్యావశ్య దుస్సంగ సం
బంధంబుల్ దెగటార్చికూర్చితి బలిప్రహ్లాదుల స్నేఁడుసా
బంధుల్గానిట నెందు నేర్చితొ విపద్బంధుత్వ మోతండ్రి కి
ష్కింధారాజ్య రమాధురంధరిత సుగ్రీవా రఘుగ్రామణీ.

మ. అనుచుం గోవెలకేగి దేవమణికి కిన్నాష్టాంగదండ ప్ర
ణామనుతుల్సేసి గృహంబుఁ జేరి సిరులన్నాత్మాపిత్రు స్వాంతము
ల్దనియించెం జనులెంచ నద్భుతమహోత్సాహంబు సంధిల్లన
ద్దినమారెల్లను నొడ్డగిల్లఁబడి కీర్తించెంగిరాటాత్మజుల్.

మ. శతమన్యుప్రముఖు ల్విరించిసభకుం జందెంతు రాబ్రహ్మయా
చ్యుతు సేవింపఁగవచ్చు నట్టినలినాక్షుం డింటికి న్వచ్చి నన్
శ్రితదేవుం దయదేర్చి నేను నిను జేర్కొంటిన్ భవన్మందిరా
గతిఁగంటి న్యతివంటివాఁడ వనుటల్గాచెం గిరాటుండిలన్.

శా. కట్టించె న్బరతాగ్రజన్మునకుఁ బ్రాకారావళు ల్గోపురం
బొట్టించె న్రఘునేతకుం బడితరం బొప్పంగ ధాన్యాదులం
బెట్టించెన్ ద్విజకోటికి న్రఘుపతి ప్రీత్యర్థమై సత్రముల్
ధట్టించె న్బలిశాదరాయణులఁ దద్భక్తుండు తత్వంబునన్.

గీ. పౌర శ్రీరామ కైంకర్యహార్యవార్య, చర్యయొట్టిదొ గాని యయ్యార్యలెన్న యు
పుంగవుండాయురారోగ్య భోగ్యభాగ్య, పుత్రపౌత్రాభివృద్ధిఁ జేఁ బొలుపుఁగనియె.

క. మొదలఁ గలానిధిచరితముఁ, జదివిన వ్రాసినను వినినఁ జతురుం డతిసం
పదఁజెందు న్ముదమొందు, న్మదియందుం దురితమునకు మఱి చోరఁ డెందున్.

వ. అని శుకయోగీంద్రుం డానతిచ్చిన బహుళాశ్వచరిత్రంబుఁ బరీక్షించి పరీక్షిన్నరేం
ద్రుండు పరమానందకందళిత హృదయారవిందుండయ్యె.

శా. రాజీవాయతలోచనాజననవప్రద్యుమ్న ప్రద్యుమ్న వి
భ్రాజన్మందిర బాంధవాలినలినీపద్మాప్త పద్మాప్త వి
శ్రాజాగ్రత్కరుణాప్త సప్తవిధసత్సంతానసంతానధా
త్రీజాలామితవిస్ఫురద్వితరణశ్రీవాస శ్రీవాసవా.

క. దామరలవంశసోమా, సోమధనుర్విజితధైర్య సుస్థిరధామా
ధామ విజృంభణభీమా, భీమాగ్రజరాజమాన్య పృథుగుణధామా.

ఉత్సాహ. వాసవాంబరాంఘ్రిభక్తవశమనోజ్ఞభాసురా
భాసురారి వరతురంగభారికీర్తివాసవా
వాసనాదిశోభితగుణవారసుమహిమాసమా
మానసమాజనిభవదీప్తమాననీయవాసవా.

గద్య. ఇది శ్రీమద్వేంకటేశ్వర సమగ్రకరుణానుగ్రహాశాశ్వతైశ్వర్య ధుర్యతామహేశ్వర రూపరేఖావిజితరతీశ్వర సరససంగీతసాహిత్యసకలకలావిచక్షణ సమాశ్రితవిద్వత్పరిరక్షాదక్షప్రేక్షణ యిని గెలగోత్రపావన పరిపంథిరాజకల్పితపాదసేవన దామరల వేంకటాధీశపుత్ర చెన్నభూపాలకకలితసౌభాగ్యగురువమాంబాగర్భశుక్తిముక్తాఫల గురుతనజసంభవాభవశేషభాషామనీషాబల ప్రతిదినాగతార్థి జనవరప్రదాయక శ్రీవేంగళనాయకప్రణీతంబైన బహులాశ్వచరిత్రంబను మహాప్రబంధంబున సర్వంబును పంచమాశ్వాసము.

సమాప్తము.